

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్ fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 59 పేజీలు: 10+4 వెల: 6.50


**అనర్హత వేటుతో పతుల స్థానంలో సతుల పోటీ**

**అవసరమైతే 'అగ్నిపథ్'ను మార్చేస్తాం: రాజ్‌నాథ్**

5లో

## చంచల్‌గూడ జైలుకు రాధాకిషన్ రావు



రాధాకిషన్‌రావును జైలుకు తీసుకెళుతున్న పోలీసులు

**రెండువారాల రిమాండు**

**పోలీసు కస్టడీకి భుజంగరావు, తిరుపతన్న**

**ఫోన్ ట్యాపింగ్‌పై కొనసాగుతున్న విచారణ**

**నాలుగుకు చేరిన అరెస్టులు**

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పశ్చిమ మండల పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో గురువారం రాత్రి అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావును శుక్రవారం సాయంత్రం నాంపల్లి కోర్టు న్యాయమూర్తి ఇంట్లో హాజరు పరచిన పోలీసులు ఆయన ఆదేశాలమేరకు రెండువారాల >>2

**నిందితులపై టెలిగ్రాఫ్ చట్టంకింద కేసు** 3లో



# వారికి చర్లపల్లి చిప్పకూడే గతి

## ఫోన్ ట్యాపింగ్‌చేసి, భార్యాభర్తల మాటలు విన్నారు..

**కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు.. ఫలితం అనుభవించాల్సిందే**

**ట్యాపింగ్‌పై సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు**

**గడీలను బద్దలుకొట్టి ప్రజాపాలన తెచ్చాం**

**3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం**

**బిఆర్ఎస్ హయాంలో సర్కారుపై విశ్వాసం కోల్పోయిన ఉద్యోగులు: ముఖ్యమంత్రి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి29:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. శుక్రవారంనాడు గాంధీభవన్‌లో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వాల్మీకి బోయలతో సమావేశమైన ఆయన రాజకీయ అంశాలతో పాటు... ఫోన్ ట్యాపింగ్‌పై స్పందించారు. ఎవరైనా ఇతర కుటుంబ సభ్యుల కాల్స్ వింటారా? కొన్ని ఫోన్లు విన్నామని కెటిఆర్ సిగ్గులేకుండా చెబుతున్నారని, వింటే చర్లపల్లిలో చిప్పకూడు తినాల్సి వస్తుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ తాగుబోతులా... అచ్చోసిన ఆంబోతులా మాట్లాడుతున్నారని,దాని ఫలితం ఆయన అనుభవిసాడని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వాళ్లు చర్లపల్లి జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుంది, ఊచలు లెక్కబెడతారని హెచ్చరించారు.

గతంలోనే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని... తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫిర్యాదు చేసినా అధికారులు ఎవరూ పట్టించుకోలేదన్నారు. పొరపాట్లు చేయొద్దని గతంలో చెప్పినా అధికారులు వినిపించుకోకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. బిఆర్ఎస్ నేతలు చెప్పినట్లు విన్న అధికారుల పరిస్థితి. ఇప్పుడెలా ఉందో చూస్తున్నామన్నారు. తప్పులు చేసినందుకే అధికారులు జైలుకు వెళ్లారన్నారు.
కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారని, ఇప్పటికైనా అహంకారం తగ్గించుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల ఫోన్ కాల్స్‌ను ట్యాప్‌చేయాల్సిన అవసరం ఏమిటీ? ఎవరైనా ఇతర కుటుంబ సభ్యుల కాల్స్ వింటారా అని రేవంత్ ప్రశ్నించారు. భార్య, భర్తలు ఫోన్లలో ఏం మాట్లాడుకు >>2



శుక్రవారం కెకెతో సిఎం రేవంత్

# 'ఘర్ వాపసీ'కే నిర్ణయించా..

**55యేళ్లు కాంగ్రెస్‌లో ఉన్నా, మళ్లీ అక్కడికే వెళ్తున్నా..**

**ఇండియా కూటమిలో చేరమన్నా కెసిఆర్ వినలేదు**

**అవసరమైతే రాజ్యసభ సభ్యత్వాన్నీ వదులుకుంటా..**

**మీడియాతో కె. కేశవరావు**

**కెకె ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన సిఎం రేవంత్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి29:** బిఆర్ఎస్ ముఖ్యనేత రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఉదయమే ఆయన నివాసానికి వెళ్లి ఆయనను కాంగ్రెస్‌లో చేరాల్సిందిగా ఆహ్వానించారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ తదితరులు ఉన్నారు. 30 నిమిషాల పాటు సమావేశమయ్యారు. తర్వాత కేశవవరావు తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో బిఆర్ఎస్ కష్టకాలంలో ఉంటే, అంతకంటే ఎక్కువ దేశంలో కాంగ్రెస్ కష్టకాలంలో ఉందని, అందుకే హస్తం పార్టీలోకి వెళ్తున్నానని వెల్లడించారు. శనివారం నాడు తన కుమార్తె మేయర్ విజయలక్ష్మీ కలిసి కాంగ్రెస్‌లో జాయిన్ అవుతుందని, తాను ఢిల్లీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నామని, తర్వాత తన జాయినింగ్ డేట్ చెప్తానన్నారు. తనకు పార్టీమారడంపై విప్ ఇస్తే అందుకు సమాధానం చెబుతానని, అవసరమైతే తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి చేరతానని స్పష్టం చేశారు. కెసిఆర్ రాజ్యసభ మాత్రమే ఇచ్చారని, మొదటిసారి రాజ్యసభ ఇచ్చినప్పుడు కాంగ్రెస్ వేసిన 2వ ప్రాధాన్యత ఓటుతోనే గెలిచానని పేర్కొన్నారు. తాను 55 ఏళ్లుగా కాంగ్రెస్‌లో ఉన్నానని, కాంగ్రెస్ నుంచి నాలుగు రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌గా ఉన్నానని పేర్కొన్నారు. తనను సిడబ్లుసీ సభ్యుడిగా చేసింది కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. మొదటగా 1998లో తెలంగాణ కోసం 40 మంది ఎమ్మెల్యేలతో సోనియాగాంధీకి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం లెటర్ ఇచ్చానన్నారు. తెలంగాణ కోసం కాంగ్రెస్ ఎంపీలుగా ఎంతగానో పోరాడారని, తెలంగాణ ఉద్యమ ప్రజల్లో ఉన్న ప్పుడు బిఆర్ఎస్‌లో చేరాలనే ప్రతిపాదన వచ్చిందని కేశవరావు అన్నారు. 55 ఏళ్ల >>2



# నేడో, రేపో కడియం నిర్ణయం

**శ్రీహరిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన నేతలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి29:** వివిధ కారణాలతో ప్రజలు బిఆర్ఎస్‌కు దూరమవుతున్నారని,కాంగ్రెస్‌లో చేరే అంశంపై త్వరలో నిర్ణయం వెల్లడిస్తానని బిఆర్ఎస్ నేత, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. >>2

# కెసిఆర్ పాపాలవల్లే రాష్ట్రంలో కరవు

**యాదగిరిగుట్ట పేరు మార్పు ఆయన మొదటి తప్పు**

**దేవుడి పేరుతో కాళేశ్వరం కట్టి నాశనం చేశారు..**

**ఎమ్మెల్యేకు రాజీనామాచేసి దానం పోటీ చేయాలి**

**మీడియాతో మంత్రి కోమటిరెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి29:** సిఎంగా ఉన్నప్పుడు కెసిఆర్ చేసిన పాపాలే ఆయనకు చుట్టుకున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. యాదిగిరిగుట్ట పేరును మార్చడమే కెసిఆర్ చేసిన మొదటి తప్పు, అక్కడ అవినీతి జరిగింది. ఎన్నికల తర్వాత విచారణ చేపడతాం. యాదాద్రి పేరును మళ్లీ యాదగిరిగుట్టగా మారుస్తాం అని స్పష్టం చేశారు. శుక్రవారం మీడియా ప్రతినిధులతో ఆయన చిట్‌చాట్ చేసిన సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ చేసిన పాపాల వల్లే కరవు వచ్చిందన్నారు. వర్షం అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటే వర్షం అని పేర్కొన్నారు. దేవుడి పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టుకట్టి సర్వనాశనం చేశా



రని మండిపడ్డారు. గేట్లు తెరకముందే తమ కాంగ్రెస్‌లోకి ఇతర పార్టీల నేతలు తోసుకుని వస్తున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రతిదీ రాజకీయం చేశారని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారన్నారు. యాదగిరి గుట్టలో >>2

# మళ్లీ తలెత్తుతున్న కరెంటు, నీటికష్టాలు

## కెసిఆర్‌లాగే రేవంత్ పాలన

**సిఎం బెదరించి పార్టీలోకి లాగుతున్నారు**

**రాష్ట్రంలో బిజెపికి డబుల్ డిజిట్ ఖాయం: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



శుక్రవారం మహబూబ్‌నగర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త :** తెలంగాణలో కరెంట్‌తోపాటు తాగునీటికి, సాగునీటికి కష్టాలు ఏర్పడ్డాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ పాలపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, నాయకుల్లోనూ నిరాశ నిస్పృహ మొదలైందన్నారు. కాంగ్రెస్ హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు రుణమాఫీ, ఎకరాకు రూ.15వేలు, నిరుద్యోగ భృతి, రేషన్ కార్డులు, మహిళలకు నెలకు రూ2500 లాంటి ఎన్నో గ్యారంటీలకు అతిగతీలేదన్నారు. గతంలో కెసిఆర్ పాలనలాగా రేవంత్ పాలన ఉందన్నారు, అప్పుడు కెసిఆర్ దోచుకుంటే ఇప్పుడు రాహుల్ టీం దోచుకుంటుందన్నారు.
ప్రజలు గెలిపించిన పాపానికి ఆర్‌జీ ట్యాక్స్ వసూలు చేస్తుందన్నారు. గతంలో ప్రతి అవినీతి అక్రమాలను బయటకు తెస్తామని చెప్పి ఇప్పుడు భయపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిని దర్యాప్తు పేరుతో కోల్డ్ స్టోరేజీలో పెట్టేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలోనూ చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రానికి కరువు ముంచుకొస్తుందని హైదరాబాద్ సహ అంతా తాగునీటికి కటకట ఏర్పడిందన్నారు. కెసిఆర్ మీద కోపంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఓటేశారన్నారు. >>2



# మంటెక్కుతున్న మండు వేసవి

**• నిర్మల్‌లో అత్యధికంగా 43⁰ నమోదు • రాష్ట్రంలో 7 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** తెలంగాణలో ఎండలు క్రమంగా మంట పెడుతున్నాయి. రానురాను ఉష్ణోగ్రతల్లో పెరుగుదల భారీగా చోటు చేసుకుంటోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉగ్ర రూపం దాల్చిన భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోనే అత్యధికంగా నిర్మల్ జిల్లాలో 43 డిగ్రీల మేర గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇదే జిల్లా దస్తురాబాద్‌లో 43.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. మార్చి నెల చివరి నాటికే ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎండలు మండిపోతుంటే ఇక ముందు ముందు పరిస్థితులు ఎలా ఉంటాయో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే మరో మూడు రోజులపాటు ఎండల తీవ్ర పెరుగుతుందని తెలిపింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ రాష్ట్రంలోని ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# 'మత్తు' పెరిగినా తరిగిన ఆదాయం!

**ఎక్సైజ్‌లో భారీ కుంభకోణం**

**తయారీనుంచి విక్రయాలదాకా అక్రమాలే!**

**ఒక్క యేడాదిలో రెండు డిస్టిలరీలలోనే 528 కోట్ల వ్యాట్ ఎగవేత**

**రాజకీయ నాయకులు, వ్యాపారులు పాత్రపై ఆరా**



**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** తెలంగాణ ఎక్సైజ్ శాఖలో పన్ను ఎగవేత కుంభకోణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మద్యం విక్రయాలలో కొన్నేళ్లుగా భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం గుర్తించింది. మద్యం తయారీ నుంచి విక్రయాల వరకూ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడి రాష్ట్ర ఖజానాకు ఏటా రూ.వందల కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో మద్యం విక్రయాలు ఎన్ని జరిగాయి ? ఖజానాకు చెల్లించిన వ్యాట్ సొమ్ము ఎంత ? నష్టపోయింది ఎంత ? అనే కోణంలో సమగ్ర విచారణ జరుగుతోంది. ఈ వివరాల కోసం రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయానికి ఇప్పటికే రెండు సార్లు లేఖలు రాసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోవడం గమనార్హం. సాధారణంగా ఎన్నికలు జరిగినప్పుడు, కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా, ఇతర పండుగలు, ఉత్సవాల సమయంలో మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయి. కానీ, అదే స్థాయిలో మద్యంపై వచ్చే పన్ను ఆదాయం పెరగకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వానికి అనుమానం వచ్చింది. దీంతో జరిగిన మద్యం విక్రయాలు, వచ్చిన మొత్తం ఆదాయంపై ప్రభుత్వం లోతుగా విచారణ ప్రారంభించగా, 2021-22 ఆర్థిక సంవతరం 2021 నవంబరులో రూ.1007 కోట్లు, డిసెంబరులో రూ.1536 కోట్లు మద్యంపై వ్యాట్ రూపంలో ఖాజానాకు వచ్చింది. అదే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది చివర్ల తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు >>2

**మే నెలలోనే విసిల నియామకాలు పూర్తి!**
**10 పోస్టులకు 1382 దరఖాస్తులు** 6లో

**కాళ్లుపట్టుకొన్నా రంజిత్, మహేందర్‌ను మళ్లీ చేర్చుకోం**
**- మాజీ మంత్రి కెటిఆర్** 7లో



**రైతు బంధుకు రూ. 5,575 కోట్లు జమ**
**ఇప్పటిదాకా 92.68% చెల్లింపు**
**- సిఎం రేవంత్ రెడ్డి** 3లో



న్యూయార్క్‌లోని రేడియోసిటీ మ్యూజిక్ హాలులో అధ్యక్షుడు జోబైడెన్‌తో కలిసి నిధుల సేకరణలో పాల్గొన్న ఒబామా, బిల్ క్లింటన్

## కరెంటు, నీటికష్టాలు

>> దేశంలో 400సీట్లకు పైగా గెలవడం ఖాయని, హైదరాబాద్‌లో అసుదుద్దీన్ ఓవైసి సీటు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు, నాగర్‌కర్నూల్ సీటు గెలుస్తామని స్పష్టం చేశారు. నాలు అంశాలు, రంగాల అభివృద్ధే అజెండాగా తీసు కొని ముందుకుసాగుతున్నామన్నారు. వచ్చే నెలరోజులపాటు ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి డీకే అరుణ, జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి పవన్‌కుమార్‌రెడ్డి, బిజెపి క్రమశిక్షణ కమిటీ సభ్యుడు నాగూరావు నామాజీ, బంగారు శృతి, పద్మజారెడ్డి, నాయకులు రతంగ్‌పాండ్‌రెడ్డి, ఎగ్గని నర్సింహులు, యువజన మోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తరిగిన ఆదాయం!

>> జరిగిన సమయంలో మద్యం అమ్మకాలు భారీగా జరిగినప్పటికీ వ్యాట్ ఆదాయం అదనంగా ఖజానాకు చేరలేదు. 2023 నవంబరులో రూ.1021 కోట్లు డిసెంబరులో రూ.1388 కోట్లు మాత్రమే వ్యాట్‌గా చెల్లించారు. ఎన్నికలసమయంలో మద్యం విక్రయాలు భారీగా జరిగితే అందుకు తగ్గ స్థాయిలో వ్యాట్ రూపంలో ఆదాయం రాకపోవడంపై ప్రభుత్వం విచారణ జరిపిస్తోంది. రాష్ట్రంలో మద్యం విక్రయాల విషయంలో వ్యాట్ ఎగవేత అంశం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో మద్యం తయారు చేసే రెండు డిస్టిలరీలలో రాష్ట్ర వాణిజ్య శాఖ లోతైన విచారణ జరుపగా పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఒక్క ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే రెండు త్రైమాసికాలమధ్య రూ.528.75 కోట్ల వ్యత్యాసం బయట పడింది. ఈ మొత్తానికి వ్యాట్ ఎగవేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 19 డిస్టిలరీలు ఉన్నాయి. కేవలం ఒక్క ఏడాదిలోనే రెండు డిస్టిలరీలలోనే ఏకంగా రూ.528.75 కోట్లు ఎగవేస్తే రాష్ట్రమంతా వ్యాట్ ఎగవేత అంశంపై లోతైన విచారణ జరిపిస్తే భారీగా అక్రమాలు బయటపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో వ్యాట్ ఎందుకు చెల్లించలేదో వివరణ ఇవ్వాలని ఈ డిస్టిలరీలకు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తాజాగా షోకాజ్ నోటీసు జారీ చేశారు. మరోవైపు, మద్యం ఒక్క దానిపైనే వ్యాట్ పేరుతో పన్ను వసూలు చేస్తున్నారు. మిగతా అన్ని రకాల వస్తువులు, సామాగ్రి సేవలపై జీఎస్టీని మాత్రమే వసూలు చేస్తారు. రాష్ట్రజీఎస్టీ పద్దు కింద ఏటా 18 శాతం వృద్ధి రేటు నమోదవుతుంటే వ్యాట్ మాత్రం ఎందుకు ఐదారు శాతానికి మించడం లేదని ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను తాజాగా ప్రశ్నించింది. దీంతో మద్యం అమ్మకాల విలువ భారీగా పెరుగుతున్నట్లు ఎక్సైజ్ శాఖ లెక్కలు చెబుతుండగా అందుకు భిన్నంగా వ్యాట్ ఆదాయం మాత్రం పెరగలేదు. డిస్టిలరీల నుంచి గోదాములకు మద్యాన్ని బేవరేజెస్ సంస్థ తరలిస్తుంది. అక్కడి నుంచి దుకాణాల వ్యాపారులు తీసుకెళతారు. డిస్టిలరీల నుంచి మద్యం బయటికి వచ్చే సమయంలోనే దాని విలువపై వ్యాట్ ఎంత చెల్లించాలి అనేది బిల్లుపై స్పష్టంగా రాసి పోర్టల్‌లో నమోదు చేయాలి. అయితే, ఇందుకు భిన్నంగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు తనిఖీ అధికారులు గుర్తించారు.

## కడియం నిర్ణయం

>> కడియం కుమార్తె వరంగల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు ప్రకటించగా... శ్రీహరి పార్టీని వీడుతున్నట్లు స్పష్టమైంది. ఈ తరుణంలో శుక్రవారంనాడు కాంగ్రెస్ పార్టీ నేతలు కడియంతో భేటీ అయ్యారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ, రోహిత్‌చౌదరి, మల్లు రవి, సంపత్‌కుమార్, విష్ణునాథ్, రోహిన్‌రెడ్డి తదితరులు కడియం నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీలో చేరే అంశంపై చర్చించిన నేతలు... కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించారు. ఎఐసిసి ఆదేశాల మేరకే పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చినట్లు దీపాదాస్ మున్షీ తెలిపారు. తర్వాత మీడియాతో కడియం మాట్లాడుతూ కార్యకర్తలతో చర్చించి ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం వెల్లడిస్తానని చెప్పారు. కాంగ్రెస్ నేతలు తనను కలిశారని తెలుపుతూ తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని వారు కోరినట్లు చెప్పారు.

## రాష్ట్రంలో కరవు

>> స్కాం జరిగిందన్న కోమటిరెడ్డి ఎన్నికల తర్వాత దానిపై విచారణ జరిపిస్తామన్నారు. యాదాద్రి పేరును మళ్లీ యాదగిరి గుట్టగా మార్చేందుకు ఎన్నికల కోడ్ తర్వాత జీవో వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలందరికీ ఇండ్లు ఇచ్చామని, కెసిఆర్ ఎవరికీ ఇచ్చారోకూడా తెలియడం లేదని కోమటిరెడ్డి అన్నారు. కెసిఆర్ హయాంలో నాయకులు, అధికారులు దళితబంధు, సిఎం ఆర్ఎఫ్‌పై కమిషన్లు తీసుకున్నారని ఆరోపించారు. పార్టీ టిక్కెట్ ఎవరికి ఇస్తే వాళ్ల కోసం నేను పనిచేస్తాను, ఒక్క తెలంగాణ కోసంతప్ప నేను ఎప్పుడూ పార్టీని వ్యతిరేకించ లేదు, టిక్కెట్ల విషయంలో కలుగజేసుకోను, పార్టీ కోసమే పనిచేస్తాను. నా శాఖ, నియోజక వర్గం తప్ప ఇతర విషయాలను పట్టించుకోవడం లేదు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీలో చేరడంపై మంత్రి కోమటిరెడ్డి స్పందించారు. ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఎంపీకి పోటీ చేయడం కష్టమేనన్నారు. ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి ఇంకోపార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయడం వల్ల (లీగల్) న్యాయపరంగా సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు.

## పోర్బందర్ గ్రౌండ్‌లో క్రికెట్ ఆడిన కేంద్రమంత్రి మాండవీయ



**పోర్బందర్,మార్చి 29:** ఎన్నికల బిజీ షెడ్యూలులో గడుపుతున్నప్పటికీ స్థానికులతో కలిసి కేంద్రమంత్రి మన్సుక్ మాండవీయ క్రికెట్ ఆడి ఆప్రాంత వాసులకు హుషారు పెంచారు. పోర్బందర్‌లోని మల్టిపర్పస్ గ్రౌండ్‌లో స్థానిక యువకులతో కలిసి బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌కూడా మంత్రి మాండవీయ చేసారు. గ్రీన్ ఎంపిగా పేరున్న ఆయన బ్లాక్ టిషర్టు,అదేరంగు ఫ్యాంటుధరించి గ్రౌండ్‌కు వచ్చారు. ఎడమచేతి వాటం ఉన్న బ్యాటర్; బౌలర్ అయినమంత్రి మాండవీయ రసాయనాలు ఎరువులు పోర్టుఫోలియోకూడా నిర్వహిస్తున్నారు. గ్రౌండ్‌లోప్రతి ఒక్క ప్లేయర్‌ను కలిసి అందరికీ షేక్‌హ్యాండ్స్ ఇచ్చారు. గుజరాత్‌లో అత్యంత పిన్నవయసులోనే ఎమ్మెల్యేగా గెలిచారు. 2002లో మొదటిసారి అసెంబ్లీకి వచ్చిన ఆయన 2012లో రాజ్యసభ సభ్యుడిగా వచ్చారు. 2016లో రవాణా, హైవేలు, షిప్పింగ్, రసాయనాలు ఎరువులు శాఖలనునిర్వహించారు. 2018లో మళ్లీ రాజ్యసభకే ఎన్నికయ్యారు. పశు వైద్యుడు అయిన మాండవీయకు 2021లో ఆరోగ్యశాఖను కూడా కేటాయించారు. కొవిడ్ సంక్షోభ సమయంలో మాండవీయ పర్యవేక్షణకు ప్రధానిమోడీ ఆయన్ను ప్రశంసించారు. ఈసారి ఆయన పోర్బందర్‌స్థానంనుంచి లోక్‌సభకు పోటీచేస్తున్నారు.

## చిప్పకూడే గతి

>> న్నారో వినే దుర్మార్గానికి గత ప్రభుత్వం పాల్పడిందన్నారు. ట్యాపింగ్ చేసి వింటే ఏమవుతుందని కెటిఆర్ అంటున్నారని.... మంది సంసారాల్లో వేలు పెట్టి చూడాల్సిన అవసరం కెటీఆర్‌కు ఎందుకు వచ్చిందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతోందని,తప్పకుండా చర్యలు ఉంటాయన్నారు. అధికారులకు ఆ రోజే చెప్పానని వినలేదన్నారు.. ఇవాళ జైలుకు వెళ్తే,,, అటువైపు బిఆర్ఎస్ నాయకులుచూడటం లేదన్నారు.

**వంద రోజుల పాలనపై...**

తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తాము అమలు చేసిన పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ఢిల్లీలో ఇతర రాష్ట్రాల నేతలను కలిసినప్పుడు తెలంగాణ గురించి చర్చించుకుంటున్నారన్నారు. వంద రోజుల పాటు పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి సారించామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నెల 4వ తేదీన,రెండో నెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామన్నారు. ప్రజా సమస్యలపై వచ్చిన వారందరినీ కలిసి వవారి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తన ఇంటికి వచ్చి కలుస్తున్న ప్రజల సమస్యలు విని... పరిష్కరిస్తున్నామన్నారు. మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వంపై ఉద్యోగులు విశ్వాసం కోల్పోయారన్నారు. గడీలను బద్దలు కొట్టీ, ప్రజా పాలన తీసుకొచ్చామన్నారు. మనం ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చూసి భయపడేలా ఉండకూదన్నారు.

**కాంగ్రెస్‌పై కుట్ర...**

మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్‌ను ఓడించి రేవంత్‌రెడ్డిని బలహీనపర్చే కుట్ర జరుగుతోందని రేవంత్ ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్‌ను ఓడించేందుకు దెబ్బతీసే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డిని దెబ్బతీయాలని బిఆర్ఎస్,బిజెపి ఏకమయ్యారని ఆరోపించారు. పదేళ్లుగా మోడీ ప్రధానిగా ఉండి మహబూబ్‌నగర్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. ఏం ముఖం పెట్టుకుని మహబూబ్‌నగర్‌లో బిజెపి నేతలు ఓట్లు అడుగుతున్నారన్నారన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు డికె అరుణ ఏం చేశారని, పాలమూరు ప్రాజెక్టుకు ఆమె జాతీయ హోదా తీసుకురావచ్చు కదా! కానీ, పార్టీలో మాత్రం జాతీయ పదవి తెచ్చుకున్నారన్నారు. ఆర్డీఎస్ ద్వారా కర్ణాటక నుంచి నీళ్లు తెచ్చారా? తుమ్మిళ్ల ప్రాజెక్టు పూర్తి చేశారా? అరుణపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నికల తర్వాత సంపత్‌కుమార్‌కు కాంగ్రెస్‌లో మంచి పదవి వస్తుందని, వాల్మీకి,బోయల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వారిని ఆదుకునే బాధ్యత నేను తీసుకుంటానని, ఎన్నికల కోడ్ ముగియగానే వాల్మీకి,బోయల డిమాండ్ నెరవేరుస్తామని, ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. గద్వాల్,అలంపూర్ ప్రాంతంలోని బోయల గురించి తెలుసునని, ఇప్పుడు అందరూ ఒకవైపు రండీ, ఇప్పుడు మన ప్రభుత్వం ఉందన్నారు. మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో 200 ఓట్ల మెజారిటీలో కాంగ్రెస్ గెలుపు**

బిజెపి,బిఆర్ఎస్ గూడుపుఠాని చేయకపోతే అలంపూర్,గద్వాల గెలిచేవాళ్లమన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 200 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ గెలవబోతుందని సిఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఓటు విలువ తెలుసు, అందుకే ఢిల్లీ నుంచి వచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటే వేశానన్నారు.హైదరాబాద్‌లో భారత ప్రధాన న్యాయమూర్తిని కలిసి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు మహబూబ్‌నగర్‌కు వెళ్లానన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి వంశీచందర్‌రెడ్డి,నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించాలని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## నిర్ణయించా..

>> తర్వాత బిఆర్ఎస్‌లో చేరానని, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందాలంటే ఎక్కువ మంది ఎంపీలు అవసరమన్నారు. ఇలాంటి కొన్ని కారణాలవల్ల ఆరోజు బిఆర్ఎస్‌కు వెళ్లినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పునర్‌నిర్మాణం కోసం గతంలో టిఆర్ఎస్(ప్రస్తుత బిఆర్ఎస్)లో చేరా నని, 13 ఏళ్ల తీర్థయాత్ర చేశాక ఇంటికి వెళ్లినట్లు కాంగ్రెస్‌కు తిరిగి వెళుతున్నానని వివరించారు. ఘర్ వాపసీకి డిసైడ్ అయ్యా నని, ఇదే అంశం ఒక రోజు ముందు కెసిఆర్‌ను కలిసి చెబితే, మీరు పార్టీని విడిచి పోవద్దని, కొద్దిరోజులు ఆగాల్సింది అన్నారని వ్యాఖ్యా నించారు. కాగా, కాంగ్రెస్‌తో పాటు బిఆర్ఎస్ కూడా ఇండియా కూటమిలో చేరాలని కెసిఆర్‌కు సలహా ఇచ్చానని,కానీ కెసిఆర్ మాత్రం తన మాట వినలేదన్నారు. తీర్థయాత్ర చేశాక ఇంటికి వెళ్లినట్లే కాంగ్రెస్‌కు వెళ్తానని, ఘర్ వాపస్‌కు నిర్ణయంతీసుకున్నానని,ఆ పార్టీలోనే నా తుది శ్వాస వరకు ఉంటానని పేర్కొన్నారు. కెసిఆర్‌కు నా నిర్ణయం పట్ల బాధే ఉందని పేర్కొన్నారు. మరోవైపు బిఆర్ఎస్‌లో తనకు మంచి అవకాశం,గౌరవం ఇచ్చారని కేశవరావు పొగిడారు. కెసిఆర్, కెటిఆర్,హరీశ్‌రావు మేధావులని,వాళ్లు బాగా కష్టపడతారని కితాబిచ్చారు. కెసిఆర్ తనకు రాజ్యసభ మెంబర్‌గా అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. మొదటిసారి కూడా కాంగ్రెస్ సపోర్ట్‌తోనే గెలిచానని గుర్తు చేసుకున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల అధికార దుర్వినియో గంపైనా కెసిఆర్‌తో చర్చించానని, కవిత అరెస్ట్‌పైనా మాట్లాడినట్లు స్పష్టం చేశారు. అయితే, గతంలోనే రాజకీయాల నుంచి తప్పుకోవాలని చూశానని, కొందరి సలహాతో ఇంకా పొలిటికల్ లీడర్‌గా ఉన్నానని చెప్పారు. ప్రస్తుత రాజకీయాలు కొంత వరకు భ్రష్టు పట్టాయని, కానీ కాంగ్రెస్ గొప్ప పార్టీ అని కొనియాడారు. నేను కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు 64సార్లు రాజ్యసభ సమావేశాలకు వెళ్లానని, బిఆర్ఎస్ నుంచి 16 సార్లు మాత్రమే వెళ్లాలని పేర్కొన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం సాధిం చాక టిఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తాను కెసిఆర్ నా ముందే సోనియాగాంధీకి చెప్పారని, కానీ విలీనం చేయలేదన్నారు.

## చంచల్‌గూడ జైలుకు రాధాకిషన్ రావు

>> రిమాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. మరోవైపు ఇదే కేసులో రాచకొండ ఐటి సెల్ ఎసిపి గట్టు మల్లును గురువారం నాడు విచారణకు పిలిచిన పోలీసులు ఆయనను శుక్రవారం సాక్షిగా పరిగణించి విడుదల చే యగా ఇదే సమయంలో ఇంతకు ముందు సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో చాలాకాలం పాటు పనిచేసిన మరో డిసిపిని సుదీర్ఘంగా విచారిస్తున్నారు. ఈ డిసిపిని అరెస్టు చేయనున్నట్లు వార్తలు వినవస్తున్నాయి. రాష్ట్ర పోలీసు శాఖలో దుమారం రేపడంతో పాటు రాజకీయంగా ప్రకంపనలు రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ గోల్‌మాల్‌పై అరెస్టులు, రిమాండుల పర్వం కొనసాగుతూనే వుంది. ఈ కేసులో మొదటగా ఎస్ఐబి మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్‌రావు అరెస్టుకాగా ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను అరెస్టు చేశారు. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా గురువారం నాడు టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. ఆయనను 24 గంటల పాటు విచారించిన తరువాత శుక్రవారం సాయంత్రం నాంపల్లి కోర్టు జడ్జి ఇంట్లో హాజరు పరిచారు. అనంతరం జడ్జి ఆదేశాల మేరకు రెండు వారాల రిమాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఇదే కేసులో రాధాకిషన్ రావుతో పాటు గతంలో ఆయన వద్ద పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన గట్టు మల్లును విచారణ నిమిత్తం పిలిపించిన పశ్చిమ మండల పోలీసులు మల్లును సుదీర్ఘంగా విచారించారు. శుక్రవారం మధ్యాహ్నం మల్లును సాక్షిగా పరిగణించి విడుదల చేశారు. ఓవైపు రాధాకిషన్ రావు రిమాండు, మల్లును సాక్షిగా పరిగణించిన పోలీసులు మరోవైపు గతంలో సైబరాబాద్, రాచకొండ పరిధిలో సుదీర్ఘ కాలం పాటు డిసిపిగా పనిచేసిన ఓ అధికారిని శుక్రవారం నాడు విచారణ నిమిత్తం పిలిపించి పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో విచారించసాగారు. ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్‌లో ఈయనకు కూడా సంబంధం వుందని ప్రచారం జరుగుతోంది. ఈ అధికారిని అరెస్టు చేస్తారని వార్తలు వినవస్తున్నాయి.

**పోలీసు కస్టడీకి భుజంగరావు, తిరుపతన్న**

ఇదిలావుండగా ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను ఐదు రోజుల కస్టడీ నిమి త్తం పశ్చిమ మండల పోలీసులు శుక్రవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. చంచల్‌గూడ జైలు నుంచి వీరిని తమ అదుపులోకి తీసుకున్న పశ్చిమ మండల పోలీసులు ఇద్దరికి ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో వుంచి విచారించసాగారు. కాగా మొదటి రోజు కస్టడీ విచారణలో భాగంగా భుజంగ రావు, తిరుపతన్నలను పోలీసులు విచారించారు. ఈ విచారణలో ఇద్దరు అధికారులు తమ నేరాలను అంగీకరించడంతో పాటు పై అధికారుల ఆదేశాలను తాము పాటించడం తప్ప సొంతంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వెల్లడించినట్లు తెలిసింది. కాగా భుజంగరావు, తిరుపతన్నలను కస్టడీలో విచారించే సమయంలో రాధాకిషన్ రావు కూడా అక్కడవున్నట్లు తెలిసింది.

కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును వారం రోజుల పాటు కస్టడీకి కోరేందుకు పోలీసులు నిర్ణయించారు. ఈ మేరకు కోర్టులో పిటిషన్ వేయనున్నట్లు జూబ్లీహిల్స్ ఎసిపి వరహాగిరి వెంకటగిరి మీడియాకు తెలిపారు.

**రాధాకిషన్ రావు రిమాండు రిపోర్టులో సంచలన విషయాలు**

మరోవైపు టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు రిమాండు రిపోర్టులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. టాస్క్‌ఫోర్స్ డిసిపిగా పనిచేసిన సమయంలో రాధాకిషన్ రావు తనకు సంబంధం లేని ఎస్ఐబి వ్యవహారంలో తలదూర్చడంతో పాటు అప్పటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాలను నిబంధనలకు విరుద్ధంగా అమలు చేసినట్లు రిమాండు రిపోర్టులో పోలీసులు తెలిపారు. అప్పట్లో రాధాకిషన్ రావు టాస్క్‌ఫోర్స్‌లోని తన బృందంతో ఇష్టానుసారం వ్యవహరించారని అందులో వుంది. ఎస్ఐబి అప్పటి డిఎస్‌పి ప్రణీత్‌రావు, అదనపు ఎస్పిలు భుజంగరావు, తిరుపతన్నలతో కలిసి రాధాకిషన్ రావు కొందరు వ్యాపారులను కూడా టార్గెట్ చేశారని పోలీసుల రిమాండు రిపోర్టులో వుంది.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో విశ్రాంత ఐజి విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి29:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారంనాడు విశ్రాంత ఐజీని ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు విచారించారు. ఆయన కొంతకాలం నిఘా విభాగంలో పనిచేశారు.

### వారం - వర్జ్యం

తేది: 30-03-2024,శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
పంచమి రా 9:15 , అనూరాధ రా 10:03
వ,రా 03:51 -5:31,
దు:ఉ 06:12 - 07:49,
శుభసమయం ఉ.10:45-11:25,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు

### వార్తాఫలం

**మేషం:** కొత్త మిత్రులు పరిచయమైన నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ఓర్పు అవసరం.

**వృషభ:** నూతన ఉద్యోగ లాభం పొందుతారు.ప్రముఖులను కలిసి సమాచారం అందుకుంటారు.

**మిథునం:** ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ధన లాభం పొందుతారు.

**కర్కాటకం:** ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆరోగ్యం విషయములో నిర్లక్ష్యం తగదు.

**సింహం:** పనులు నత్తనడకన సాగుతాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కన్య:** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు.

**తుల :** రాబడి కంటే ఖర్చులు అధికంగా వుంటాయి. పనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది.

**ధనుస్సు:** పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.శ్రమ అధికం.కాంట్రాక్టులు లభిస్తాయి.

**మకరం :** అనుకోని అతిథి నుంచి శుభవార్తలు అందుకుంటారు. సూటిగా నడుచుకుంటారు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో తొందరపాటు వద్దు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:29/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 945781
2nd Prize Rs.7000/- 88440
3rd Prize Rs.3500/-
25942 41878 42046 57759 59259
67441 68605 69006 81121 94221
4th Prize Rs.200/-
1004 4153 5029 7144 7898 7971 8128
8842 9371 9635
5th Prize Rs.100/-
0801 1664 2851 3338 5945 8581 8877
9015 9160 9366
6th Prize Rs.50/-
0101 1361 2899 4232 5921 7406 9044
0294 1373 2978 4374 5931 7568 9143
0373 1379 3160 4445 5978 7640 9269
0379 1382 3188 4703 6191 7755 9353
0436 1399 3192 4971 6204 7762 9422
0517 1408 3395 5031 6318 7881 9432
0600 2179 3410 5271 6443 8280 9479
0714 2292 3580 5315 6644 8326 9552
0792 2347 3647 5344 6902 8389 9724
0866 2440 3764 5369 7000 8437 9883
0904 2477 3897 5409 7037 8470
0944 2645 3974 5647 7048 8493
0962 2710 4054 5657 7057 8631
1193 2764 4139 5661 7080 8925
1206 2787 4171 5852 7132 8953

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 432753
2nd Prize Rs.7000/- 14558
3rd Prize Rs.3500/-
01367 11664 14803 23255 39985
45511 49079 57285 91711 98547
4th Prize Rs.200/-
0501 1710 2808 2977 4976 5844 5959
6252 7242 8931
5th Prize Rs.100/-
0241 3601 4161 5220 6240 6754 6794
6796 9363 9370
6th Prize Rs.50/-
0083 1120 2482 4374 5908 7364 8552
0161 1238 2840 4438 5960 7392 8807
0262 1530 2874 4568 6000 7511 8904
0273 1541 2884 4655 6159 7609 8908
0366 1574 3252 4682 6162 7629 8973
0676 1594 3373 4687 6184 7701 8996
0745 1939 3375 4861 6296 7757 9252
0822 1964 3475 4881 6448 7878 9524
0850 1996 3586 4937 6535 7947 9596
0941 2048 3614 5125 6613 8009 9968
0959 2064 3757 5149 6863 8134
0972 2222 4059 5255 7145 8224
1009 2359 4075 5433 7166 8263
1023 2387 4128 5519 7222 8354
1025 2431 4307 5650 7353 8364

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:29/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 996284
2nd Prize Rs.7000/- 27103
3rd Prize Rs.3500/-
18794 20838 21218 34998 36922
50324 55805 60179 86805 88321
4th Prize Rs.200/-
0468 1323 1346 7937 8679 8876 9482
9559 9840 9908
5th Prize Rs.100/-
0611 0677 0764 4256 5092 5378 5668
6733 8234 8989
6th Prize Rs.50/-
0002 1559 2804 4002 5430 6731 8883
0186 1683 2813 4065 5436 7141 8906
0206 1771 2954 4125 5474 7295 8920
0270 1803 2988 4375 5491 7569 9005
0344 1837 3043 4561 5623 7735 9450
0459 1868 3080 4570 5708 7740 9477
0546 2066 3158 5003 5835 8198 9515
0749 2162 3384 5017 6190 8266 9648
0773 2168 3509 5056 6298 8384 9822
0849 2309 3513 5182 6461 8577 9860
1009 2315 3527 5195 6506 8580
1288 2357 3547 5221 6523 8723
1292 2382 3576 5241 6529 8728
1473 2607 3934 5254 6604 8778
1508 2657 3984 5409 6727 8803

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 257355
2nd Prize Rs.7000/- 41179
3rd Prize Rs.3500/-
13206 33491 41953 48390 74637
88039 88608 89769 90571 91034
4th Prize Rs.200/-
0892 0983 2056 2362 2385 5197 5207
6635 7398 7748
5th Prize Rs.100/-
1775 2401 2567 2835 5825 6142 6332
9065 9190 9301
6th Prize Rs.50/-
0090 2350 3946 5284 6688 7845 9316
0193 2358 4083 5613 6729 7883 9385
0201 2384 4084 5639 6761 7940 9397
0226 2397 4131 5660 6786 8002 9433
0342 2416 4162 5667 6841 8012 9444
0450 2654 4179 5685 6875 8262 9504
0538 2687 4309 5739 6884 8370 9683
0952 2691 4461 5863 6958 8483 9717
1013 2906 4475 6104 6993 8777 9750
1450 2988 4638 6124 7031 8812 9820
1549 3288 4720 6314 7162 9007
1575 3428 4778 6356 7227 9061
1903 3446 4834 6492 7314 9192
1975 3450 4939 6596 7401 9250
2156 3915 5112 6687 7806 9287

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:29/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 162922
2nd Prize Rs.7000/- 88852
3rd Prize Rs.3500/-
03933 28001 28492 35866 44207
62516 76648 80343 95335 99032
4th Prize Rs.200/-
0879 1194 2896 3590 3945 4396 6781
7608 7840 8146
5th Prize Rs.100/-
1652 2224 2567 2931 3054 3392 5732
6090 8705 9110
6th Prize Rs.50/-
0181 2866 4136 5304 6268 7677 9007
0224 3015 4143 5432 6394 7682 9134
0325 3032 4231 5474 6495 7692 9220
0894 3096 4239 5490 6509 7845 9239
0928 3144 4246 5553 6675 7925 9312
0932 3307 4281 5567 6777 8193 9407
1269 3322 4554 5662 6873 8276 9533
1370 3446 4600 5704 7027 8562 9535
1571 3534 4676 5710 7057 8730 9580
1967 3570 4679 5806 7215 8841 9731
2000 3589 4703 5941 7237 8863
2057 3743 4747 5977 7556 8897
2103 3852 4836 5983 7600 8920
2180 3998 4897 6048 7619 8939
2186 4102 5080 6248 7643 9001

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 725653
2nd Prize Rs.7000/- 93318
3rd Prize Rs.3500/-
20194 23943 46637 53729 60262
69196 75508 83460 90511 92574
4th Prize Rs.200/-
0165 2549 2661 3421 6244 6960 7291
7526 7974 8701
5th Prize Rs.100/-
0231 0492 1089 1714 5746 5965 6555
8278 9182 9981
6th Prize Rs.50/-
0008 1320 2981 5326 7005 7785 9135
0330 1486 3313 5528 7133 7894 9167
0395 1541 3471 5624 7134 7956 9292
0467 1596 3497 5626 7164 8066 9295
0681 1597 3810 5901 7274 8139 9298
0712 1684 3913 6064 7299 8360 9381
0734 1687 4011 6159 7406 8372 9494
0956 2211 4328 6160 7454 8448 9550
0988 2253 4528 6179 7471 8511 9718
1114 2424 4669 6362 7500 8609 9858
1157 2718 4688 6618 7510 8687
1238 2882 4710 6771 7521 8688
1276 2911 5012 6804 7561 8689
1283 2959 5045 6836 7594 8878
1289 2968 5297 6987 7634 8942

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:29/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 327288
2nd Prize Rs.7000/- 88200
3rd Prize Rs.3500/-
05190 07712 08958 11324 17449
21077 24362 58756 63693 86642
4th Prize Rs.200/-
2294 3061 4091 4586 5030 5452 6038
6285 6677 9871
5th Prize Rs.100/-
1097 2254 2860 3712 4497 5700 5719
6522 6829 9319
6th Prize Rs.50/-
0233 1529 3276 4464 5873 6943 8463
0433 1531 3432 4492 6008 6947 8526
0477 1545 3467 4651 6030 7031 8603
0585 1551 3510 4694 6067 7055 8606
0629 1552 3687 4784 6126 7113 9389
0684 2081 3721 4866 6263 7178 9455
0801 2096 3757 4945 6296 7248 9528
0823 2178 3841 5055 6313 7304 9579
0935 2207 3890 5211 6396 7561 9813
1250 2213 3985 5402 6477 7882 9855
1289 2591 4075 5403 6491 7893
1345 2700 4077 5485 6652 7948
1388 2761 4104 5587 6692 8222
1418 2762 4158 5591 6751 8340
1436 2797 4366 5727 6918 8393

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 514283
2nd Prize Rs.7000/- 65452
3rd Prize Rs.3500/-
03306 05777 17509 32204 42143
47564 55592 66589 78129 94622
4th Prize Rs.200/-
2217 2283 2359 3074 3375 3792 4845
5948 8293 9665
5th Prize Rs.100/-
1496 2151 2158 5727 5790 6067 6413
8282 8393 8987
6th Prize Rs.50/-
0013 1095 2730 4078 5181 6228 8268
0231 1160 2745 4152 5265 6428 8320
0266 1212 2883 4248 5367 6460 8327
0461 1351 2888 4573 5507 6548 8618
0466 1371 2953 4666 5535 6617 8726
0467 1480 2958 4905 5543 6721 9401
0514 1530 3008 4932 5558 6743 9638
0588 1620 3133 4987 5570 6813 9804
0631 1907 3157 4992 5739 7004 9872
0698 1964 3162 4997 5757 7317 9959
0846 1979 3262 5005 5783 7349
0860 1988 3296 5010 5826 7477
0915 2066 3480 5029 5935 7871
1031 2239 3839 5040 5946 7965
1091 2465 3914 5067 6185 8264

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:29/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 765601
2nd Prize Rs.7000/- 53435
3rd Prize Rs.3500/-
03042 13584 18040 23761 25025
28733 32754 71295 77889 96126
4th Prize Rs.200/-
1067 1623 1767 2521 3733 4687 6078
7945 9573 9863
5th Prize Rs.100/-
0115 4523 4714 5825 6172 6857 7391
7793 7854 8496
6th Prize Rs.50/-
0075 1666 3564 4700 5768 7589 8693
0226 1933 3588 4724 5883 7662 8833
0247 2013 3681 4752 6046 7804 8967
0282 2036 3798 4769 6124 7819 8992
0476 2229 3942 4856 6772 7864 9164
0613 2355 3983 4908 6806 7877 9231
0751 2371 4276 4928 6881 7990 9252
0755 2499 4385 5216 7153 8017 9341
0783 2539 4394 5385 7174 8068 9842
0876 2805 4490 5398 7200 8170 9955
1148 3020 4519 5434 7268 8235
1150 3129 4539 5635 7384 8267
1298 3371 4563 5680 7493 8517
1336 3421 4587 5693 7568 8529
1654 3436 4628 5746 7571 8545

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 138190
2nd Prize Rs.7000/- 65806
3rd Prize Rs.3500/-
13611 32694 45569 56677 56937
64198 71864 92235 92404 93048
4th Prize Rs.200/-
1644 2216 2227 3220 4234 6030 7033
8068 8089 9263
5th Prize Rs.100/-
0500 3570 4594 5062 5416 5967 7461
7552 7846 9609
6th Prize Rs.50/-
0175 2170 3451 4581 6020 7739 8802
0193 2186 3687 4592 6114 7787 8961
0447 2274 3701 5007 6134 7789 9133
0461 2297 3731 5047 6138 7794 9134
0662 2541 3868 5189 6314 7800 9136
0720 2604 3995 5191 6336 7852 9198
0921 2778 4132 5383 6516 8013 9373
1286 2959 4177 5528 6588 8101 9772
1315 2994 4279 5555 6890 8212 9797
1380 3008 4344 5638 7096 8288 9948
1382 3127 4355 5706 7232 8402
1405 3174 4415 5737 7281 8440
1735 3260 4430 5849 7334 8523
1817 3417 4539 5861 7352 8603
1973 3447 4566 5994 7434 8678

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:29/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 859287
2nd Prize Rs.7000/- 59813
3rd Prize Rs.3500/-
15474 15826 26758 37940 48715
61290 72217 83426 83925 94417
4th Prize Rs.200/-
0395 0433 3134 6021 6127 6212 8326
8957 9827 9993
5th Prize Rs.100/-
0452 2437 3224 3313 3633 4694 5613
7185 7804 8849
6th Prize Rs.50/-
0247 1853 3685 4981 6024 7996 9074
0260 1929 3777 5087 6048 8021 9301
0490 2002 3853 5098 6078 8169 9323
0620 2203 3888 5247 6461 8183 9468
0717 2243 3905 5330 6571 8204 9475
0928 2447 3932 5361 6607 8240 9710
0935 2685 3959 5373 6884 8261 9762
0952 2937 4036 5393 7020 8402 9771
1094 2957 4122 5418 7047 8416 9803
1121 3104 4243 5506 7080 8635 9969
1230 3222 4426 5679 7157 8655
1512 3244 4552 5750 7507 8711
1646 3479 4566 5906 7666 8876
1714 3537 4751 5987 7753 8915
1816 3552 4891 5991 7953 8938

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 647864
2nd Prize Rs.7000/- 82898
3rd Prize Rs.3500/-
14101 14892 25645 36695 47563
58689 69188 71827 82438 93171
4th Prize Rs.200/-
0543 0894 1163 1333 3471 4151 4993
6743 8117 9763
5th Prize Rs.100/-
0604 0897 1403 1800 2863 5137 7379
7844 8074 9904
6th Prize Rs.50/-
0056 1334 3113 4932 6491 8027 9060
0113 1469 3167 4947 6511 8042 9069
0387 1538 3226 4969 6717 8083 9200
0396 1740 3271 5096 6731 8090 9314
0469 1810 3600 5119 6826 8309 9414
0537 1817 3758 5354 7085 8356 9560
0550 1946 3957 5405 7095 8427 9716
0667 2101 4024 5415 7097 8536 9730
0896 2165 4039 5674 7314 8686 9766
0904 2348 4256 5683 7400 8731 9942
0953 2552 4330 5763 7405 8765
1011 2563 4359 6054 7483 8796
1149 2606 4596 6294 7634 8807
1295 2707 4601 6329 7672 8868
1309 3049 4775 6357 7779 8919




## ఇండియా కూటమి ర్యాలీకి ఎన్నికల సంఘం అనుమతి

**న్యూఢిల్లీ, మార్చి 29:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా విపక్ష ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీకి కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి నిచ్చింది. రామ్‌లీలామైదాన్‌లోజరిగే ఈ ర్యాలీకి 20 వేలమందికి మించకుండా పాల్గొనవచ్చని ఢిల్లీపోలీసులు కూడా అనుమతులు ఇచ్చారు. ఈనెల 31వ తేదీ జరిగే ఈ ర్యాలీ నియంతృత్వాన్ని తొలగించాలి, ప్రజాసామ్యాన్ని పరిరక్షించాలి అన్న నినాదంతో నిర్వహిస్తున్నారు. సీనియర్ నాయకులు మల్లిర్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ, శరద్‌పవార్, ఉద్ధవ్‌థాకరే వంటివారు ఈ ర్యాలీలో పాల్గొంటారు. ఇతర ప్రముఖ నాయకుల్లో డిఎంకెనుంచి తిరుచి శివ, టిఎంసినుంచి డెరెక్ ఓబ్రెయిన్, ఆర్జేడినుంచి తేజస్వియాదవ్, సిపిఎంనుంచి సీతారామ్ ఏచూరి, సిపిఐనుంచి డి.రాజా, ఎన్సీ నుంచి ఫరూక్ అబ్దుల్లా, శివసేన థాకరేనుంచి ఆదిత్యథాకరే తదితరులు వస్తున్నట్లు తెలిపారు. సీనియర్ ఆప్ నాయకుడు ఢిల్లీ కన్వీనర్ గోపాల్‌రాయ్ స్వయంగా రేగార్‌పూరా, కరోల్ బాగ్ ప్రాంతాల్లో ప్రజలను కలిసి భారీ ఎత్తున తరలి రావాలిన విజ్ఞప్తి చేస్తున్నారు. శుక్రవారం బిజెపి కేంద్ర కార్యాలయం ఎదుట నిర్వహించతలపెట్టిన నిరసన ప్రదర్శనను రద్దుచేసింది.

# వేలమంది ఫోన్ల ట్యాపింగ్..అడ్డగోలుగా వసూళ్లు

**దశాబ్దాలుగా అమలవుతున్న ట్యాపింగ్ విధానం**
**మావోయిస్టు కార్యకలాపాల నేపథ్యంలో**
**ఉమ్మడి ఎపిలో తొలుత ఏర్పాటు**
**పదేళ్లుగా భ్రష్టుపట్టిన వైనం**
**అనుమతి లేకుండానే ట్యాపింగ్ సాఫ్ట్‌వేర్ కొనుగోలు**



**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతున్న నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ ఎప్పుడు మొదలయ్యింది...? ఎలా మొదలయ్యింది...? అనే అంశంపై సర్వత్రా చర్చ మొదలయ్యింది. దేశంలో ఫోన్ ట్యాపింగ్ అనేది బ్రిటీష్ కాలం నుంచే అమల్లో వుం దగా దేశానికి స్వాతంత్రం వచ్చాక కూడా దీనిని పటిష్ట చట్టం మధ్య పరిమితంగా అమలు చేయసాగారు. ఇక ఉమ్మడి ఎపి వరకు వస్తే 1980 దశకంలో మావోయిస్టు కార్యకలాపాలు ఎక్కువగా సాగుతున్న వేళ అనంతర కాలంలో ఏర్పాటైన గ్రే హౌండ్స్, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) విభాగాలకు తోడుగా వుండేందుకు ఫోన్ ట్యాపింగ్ యూనిట్‌ను ఎస్ఐబికి అనుబంధంగా ఏర్పాటు చేశారు. మొదట్లో చిన్నపాటి యూనిట్‌గా వున్న ఈ విభాగం 1990 దశకంలో పటిష్టమై వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిఎం అయ్యాక మరింత ఆధునీకరించబడి నక్సలిజం ఏరివేతకు, అసాంఘీక కార్యకలాపాలను అణచివేసేందుకు తనవంతు సహాయాన్ని అందించింది. ఇంతటి ఘన చరి త్ర కలిగిన ఫోన్ ట్యాపింగ్ యూనిట్ గడచిన కొన్నేళ్లుగా పాలకుల ఇష్టానుసార చర్యలు, పోలీసు బాస్‌ల దుందుడుకు వ్యవహారాల కారణంగా పూర్తిగా భ్రష్టు పటి పోయి ంది. ఒక్క మాటలో చెప్పాలంటే చట్టపరంగా ఒక పద్ధతి ప్రకారం పనిచేయాల్సి న ఫోన్ ట్యాపింగ్ యూనిట్ రాష్ట్ర సర్కారుకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కేంద్ర టెలిక మ్యూనికేషన్స్ విభాగం అధికారిక అనుమతులు లేకుండానే ఇష్టానుసారం వేలాది ఫోన్‌లను ట్యాపింగ్ చేయడం అతిపెద్ద చట్ట ఉల్లంఘనగా మారింది. ఇదంతా టె లికాం చట్టాలను ఉల్లంఘించడమేనని, ప్రజలకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 కింద కల్పించబడిన రక్షణను కాలరాయడమేనని నిపుణులు చెబుతున్నారు. టెలికాం చట్టాలను ఉల్లంఘించిన నేరానికి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డ పోలీసు అధికారులకు మూడేళ్ల నుంచి పదేళ్ల వరకు జైలు శిక్ష పడే వీలుందని వారంటున్నారు.

ఫోన్ ట్యాపింగ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో కొనసాగుతున్నదే. భారత్‌లోనూ ఇది దశాబ్దాలుగా అమల్లో వుంది. అయితే దీనిని పటిష్ట చట్టం మధ్య పో లీసు విభాగం అత్యంత పగడ్బందీగా అమలు చేయాల్సి వుంది. ఇందులో ఏమాత్రం తేడా వచ్చినా ప్రభుత్వాలు విమర్శలు చవిచూడాల్సి వుంటుంది. ఇజ్రాయిల్ దేశం నుంచి కేంద్రం పెగాసేస్ అనే టెక్నాలజిని వాడుతూ ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేస్తుందని కొన్నేళ్ల క్రితం పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు సాగించిన ఆందోళన దేశ వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. ఇక రాష్ట్రంలో నెల రోజులుగా కొనసాగుతున్న ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరింత ముదురుతోంది.

ఫోన్ ట్యాపింగ్ అమలు గురించి పరిశీలిస్తే మావోయిస్టులతో పాటు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారు, దేశ ద్రోహులపై మాత్రమే అమలు చేయాల్సి వుంది. దీనిపై ఆయా జి ల్లాల ఎస్పిలు లేదా ఆస్థాయి అధికారులు ఎవరి ఫోన్‌లయితే ట్యాపింగ్ చేయాలో నంబర్లను తెలుపుతూ డిఐజి ద్వారా డిజిపికి లేఖ రాయాల్సి వుంది. ఆ తరువాత దీ నిని పూర్తిగా పరిశీలించి, ఇదంతా నిజమని నిర్ధారణ అయిన తరువాత డిజిపి ఈ నంబర్లను హోం శాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ ద్వారా తెలపాల్సి వుంటుంది. అనం తరం దీనిపై హోం శాఖ ముఖ్య కార్యదర్శి (సినియర్ ఐఎఎస్ లేదా ఐపిఎస్ స్థాయి అధికారులు) హోం మంత్రికి సమాచారం ఇచ్చి ఆయన అనుమతితో బిఎస్ఎన్ఎల్ అయితే టెలికాం శాఖ స్థానిక జనరల్ మేనేజర్‌కు ప్రైవేటు కంపెనీలు అయితే వాటి సర్వీస్ ప్రొవైడర్ల అధికారులకు లేఖ రాయాల్సి వుంటుంది. దీని తరువాత ఈ లేఖ ను పరిశీలించిన టెలికాం లేదా ప్రైవేటు కంపెనీలు ఫోన్ ట్యాపింగ్‌పై తమ పై అధికారులకు అధికారికంగా సమాచారం ఇచ్చి ట్యాపింగ్ చేయడానికి పరికరాలను సమ కూరుస్తాయి. ఇదంతా టెలిగ్రాప్ చట్టంలో వున్న నిబంధనలు. వీటిని ఎవరూ ఉల్లంఘించేందుకు వీల్లేదు. ఉమ్మడి ఎపి హయాం నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి న కొంతకాలం వరకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి టెలిగ్రాప్ చట్టం సక్రమంగానే అమలయ్యిందని అధికారులు చెబుతున్నారు.

అయితే 2015 మే నెలలో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని ఎసిబి అధికారులు అరెస్టు చేసిన తరువాత ఫోన్ ట్యాపింగ్ యూనిట్ పనితీరు వివాదాస్పదంగా మారి పూర్తిగా మసకబారే దశకు చేరింది. ఈ క్రమంలోనే తాజాగా వెలుగుచూసిన గోల్‌మాల్ వ్యవహారాలు అప్పట్లో జరిగిన చీకటి కోణాలను బహిర్గతం చేయసాగాయి. బిఆర్ఎస్ హయాంలో ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ యూనిట్ సవ్యంగా పనిచేయలేదని తాజా పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. టెలికాం సహా ప్రైవేటు సెల్‌ఫోన్‌ల కంపెనీలకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సర్కారు నుంచి ఒక్క లేఖ కూడా అందలేదని ఆయా సంస్థల అధికారులు చెబుతున్నారు. ఆఖరుకు అప్పట్లో డిజిపిలుగా, హోంశాఖ ముఖ్య కార్యదర్శులుగా, హోం మంత్రులుగా పనిచేసిన వారికి కూడా ఫోన్ ట్యాపింగ్ కోసం ఎలాంటి లేఖలు రాలేదని పోలీసుల విచారణలో తేలింది. ఎస్ఐబిలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అంతా ఆ విభాగం నాటి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగిందని చెబుతున్నారు.

**ఇద్దరి సహకారంతో ట్యాపింగ్ సాఫ్ట్‌వేర్ కొనుగోలు**

ఇక ఫోన్ ట్యాపింగ్‌లో మరికొన్ని చేదు వాస్తవాలు వెలుగు చూశాయి. నిబంధనల మేరకు ఫోన్ ట్యాపింగ్‌కు కావాల్సి న ఉపకరణాలు సర్కారు మాత్రమే కొనుగోలు చేయాల్సి వుంది. ఇందుకోసం ఆర్థిక శాఖ, హోం శాఖ నుంచి అనుమతులు పొంది, కేంద్ర టెలికాం శాఖ నుంచి కూడా క్లియరెన్స్ పొందాల్సి వుంది.

కానీ ఎస్ఐబిలో నడిచిన అడ్డగోలు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సర్కారు ఎలాంటి ఉపకరణాలను కొనేందుకు అనుమతి ఇవ్వలేదు. ఇందులో ఒక ఎంఎల్సి, మరో మీడియా ప్రతినిధి కలిసి సుమారు ఐదు కోట్ల రూపాయల నిధులను సమకూర్చినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు చెబుతున్నారు. వీరిద్దరు సమకూర్చిన నిధులతోనే ఇజ్రాయిల్ దేశం నుంచి చిన్నపాటి సూట్‌కేస్‌లో ఇమడగలిగే స్పైసాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేశారని ప్రచారం జరుగుతోంది. పోలీసుల విచారణ ఏ మలుపు తిరుగుతుందో...? చూడాల్సి వుంది.

## డిసెంబరు నాటికి కేంద్రం అప్పులు 160.69 లక్షల కోట్లు




**న్యూఢిల్లీ, మార్చి 29:** కేంద్రప్రభుత్వ అప్పులు ప్రతి త్రైమాసికానికి పెరుగుతూ పోతున్నాయి. త్రైమాసికం వారీగాచూసినా 1.8శాతం చొప్పున వృద్ధినమోదవుతుంది. 2023-24 సెప్టెంబరు త్రైమాసికంలో 157.84 లక్షలకోట్లు ఉన్న అప్పులు డిసెంబరు చివరి నాటికి 160.69 లక్షలకోట్లకు చేరుతుందన్న అంచనా లున్నాయి. ప్రభుత్వ రుణాలే మొత్తం స్థూల అప్పుల్లో 90శాతానికి పైగా వాటాతో ఉంటాయి. మూడో త్రైమాసికంలో భారత దేశీయ బాండ్లు ప్రాథమికంగా కొంతపెరిగాయి. ఆ తర్వాత మళ్లీ మందగమనం కనిపించింది. ముడిచమురుధరలు క్షీణించడం, ఇక వినియోగదారుని ధరల సూచీ అక్టోబరు, నవంబరు నెలల్లో అంచనాలకు భిన్నంగా ఉండటం,గ్లోబల్ మారెనకట్‌లో భారతప్రభుత్వ బాండ్లను లిస్టింగ్‌చేయడం వంటివికొంతమేర ఉపశమనం కలిగిస్తున్నాయి. ఇక 50 ఏళ్లకాలానికి ఉన్న ప్రభుత్వ సెక్యూరిటీలనుకూడా కేంద్రం ప్రవేశపెట్టింది. దీర్ఘకాలిక ఇన్వెస్టర్లను రాబట్టుకునేందుకు కేంద్రం జిసెక్స్ ను విడుదలచేస్తోంది. అదేక్రమంలో అమెరికా ట్రెజరీ రాబడులు అనిశ్చితంగా ఉన్నాయి. ఈత్రైమాసికంలో ఫెడ్‌రిజర్వు కార్యాచరణ, ద్రవ్యోల్బణం, ఉపాధి గణాంకాలు వడ్డీరేట్లపై ప్రభావం చూపించాయని ఆర్థిక నిపుణుల అంచనా. ఇక ప్రభుత్వ రుణం డిసెంబరు 2023 నాటికి చెల్లించాల్సింది కూడా పెరుగుతోంది. ఏడాదిలోపే మెచూరిటీ వస్తున్న బాండ్లకు కూడా చెల్లింపులు జరపాల్సి ఉంది. ఈ మొత్తం కూడా 4.1శ్ాతంగా ఉంది. అలాగే ఐదేళ్లకాలానికిమెచూరవుతున్న బాండ్లుకూడా 21.8శాతం ఈ రుణమొత్తంలో ఉన్నాయి. అదే సెప్టెంబరులో అయితే 23శాతంగానే ఉన్నాయి. ఈ డెట్‌మార్కెట్లలో బాండ్లమెచూరిటీ మొత్తం రుణాల్లో 25.9శాతంవ రకూ ఉంటుంది. ప్రభుత్వ రుణ పర్యవేక్షణ, యాజమాన్యం, నిర్వహణ, నియంత్రణ వంటివాటిని పరిశీలించుకునేందుకే త్రైమాసికాలవారీగా సమీక్షలు నిర్వహిస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్‌పై టెలిగ్రాఫ్ చట్టం కింద కేసు

### దేశంలో తొలిసారి తెలంగాణలో అమలు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితులుగా తేలిన పోలీసు అధికారులపై ఈ కేసును వి చారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు టెలిగ్రాప్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు టెలిగ్రాప్ యాక్ట్‌ను ఈ కేసుతో జతపరుస్తూ పోలీసులు నాంపల్లి కోర్టు లో మెమో దాఖలు చేశారు. ఈ మెమో గురువారం నాడు దాఖలు చేసినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా పోలీసులే వుండడం ఒక ఎత్తయితే వీరిపై టెలిగ్రాప్ చట్టం అమలవడం దేశంలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఇండియన్ టెలిగ్రాప్ యాక్ట్...1985 కింద నిందితులపై కేసు నమోదు చేయడం గమనార్హ ం. సెక్షన్...5 (2) కింద టెలిగ్రాప్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు పోలీసులపై ఈ కేసు నమోదు చేసినట్లు కోర్టుకు పోలీసులు తెలిపారు. దీంతో పాటు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి చట్టం 2000లోని సెక్షన్ 69 కింద ఫోన్ ట్యాపింగ్ చేయడం నేరంగా పోలీసులు చెబుతున్నారు. ఇక టెలిగ్రాప్ చట్టంలోని సెక్షన్ 26 (బి) ప్రకారం ఫోన్ ట్యాపిం గ్‌కు పాల్పడ్డ నిందితులపై అభియోగాలు నిరూపితమైతే మూడేళ్ల నుంచి పదేళ్ల వరకు జైలు శిక్ష పడుతుందని పోలీసులు చెబుతున్నారు.

# బిఆర్ఎస్ మునిగిపోయే టైటానిక్‌షిప్.. దూకి ప్రాణాలు కాపాడుకోండి

**ఫోన్‌ట్యాపింగ్ కేసులో మొదటి ముద్దాయి హరీశ్‌రావు**

**గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోడీయే: బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు**

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి పార్టీ మునిగిపోయే టైటానిక్‌షిప్ లాంటిదని, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు షిప్ నండి బయట పడి ప్రాణాలు కాపాడుకోవాలని ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన మెదక్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే షిప్ అని, ఇక దేనిని ఏ దేవుడు కాపాడలేడన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి పనిచేసి అన్యాయానికి గురైన నాయకులు ఇప్పటికైనా పార్టీని వదిలేసి తమ రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవాలని హితవు పలికారు. రంజిత్‌రెడ్డి నుంచి మొదలై నేడు కడియం కావ్య వరకు వచ్చిందన్నారు. ఎక్కడా లేని బీఆర్ఎస్ మెదక్‌లో ఉందని చెప్పుకుంటూ కొంతమంది కబ్జాకోరులు వస్తున్నారని, వారిని నమ్మకూడదన్నారు. జలదృశ్యం నుంచి జై తెలంగాణ అన్నవాడు ఒక్కరూ మెదక్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు దొరకలేదా అని ప్రశ్నించారు. ఉద్యమ పురిటిగడ్డ అయిన మెదక్ నుంచి పోటీ చేయడానికి ఒక్కరూ లేరంటేనే అర్థం చేసుకోవాలన్నారు.

వంచన, మోసానికి ప్రతిరూపం హరీష్‌రావు అని, ఆయన గురించి సిద్ధిపేట వాసులకు అర్థమవుతుందని, జిల్లా వాసులు తెలుసుకోవాలన్నారు. తన జోలికి రానంతవరకు ఎవరినీ పట్టించుకోనని, తన పేరు ఎత్తితే మాత్రం ఎంతకైనా తెగిస్తానన్నారు. సభ్యత, సంస్కారం లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడితే, బెదిరిస్తే భయపడే అలవాటు లేదని, కబ్జాల పైసలు, రింగు రోడ్డు వంకరలు తిప్పిన పైసలు లేకపోవచ్చు కానీ జై తెలంగాణ అన్న గుండె ధైర్యం ఉందన్నారు. మెదక్‌లో బీజేపీ ఓడిపోతే తాను రాజకీయ సన్యాసం చేస్తానని, గెలిస్తే రాజకీయ సన్యాసం చేసే దమ్ము హరీష్‌రావును ఉందా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను ఇంటికి పంపాలనే నిర్ణయంతో అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలు గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోడీ ప్రభుత్వానే కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి 100 కోట్లతో ట్రస్టు ఎలా పెడతారో చెప్పాలన్నారు. ఎమ్మెల్సీ అఫిడవిట్‌లో 17 కోట్లు చూపించిన అతను 100 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రఘునందన్‌రావు

తనను మెదక్ పార్లమెంట్ నుంచి ఎంపీగా ప్రజలు ఆశీర్వదిస్తే చరిత్రలో చెప్పుకునే విధంగా మెదక్ పార్లమెంట్ నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నాయకులు పంజా విజయ్ కుమార్, నందారెడ్డి, కొండన్ సుభాష్‌గౌడ్, సంగమేశ్వర్ గౌడ్, నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అదానీ, అంబానీల మధ్య విద్యుత్ డీల్



**అహ్మదాబాద్, మార్చి 29:** భారత్‌లోని టాప్ సంపన్నులు, వ్యాపార రంగంలోప్రత్యర్థులైన ముకేష్ అంబాని, గౌతమ్ ఆదానికి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆదాని పవర్ విభాగ కంపెనీలు ఒప్పందంచేసుకున్నాయి. మధ్యప్రదేశ్‌లో ఉన్న ఆదాని గ్రూప్ అనుబంధ కంపెనీ మహాన్ ఎనర్జెన్ లిమిటెడ్‌లో 26శాతం వాటా విద్యుత్ వినియోగానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ ఒప్పందంచేసుకుంది. డీల్‌లోభాగంగా 500 మెగావాట్ల విద్యుత్‌ను రిలయన్స్ వినియోగించుకుంటుంది. మహాన్ ఎనర్జెన్ లిమిటెడ్‌లోఐదు కోట్ల ఈక్విటీ షేర్లను రిలయన్స్‌కొనుగోలుచేయనున్నది. 50 కోట్లకు సమానమైన ముఖవిలువ రూ.10 కలిగిన షేర్లను ఆదానిపవర్ అనుబంధ సంస్థమహాన్ ఎనర్జెన్ లిమిటెడ్ రిలయన్స్‌మధ్య 20 సంవత్సరాలపాటు దీర్ఘకాలిక విద్యుత్‌కొనుగోలు ఒప్పందంచేసుకున్నాయి.

## లోక్‌సభ ఎంపిల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు: ఎడిఆర్

**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభ ఎంపీల్లో 44శాతం మందిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ వెల్లడించింది. 5శాతం మంది ఎంపీలు కోటీశ్వరులని, వారి ఒక్కొక్కరి సంపద 100 కోట్లకు పైగా ఉంటుందని తెలిపింది. 514 మంది సిట్టింగ్ ఎంపీల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అధ్యయనం వెల్లడైంది. గతంలో ఎంపీలు సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించిన ఏడీఆర్ పలు వివరాలతో నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం.. ఎంపీలో 5 శాతం మంది కోటీశ్వరులు ఉన్నారు. వీరి ఒక్కొక్కరి సంపద రూ. 100 కోట్లకుపై మాటే.క్రిమినల్ కేసులు నమోదైన వారిలో 29 శాతం మందిపై హత్య, హత్యాయత్నం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, అపహరణ, మహిళలపై నేరాలకు పాల్పడటం లాంటి తీవ్రమైన కేసులు ఉన్నాయి.

మొత్తం 9 మందిపై హత్యకేసులు నమోదు కాగా.. వారిలో ఐదుగురు బీజేపీకి చెందిన వారే. 28 మందిపై హత్యాయత్నం కేసులు నమోదైతే..వారిలో21 మంది బీజేపీకి చెందిన వారే కావడం గమనార్హం. మహిళలపై నేరాలకు సంబంధించి 16 కేసులు,3 అత్యాచారం కేసులు నమోదయ్యాయి. మరోవైపు జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లలో ఎక్కువమంది కోటీశ్వరులు ఉన్నట్లు ఏడీఆర్ తేల్చింది. అత్యంత ధనిక ఎంపిల్లో కాంగ్రెస్‌కు చెందిన నకుల్‌నాథ్ ప్రథమ స్థానంలో ఉండగా, తర్వాతి స్థానంలో డీకే సురేశ్, కనుమూరు రఘురామ కృష్ణరాజు ఉన్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర,బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీలపై ఎక్కువగా క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ విశ్లేషణలో తేలింది. ఆయా రాష్ట్రాల్లో సగానికి పైగా ఎంపీలప కేసులు ఉన్నాయి

## కాంగ్రెస్ పార్టీకి అర్చనాపాటిల్ రాజీనామా



**ముంబయి, మార్చి 29:** కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కోడలు అర్చనా పాటిల్ చాకూర్కర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసారు. వెను వెంటనే మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ను కలిసి చర్చలుజరిపారు. శనివారం ఆమె బిజెపిలో చేరుతున్నట్లుప్రకటించారు. బిజెపిపరంగా మరికొందరు అభ్యర్థులపేర్లను గత బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి ఈ జాబితాలో అభ్యర్థులను ప్రకటించింది. మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికలతు ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20 తేదీల్లో జరగనున్నాయి. మొత్తం 48 లోక్‌సభ నియోజకవర్గాలున్న రాష్ట్రం పార్లమెంటులో అత్యధికబిజెపి స్థానాలనుగెలుచుకుంది. జాతీయ రాజకీయ సమీకరణాల్లో మహారాష్ట్ర కీలక పాత్రపోషిస్తోంది. 2019 ఎన్నికల్లో బిజెపి 23 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరిం చింది. ఆతర్వాతశివ్‌సేన 18 స్థానాలు గెలి చింది. ఇపుడు అర్చనాపాటిల్‌తన రాజీనామాతో బిజెపి తరపున మహారాష్ట్రలోపోటీచేస్తారని ప్రముఖంగా వినిపిస్తోంది.

# వారు కాళ్లమీద పడినా మళ్లీ పార్టీలోకి రానివ్వం

**కాంగ్రెస్, బిజెపి బిఆర్ఎస్‌పై చేసే విష ప్రచారాలను నమ్మొద్దు: హరీశ్‌రావు**

**దుబ్బాక, మార్చి 29, ప్రభాతవార్త:** ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరిచేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని, బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని మాజి మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలో రాజినికాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాగా ముఖ్యాతిధిగా మాజి మంత్రి హరీష్ రావుతో పాటుగా ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, ఫారుఖ్ హుస్సెన్ జిల్లా జడ్పి ఛైర్ పర్సన్ రోజా శర్మ, రాష్ట్ర యువజన నాయకుడు సోలిపేట సతీష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మనోహర్ రావు, వెంకటనర్సింహ రెడ్డి, రజినికాంత్ రెడ్డిలు హాజరైయారు. ఈ సందర్భంగా మాజి మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ శిశిర ఋతువులో పనికిరాని ఆకులన్నీ రాలిపోతాయి, మూలం మాత్రం స్థిరంగా ఉంటుందని, చైత్రం వస్తది కొత్త ఆకులు చిగురిస్తాయి, మూలం నుండి శక్తిని అందుకుని విజృంభిస్తాయన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అనేక అబద్ధపు మాటలు చెప్పిందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించే వరకు బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టదన్నారు. ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై పూటకో అబద్ధం మాట్లాడుతున్నాడన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీని వీడిన వారు తిరిగి పార్టీలోకి వస్తామని కాళ్లమీద పడినా పార్టీలోకి తీసుకోమన్నారు. గెలుపోటములు సహజం.. కక్ష సాధింపు మంచిది కాదన్నారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు బిఆర్ఎస్‌పై చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. బిజెపి ఎంపి అభ్యర్థి రఘునంధన్‌రావు గత అసెంబ్లీ ఎన్నికలో అబద్ధపు హామీ లతో ఎమ్మెల్యేగా గెలిచారని ఆరోపించారు. దుబ్బాక ప్రజలకు అండగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపిగా పోటి చేస్తున్న వెంకట్రామిరెడ్డిలతో పాటుగా నేను కూడా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, జడ్పిటిసి రవీందర్‌రెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, అక్బర్‌పేటభూంపల్లి, దుబ్బాక పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, శ్రీనివాస్, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

## ‘రైతుబంధు’కు రూ.5,575 కోట్లు జమ

**ఇప్పటి వరకూ 92.68 శాతం చెల్లింపు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** ప్రస్తుత యాసంగి సీజనులో రైతు బంధు కింద ఇప్పటి వరకూ 5,575 కోట్ల రూపాయలకు పైగా చెల్లింపులు చేసినట్లు ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇంత వరకూ రాష్ట్రంలో 92.68 శాతం మేర 64,75,320 మంది రైతులకు సంబంధించి 1,11,49,534 ఎకరాలకు ఈ మొత్తాన్ని అందించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధంగా 5 ఎకరాల లోపు భూములున్న రైతులందరికీ చెల్లింపులు పూర్తి చేశామన్నారు. ఒక ఎకరం లోపు ఉన్న 22,24,870 మంది రైతులు, 2 ఎకరాల లోపు 17,72,675 మంది, 3 ఎకరాల లోపు 11,30,788 మంది, 4 ఎకరాల లోపు 6,54,419 మంది, 5 ఎకరాల లోపు 4,92,568 మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు వివరించారు. తాము ప్రకటించినట్లుగా ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే 80 శాతం మందికి రైతు బంధు చెల్లింపులు చేశామన్నారు. కాగా గత ప్రభుత్వం ఇచ్చినట్లుగా కొండలు, గుట్టలు, రోడ్లు, వెంచర్ వేసిన భూములకు రైతు బంధు ఇచ్చేది లేదని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం, దుబారా కాకుండా అర్హులకు లబ్ది చేకూర్చేలా ప్రణాళికా బద్దంగా వ్యవహరించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. రైతు బంధుకు బదులు రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని సిఎం స్పష్టం చేశారు.

**రైతులకు ప్రాధాన్యత : వ్యవసాయ మంత్రి**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోనప్పటికీ రైతుల శ్రేయస్సుకు ప్రాధాన్యత నిస్తోందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంటల బీమా పథకాన్ని అమలు చేసినట్లయితే బిఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత చర్యలకు తోడు ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో చివరి ఆయకట్టుకు సాగు నీరు అందక పంటలు ఎండిపోయిన వాటిని ఆదుకునే అవకాశం ఉండేదని తెలిపారు. తప్పుడు డిజైన్లు, అవినీతి కారణంగా కాళేశ్వరంలోని మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం వంటి సంఘటనలు యాసంగి రైతులకు శాపంగా మారిందని పేర్కొన్నారు.

వార్త

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.

-తిరుక్కురళ్

# మనిషి దోషమే!

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే ఎప్పుడూ ఎడతెగక పారు ఏరు ఉన్న చోటనే ఎంపిక చేసుకొని నివాసం ఉండమన్నాడు సుమతీ శతకకారుడు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా సురక్షితమైన మంచినీరు నేటికీ దేశప్రజలందరికి అందివ్వలేకపోతున్నారు. వేసవి వస్తుందంటే మంచినీటి సమస్య ముంచుకొస్తుందని ఆందోళన చెందడం పరిపాటిగా మారిపోయింది. సాగు నీటి సంగతి చెప్పాల్సిన పనిలేదు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి గోదావరి, కృష్ణ లాంటి జీవనదులతోపాటు ఉపనదులు, చిన్న,చితక నదులు దాదాపు నలభైవరకు ఉన్నాయి.కానీ ప్రాణపదమైన నీటిని కాపాడుకొని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం. ఇప్పటికీ యేటా లక్షలాది ఎకరాల సాగుకు సరిపోయే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. మరొకపక్క వర్షాకాలంలో కొన్నిప్రాంతాలు నగరాలను, గ్రామాలను ముంపునకు గురి చేసి ప్రాణాల మీదకు తెస్తున్నది. ప్రతి వానాకాలంలో వరదముంపు అనేక ప్రాంతాలకు భారీ నష్టం చేకూరుస్తున్నది. ఈసారి తెలుగు రాష్ట్రాలే కాదు దేశవ్యాప్తంగా మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చేపరిస్థితులున్నట్లు కన్పిస్తున్నాయి. దేశంలో దాదాపు నూటయాభైకిపైగా జలాశయాల్లో నీరు అడుగం టినట్లు వార్తలు అందుతున్నాయి. రెండువందల ఇరవైఒక్క జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడమే నీటి సమస్య తీవ్రరూపం దాల్చడానికి కారణమని చెప్తున్నారు. కేంద్ర జలసంఘం పర్యవేక్షిస్తున్న నలభైరెండు జలాశయాల్లో కేవలం ముప్పైఏడుశాతం మాత్రమే నీరు మిగిలి ఉందని అధికార లెక్కలే చెబుతున్నాయి. గత యేడాది కన్నా ఇరవైతొమ్మిది శాతం, పదేళ్ల సగటు కన్నా పదహారు శాతం తక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఏదో కొన్ని ప్రాంతాల్లో తప్ప చిన్ననీటి వనరులన్నీ బోసిపోయాయి. గతంలో ఈ చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. తెలుగు రాష్ట్రాల చరిత్ర పరిశీలించినా కాకతీయులు కానీ, విజయనగరాధీశులు శ్రీకృష్ణ దేవరాయుల కాలం నుండి సాగునీటి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రతాంబూలం ఇచ్చారనే చెప్పొచ్చు. వాననీటిని వృధాగా పోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమబద్ధీకరణ ద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న చిన్న కుంటలు ఏర్పాటు చేయడం, అవి నిండితే అలుగు ద్వారా నీటిని మరో కుంటలోకి ఇలా వరుస కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న, పెద్ద చెరువులను నిర్మించారు. వరంగల్ జిల్లాలోని రామప్ప, పాకాల, లక్నవరం,అలాగే ఖమ్మంజిల్లాలోని పాలేరు, ఆంధ్రప్రదేశ్‌లోని కంభం తదితర చెరువులను ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ, ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ తెలుగు రాష్ట్రాల్లో వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లు పడినా ఎప్పటి కప్పుడు మరమ్మతులు చేస్తూ పూడికలు తీయిస్తూ అందులోనూ ఆ చెరువుల కింద ఉన్న ఆయకట్టు రైతులను భాగస్వాములను చేస్తూ నీటి వనరులను కాపాడుకునే వారు. మొత్తంమీద నాటి పాలకులు సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారనేది ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సజీవ సాక్ష్యాలుగా మిగిలి ఉన్న వేలాది చిన్ననీటి వనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొంత మేరకు ప్రాముఖ్యత ఇచ్చినా ముఖ్యంగా 1980 తర్వాత తగ్గిపోయిందని చెప్పొచ్చు. కానీ ఇవి రానురాను తగ్గిపోయి రికార్డుల్లో ఉన్న చిన్ననీటి వనరులకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ చెరువులకు వ్యత్యాసం పెరిగిపోయింది. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణం. కుంటలు, చెరువులు, లోతట్టు భూములు నిరుపేదలకు సాగుకు అనుమతి ఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి, ఇటు ఉత్పత్తులు పెరుగుతాయనే ఆలోచనకు అనుగుణంగా శిఖం భూములకు ఏక్‌సాల్ పట్టాలు ఇచ్చినట్లు అధికార వర్గాలు వివరించినా ముఖ్యంగా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. జనావాసాలు విస్తరించే కొద్దీకుంటల స్థానంలో ప్లాట్ల నిర్మాణం ఆరంభమయ్యాయి. ఫలితంగా వేలాది చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. మరొక పక్క భూగర్భజలాల వాడకం పెరగడం, కుంటలు కనుమరుగు కావడంతో భూగర్భ జలాలు అడుగంటి నీటికొరత తీవ్రమైపోతున్నది. ముఖ్యంగా వేసవిలో పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. మార్చి చివరినాటికే తెలుగురాష్ట్రాల్లో మంచినీటికి కటకట ఆరంభమైంది. తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. ఇదియేడాది యేడాదికి పెరిగిపోతున్నది. ఈ వ్యాపారం ఇప్పుడు నగరాలు, పట్టణాలకే కాక మండల కేంద్రాలు, గ్రామాలు, శివారు ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఏ కోణంలో చూసినా మంచినీటి పరిస్థితి రానురాను క్లిష్టంగా మారిపోతున్నది. భూగర్భజలాలమట్టాలు తగ్గడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. మరొకపక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల నుండి పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది.నీటి వృధాను కూడా అదుపు చేయలేకపోతున్నారు. పాలకులు చిత్తశుద్ధితో మంచినీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన పెంచాలి. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాలి.

ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనకంజ వేయవద్దు.



షేక్‌స్పియర్

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ఓటు వేయడం తప్పనిసరి

**త్వరలో** జరగనున్న పోలింగ్‌లో పాల్గొనే తొలిసారి ఓటు వేసే ఓటర్లుకీలకం కానున్నారు. ఓటువేయనున్న మొత్తం ఓటర్ల సంఖ్య 97.8 కోట్లు. కాగా అందులో కొత్త ఓటర్లే 1.90 కోట్లు ఉన్నారు. దీనిని బట్టి చూస్తే తొలిసారి ఓటు వేసే యువభారతం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయనున్నారని తెలుస్తోంది. తొలిసారి ఓటుహక్కు పొందిన యువత తమఓట్లను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ నాయకులను పార్లమెంటుకు ఎన్నుకొని 18వ లోక్‌సభకు పంపించడం ద్వారా తమ కోరికలు, ఆశయాలు నెరవేర్చే నాయకులను ఎన్నుకోగలిగితే ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య దేశంగానిలువవచ్చు. కాబట్టి యువత స్తబ్దత వీడి వచ్చే ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న యాచక వృత్తి

**రోజురోజుకు** యాచక వృత్తిలోకి యథేచ్ఛగా ప్రవేశిస్తున్నారు. అన్ని అంగాలు సక్రమంగా ఉన్నప్పటికీ చాలా మంది బిచ్చం ఎత్తుతున్నారు. ఇలా బిచ్చగాళ్ల మాదిరి చాలా మంది అవతా రం ఎత్తుతున్నారు. ఈ వృత్తిలోకి వస్తున్న వారిని అధికారులు ప్రత్యేక నిఘాలో ఉంచాలి. అన్ని అంగాలు సక్రమంగా ఉన్న వారు ఈ వృత్తిలో ఉండకుండా వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి. ఈవృత్తిని కొద్దిమంది మానేసి స్వయం కృషితో బతికితే చాలా బాగుగా ఉంటుంది. ఏకారణం లేకుండా ఎవరు కూడా యాచకవృత్తిలోకి రాకుండా సంబంధిత అధికారులు చూడాలి.

-బి.అరుణ, గద్వాలజిల్లా

### ఉపాధి కల్పించాలి

వివిధ నేరాలు చేసి కారాగారాల్లో శిక్షను అనుభవిస్తోన్న ఖైదీల పరిస్థితి ప్రస్తుతం చాలా దయనీయంగా మారింది. పోలీసు అధికారులు అనవసరంగా వ్యక్తులను అరెస్ట్ చేయరాదని,మేజిస్ట్రేట్లు, ప్రాథమిక విచారణ జరపకుండా రిమాండ్‌విధించరాదని పేర్కొంది.కానీఇవేవి మనదేశంలో ఉన్న జైళ్లలో అమలు కావడం లేదు.అలాగే వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంలో ఉపాధి కల్పించే అంశాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వడం, దూరవిద్య విధానంలో విద్యార్హతలు సాధించేలా ప్రోత్సహించాలి.

-ఎన్.రాజేష్, శంషాబాద్

### ఎవరు మంచివారు? ఎవరు చెడ్డవారు!

కొందరి మొహాల్లో అసలు నవ్వేకనబడదు. నవ్వటం అంటే ఏంటోతెలియని వారుఎప్పుడూ మోహంమాడ్చుకొని ఉంటారు. ఇంకొందరు తమ మొహంలో కోపాన్ని కనబరుస్తూ దగ్గరికి వెళితే కొడతారేమో అన్నట్టుగా ఉంటారు. మరికొందరు భారీ శరీరంతో బారెడు గడ్డం మీసాలతో కఠినమైన చూపులతో కసాయి కనకయ్యల్లా సినిమాల్లో విలన్ పక్కన ఉండే రౌడీ, గుండాల్లా ఉంటారు. ఇలాంటి వారే కాక చూడ్డానికి అందంగా, మంచివారిలాగా మొహంపై చక్కని చిరునవ్వుతో సంస్కారవంతులుగా కొందరు ఉంటారు. ఇలాంటి మొహాలలోని భావాలని, ఆకారాలని చూసి వారుమంచివారో, చెడ్డవారో అనుకోకూడదు. ఓటు వేయడానికి ఇవేమీ కాదు అనర్హం.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ధూమపానాన్ని నిషేధించాలి

**ఈ మధ్యకాలంలో** ధూమపానం, మద్యం, గుట్కా, గంజాయి దురలవాట్లకు లోనైన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను, జీవితాలను పాడుచేసుకుంటున్నారు. యువత ఒకరిని చూసి మరొకరు ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్‌గా తయారైంది. ఈదురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్‌లోకి గుట్కా, గంజాయి ఇతరమత్తు పదార్థాలను నిషేధించాలి. ప్రభుత్వం నిషేధించినా కొన్ని చోట్ల అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికడితే తప్ప ఈ మత్తు పదార్థాల నుండి యువతను దూరం చేయలేం.

-టి. రమణ, అక్కరాపల్లి

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంత కం కలిగిస్తున్నవాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, యుద్ధ సామాగ్రి తయారీలో వినిపించే ఘోర మైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయా ణించాలంటే వాహనాల సైలెన్సర్లరొద, చాలాప్రదేశాల్లో ఎయి ర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించు కోవడంలేదు. శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు.

-జి. వేణు, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజకీయ చక్ర'బంధం'లో దేవాలయాలు

**ధర్మకర్త అనే పదవి ఎంతపవిత్రమైందో, ఎంత ఉన్నతమైందో బాధ్యతాయుతమైందో చెప్పడం కోసమే ఈ కథ గుర్తుచేయాల్సి వచ్చింది. ఇది కథే అయినా ఇందులో ఉదత్తమైన నీతి ఉంది. దేవుని ఆస్తుల పట్ల ధర్మకర్తలు అనేవారు ఎలా ఉండాలో స్పష్టం చేస్తున్నది. చేతికి అంటిన నూనె తలకు రాసుకున్నందుకే కుక్క జన్మ సంప్రాప్తిస్తే దేవుడి సొమ్మును అక్రమంగా భోంచేసేవారికి కోట్లాదిరూపాయల దేవాలయ ఆస్తులను దిగమింగేవారు ఎంతటి హీనజన్మ ఎత్తుతారో ఊహించుకోవచ్చు. ఇప్పటికే దేవాలయ వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు, విరాళాలు, దానాలు, ముడుపులు, సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒకసారి విజ్ఞప్తితో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

భారతీయ సంస్కృతికి మారుపేరుగా, భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదారణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోక, కనీసం దీపం పెట్టే దిక్కులేక కళావిహీనంగా మిగిలిపోతున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్ట సంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయవ్యవస్థ పతనం మొదలైందని చెప్పొచ్చు.గతంలో ఎన్నో విదేశీ దాడులు ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీల నుండి బయటపడలేకపోతున్నారు. ఆస్తులను స్వాహా చేయడమే కాదు, హుండీలకు కూడా కన్నం పెడుతున్నారు. వందలాది సంవత్సరాల చరిత్రగల అపురూప శిల్పకళ ఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్త నిధుల కోసం మరొకపక్క నిరాటంకంగా తవ్వకాలు జరుగుతున్నాయి.ఇంత జరుగుతున్నా దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన దేవాదాయ శాఖ అవసరం మేరకు పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం.దేవాలయాలకు చెందిన భూములెన్ని? అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి?వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర అంశాల విషయంలో స్పష్టత లేదు. ఎన్నో దేవాలయ భూములకు సంబంధించి వివాదాలు దశాబ్దాల తరబడి న్యాయస్థానాల్లో నడుస్తున్నాయి. మూడేళ్ల క్రితం ఒక కేసు విషయంలో విచారణ చేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం దేవాలయాలకు దాత లిచ్చిన భూములకు దేవుడే యజమాని అంటూ పూజారికి ఎలాంటి యాజమాన్యపు హక్కులుండవని స్పష్టమైన తీర్పు వెల్లడించింది. ఆలయాల ఆస్తులు కొందరు పూజారులు అనధికారికంగా విక్రయించకుండా ఉండేలా మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ మధ్య ఆదేశాలు ఇచ్చింది.ఆలయ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల నుంచి పూజారి పేరు తొలగించాలని రెండు సర్క్యులర్లను కూడా మధ్యప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది. దీనిపై కొందరు ఆ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లగా ఆ ఆదేశాలను కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ విచారణ చేసిన జస్టిస్ హేమంత్ గుప్త,జస్టిస్ ఎ.ఎస్ బోపన్నలతో కూడిన ధర్మాసనంఆలయ భూములకు యాజమాని దేవుడేనని స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి రికార్డుల్లో ఓనర్‌షిప్ కాలంలో దేవుడి పేరు మాత్రమే ఉండాలని అలాగే అనుభవదారు కాలంలో కూడా దేవుడిపేరే ఉండాలంటూ తీర్పు చెప్పింది.ఆ తీర్పు ఆధారంగా గతంలో తెలంగాణ ప్రభుత్వం ఆదిశలో అడుగులు వేసి ఆలయ భూములకు దేవుడి పేరిట పట్టాదారు పాసుపుస్తకం రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకొని ఆనాటి దేవాదాయ శాఖామంత్రి ఆలయ భూముల పరిరక్షణ కోసం వాటిని ధరణి వెబ్‌సైట్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో నిషేధిత జాబితాలో చేర్చాలని సూచించారు. దాదాపు రెండువేల ఆరువందల ఎకరాలకుపైగా భూమిని దేవుళ్లపేరుపై మార్చగలిగారు. కానీ కారణాలేమిటో,కారకులెవరో కానీ ఆ తర్వాత ఆ కార్యక్రమం అంత సజావుగా జరగడం లేదు. దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు పటిష్టమైన చట్టంలేదనే చెప్పొచ్చు. గతంలోకి వెళ్లితే దేవుళ్ల ఆస్తును కాపాడేందుకు భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసుకునేందుకు అధ్యయనం చేసి ఎంతో ముందుచూపుతో మనపెద్దలు ధర్మకర్తల వ్యవస్థ

**ఒక్క మాట**

ను ఏనాడో ఏర్పరిచారు.ఎలాంటి జీతభత్యాలు,లాభాపేక్షలు ఆశించకుండా దేవుడిసేవలో తరించాలనుకునే ఆశయాలున్న వారిని, భూవిరాళం సమర్పించుకునేవారిని ధర్మకర్తలుగా నియమించేవారు.వారు ఎంతో నీతినియమలు, నియమనిష్టలతో, భక్తి విశ్వాసాలతో, సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో అనుకరణీయంగా, ఆదర్శంగా ఉండేవారు. పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామరాజకీయాలు చోటు చేసుకోవడంతో ఆ ప్రభావం దేవాలయ వ్యవస్థపై కూడా పడింది. వ్యక్తిగత గుణాలు, దైవచింతన వంటివి పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయయులను, కార్యకర్తలను ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభమైనప్పటి నుండి దేవాలయవ్యవస్థ పతనం ఆరంభమైందని చెప్పొచ్చు. ఈ పదవులను ఉపయోగించుకొని తమ పరపతి పెంచుకునేవారు కొందరైతే, మరికొందరు ఆదాయవనరులుగా మార్చుకుంటున్నారు. దేవుడి భూములను ఆక్రమించుకొని స్వాహా చేసిన పెద్దలెందరో ఉన్నారు. కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు అన్యాక్రాంతమైపోయాయి. ధర్మకర్తల మండలి గురించి త్రేతాయుగం నాటి కథను ప్రస్తావించాల్సిన అవసరం ఉందేమోననిపిస్తున్నది. రావణ సంహరణ అనంతరం రాముడు ప్రజారంజకంగా పాలిస్తున్న కాలంలో రాజసభకు ఒక శునకం వచ్చి తన కాలిని సేనాధిపతి విరగగొట్టాడని ఫిర్యాదు చేసింది. దానిపై నిజనిర్ధారణ చేసి న్యాయం చేయాల్సిందిగా తన నమ్మిన బంటు ఆంజనేయ స్వామిని (వన్‌మెన్ కమిషన్) శ్రీరాముడు ఆదేశించాడు. ఆంజనేయుడు సంఘటనాస్థలానికి వెళ్లి విచారణ జరిపాడు. ఆపదలో ఉన్నవారిని కాపాడమనే రాజాజ్ఞ అమలు చేయడానికి తాను తొందరలో వెళ్తున్నానని ఆ సమయంలో రోడ్డుపై పడుకున్న కుక్కను పక్కకు జరగమని అభ్యర్థించినా లేవలేదని, ప్రధాని పక్కనుండి తీసుకువెళ్లే సమయంలో ఓ చక్రం శునకం కాలిమీదనుంచి పోయిందని, ఇందులో తాను కావాలని తప్పుచేయలేదని సేనాధిపతి తన వాదనను వినిపించాడు. అయితే అనారోగ్యం కారణంగా తాను లేవలేని పరిస్థితిలో ఉన్నానని శునకం ప్రతివాదనను విన్న ఆంజనేయుడు జరిగింది పొరపాటేనని, అందుకు శునకానికి వెయ్యి బంగారు నాణాలు సేనాధిపతి ఇవ్వాలని ఆంజనేయస్వామి కమిషన్ తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో ఏకీభవించని శునకం సుప్రీంకోర్టు (శ్రీరాముని కోర్టు)కు అప్పీలు చేసింది. కుక్కవాదనను విన్న శ్రీరాముడు శునకం బంగారు నాణాలు ఏమి చేసుకుంటుందని, దాని కాలు పూర్తిగా నయమయ్యేవరకు సేనాధిపతి స్వయంగా సేవలు అందించాలని తీర్పు చెప్పారు.దానికి కూడా శునకం ఇదేమి తీర్పు అంటూ పెదవి విరిచింది.ఇంకేమి శిక్ష వేయమంటావు?ఉరి వేయమంటావా?అని రాముడు ప్రశ్నించడంతో ఉరికూడా చిన్న శిక్షే అంటూ ఆ కుక్క బదులివ్వడంతో శ్రీరామచంద్రమూర్తి విస్తుపోయారు. తన కోర్టులో ఉన్న శిక్షల్లో అతిపెద్దది ఉరిశిక్ష మాత్రమేనని,అంతకంటే పెద్ద శిక్షేమీ లేదని, ఉంటే చెప్పు, ధర్మబద్ధమైతే తప్పకుండా వేస్తామని హామీ ఇచ్చారు. అయోధ్య శివారులో దేవాలయానికి ఈ సేనాధిపతిని ధర్మకర్తగా వేయండని అభ్యర్థించింది. ఇచ్చిన మాట ప్రకారం శిక్షవేసిన అనంతరం అలాంటి కోరిక ఎందుకు కోరావని,అందులో ఆంతర్యమేమిటని రాముడుశునకాన్ని ప్రశ్నించాడు. తాను గత జన్మలో అదే ఆలయ ధర్మకర్తనని, విధి నిర్వహణలో ప్రతిరోజూ సాయంత్రం దేవాలయంలో దీపారాధాన చేయాల్సిన బాధ్యత తనకు అప్పగించారని, ప్రమిదలో నూనె పోసేటప్పుడు చేతులకు నూనె అంటేదని, ఆ నూనె గోడలకు పూస్తే మరకలు అవుతాయనే ఉద్దేశ్యంతో తన తలకు రాసుకునేవాడినని,దేవుడి నూనె తలకు పూసుకున్న పాపానికి పరిహారంగా ఇప్పుడు తనకు ఈ జన్మ సంప్రాప్తించిందని కుక్క వివరించింది. ధర్మకర్త అనే పదవి ఎంత పవిత్రమైందో,ఎంత ఉన్నతమైందో బాధ్యతాయుతమైందో చెప్పడం కోసమే ఈ కథ గుర్తుచేయాల్సి వచ్చింది. ఇది కథే అయినా ఇందులో ఉదాత్తమైన నీతి ఉంది. దేవుని ఆస్తుల పట్ల ధర్మకర్తలు అనేవారు ఎలా ఉండాలో స్పష్టం చేస్తున్నది. చేతికి అంటిన నూనె తలకు రాసుకున్నందుకే కుక్క జన్మ సంప్రాప్తిస్తే దేవుడి సొమ్మును అక్రమంగా భోం చేసేవారికి కోట్లాదిరూపాయల దేవాలయ ఆస్తులను దిగమిం గేవారు ఎంతటి హీనజన్మ ఎత్తుతారో ఊహించుకోవచ్చు. ఇప్పటికే దేవాలయ వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు, విరాళాలు, దానాలు, ముడుపులు, సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒకసారి విజ్ఞప్తితో ఆలోచించాలి.

# మత్తుకు చిత్తవుతున్న యువత


గడప రఘుపతిరావు

ఉడుకు రక్తం, ఉక్కు నరాలతో ఉరకలెత్తే యువతరమే ఏ దేశానికైనా సహజ వనరులను మించిన బలమైనసంపద. యువత ఆరోగ్యంగా, పటిష్టంగా సక్రమమైన మార్గంలో ఉన్నప్పుడు ఆ దేశం అభివృద్ధి సాధించడం చాలా సులభం.మన దేశంతోపాటు ప్రపంచంలో అభివృద్ధి చెందిన,అభివృద్ధి చెందుతున్న దేశాలను తీసుకుంటే ఎక్కడైనా యువతరానిదే కీలక పాత్ర. అధిక శాతం యువ జనాభాతో ప్రపంచంలోనే నవ యువదేశంగా కీర్తించబడుతున్న మనదేశం అభివృద్ధి దిశగా సాగుతోంది. అయితే అద్భుతాలను సృష్టించాల్సిన ఈ యువశక్తిఇప్పుడు మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల బారినపడి నిర్వీర్యంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా విద్యార్థి దశలో చెడువ్యసనాల బారినపడి, యువకులు, తమ బంగారు భవిష్యత్తును నాశనంచేసుకుంటున్నారు.కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో విచ్చలవిడిగా దొరుకుతున్న డ్రగ్స్, పెరిగిపోతున్న 'మద్యం' అలవాటు, వారి జీవిత గమ్యాన్ని పతనంవైపు నడిపిస్తున్నాయి. ఈమధ్య హైస్కూల్ స్థాయి విద్యార్థులు కూడా గంజాయికి అలవాటుపడ్డారనే వార్తను చూస్తే భావిభారత పౌరులుగా ఎదగాల్సిన యువతరం ఎటువైపు వెళుతుందో తెలియని పరిస్థితి ఉంది. మన తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలో ఇప్పుడుఅందరినీ ఆందోళనకు గురిచేస్తున్న విషయం'డ్రగ్స్' మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటేవీటికి అధిక శాతం మంది 'విద్యార్థులు' బానిసలుగా మారటం. సరదాగా స్నేహితులతో మొదలు పెట్టిన ఈ అలవాటు చివరకు వారిని బానిసలుగా మార్చి, పరువు ప్రతిష్టలను తీసి అర్థాంతరంగా జీవితాన్ని కోల్పోయే పరిస్థితికి తీసుకువస్తుంది. విద్యార్థులకు యువకులకు డ్రగ్స్‌ను మొదట తక్కువధరలో ఇచ్చి, అలవాటు అయిన తర్వాత ఎక్కువ ధరలకు అమ్మడంతో వాటిని కొనే స్తోమత లేక దొంగతనాలకు అలవాటుపడి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించడానికి ప్రయత్నించి కటకటాల పాలైపోతున్నారు కొందరు యువకులు. కొన్నేళ్ల క్రితం వరకూ హైదరాబాద్ లాంటి పట్టణాలలో, కొన్ని విశ్వవిద్యాలయాలకు మాత్రమే పరిమితమైన డ్రగ్స్‌భూతం ఇప్పుడు శరవేగంగా విస్తరించి పట్నం నుండి పల్లెలకు విస్తరించింది. ధనవంతులు, గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నవారికి, విశ్వవిద్యాలయాల్లో కొంత మందికి పరిమితమైన ఈ డ్రగ్స్ సంస్కృతి, గ్రామాల్లోకి, పాఠశాల విద్యార్థుల వరకు రావడమే అందరికీ ఆందోళన కలిగిస్తోంది. ఈ మధ్య గ్రామాల్లో కొందరు విద్యార్థులు గంజాయి సేవిస్తూ, అమ్ముతూ పోలీసులకు చిక్కడంతో డ్రగ్స్ వినియోగంతోపాటు గంజాయి వాడకమూ అధికంగా పెరిగిందనే అసలు విషయం బయటపడింది. కొందరు వ్యక్తులు ఉద్దేశ్యపూరకంగానే విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు చేయిస్తున్నారని, ఇటువంటి వాళ్ల వలలో చిక్కుకోకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనీ తల్లిదండ్రులుకూడా ఎప్పటికప్పుడు పిల్లలను గమనిస్తూ ఉండడంవల్ల కొంతవరకైనా అరికట్టవచ్చునినిపుణులు అంటున్నారు. ఒక విద్యార్థి ఇంటినుంచి బయటకు వెళ్లిన దగ్గరనుంచి స్కూళ్లలో అతనేం చేస్తున్నాడు?స్నేహితులు ఎలాంటివారు? బయట ఏం చేస్తున్నాడు? ఇలాంటి విషయాలను తల్లిదండ్రులు అప్పుడప్పుడూ ఒక కంట కనిపెడుతూఉండాలి. పిల్లలపై నమ్మకం ఉంచడం ముఖ్యమేకానీ, పూర్తిగా పర్యవేక్షణ లేకుండా ఉండటం మంచిది కాదు. పిల్లలకుకష్టాలు తెలియకూడదని, అడిగిన వెంటనే, బైక్, పాకెట్‌మనీ ఇవ్వడంవల్ల విలాసవం తమైన లైఫ్ స్టైల్‌కు అలవాటు పడి, చాలా మంది విద్యార్థులు మరింత ఆనందంకోసం డ్రగ్స్, మద్యపానం, గంజాయి వంటి వాటికి బానిసలుగా మారుతున్నారు.ప్రస్తుత సమాజంలోవిద్యార్థులు, తల్లిదండ్రులు ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక చిన్న తప్పు అందమైన జీవితాన్ని నాశనం చేయకుండా ఉండాలంటే గంజాయి డ్రగ్స్, మద్యపానం వంటి వాటిని దగ్గరకు రానీయకూడదు.

# ముంపు నిర్వాసితులకు న్యాయం చేయండి!

పులిరాజు

రాష్ట్ర రాజకీయం గత నాలుగు నెలలుగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారెజ్ (లక్ష్మీబ్యారేజ్) చుట్టూ తిరుగుతుంది. కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ చైర్మన్‌గా అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఎన్‌డిఎస్‌ఎల (నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ) వేసి దర్యాప్తునకు ఆదేశించింది ప్రభుత్వం. మేడిగడ్డ డ్యామ్, రోడ్డు 19,20,21 పిల్లర్లు పగుళ్లు రావడంతో ప్రమాదాన్ని ముందే గమనించిన ప్రభుత్వం అందులో ఉన్ననీళ్లను కిందికి వదిలిపెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. సుమారు 1850కోట్లతో నిర్మించిన మేడిగడ్డ బ్యారెజ్‌పగుళ్లు రావడం చాలా బాధాకరం. చాలా పెద్ద ఆర్థికపరమైన నష్టం కూడా. నదిపైన నిర్మించిన ఏ ప్రాజెక్టు అయినా ప్రమాదం ఏర్పడితే అందులో నీటిని నదిలోకి వదిలిపెట్టి,కొంత ప్రమాదం నుంచి బయటపడవచ్చు. కొంత సమయం తర్వాత దానిని పునర్నిర్మించుకోవచ్చు.ఆ నిర్మాణంతో కొంత ఆర్థికపరమైన నష్టం ఏర్పడుతుంది. కానీ గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతోనదులతో సంబంధం లేకుండా మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్, గౌరవెల్లి ప్రాజెక్టు, అంతగిరి ప్రాజెక్టు మొదలైనవి నిర్మించడం జరిగింది. మేడిగడ్డ ప్రాజెక్టు లాగా భూమి మీద నిర్మించిన రిజర్వాయర్లకు జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే ఎంత నష్టం వాటిల్లుతుందో ఊహకందదు. గజ్వేల్ సమీపంలో నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితులకు ఆర్/ఆర్ కాలనీలో ఇండ్లునాణ్యతకు ఆమడదూరంలో నిర్మించి నిర్వాసితులకు ఇస్తే వర్షం పడినప్పుడల్లా ఎప్పుడు కూలిపోయి చనిపోతామో అని బిక్కుబిక్కుమంటూ నిర్వాసిత ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారు. సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇండ్లు నిర్మించి చేతులు దులుపుకున్నారు. ఆఇండ్లు ఎప్పుడు కూలిపోతాయా అని భయపడుతున్నారు. అన్ని రిజర్వాయర్ ముంపు గ్రామాల్లో ప్యాకేజీలో, స్ట్రక్చర్ వ్యాల్యూ, ఇండ్ల కేటాయింపు, ఓపెన్ ప్లాట్ల పంపిణీలో ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు కోట్ల రూపాయలు చేతులు మారినట్లు నిర్వాసిత గ్రామ ప్రజలు అంటున్నారు. కాబట్టి కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు ఆర్ఆర్ కాలనీ ఇండ్ల నిర్మాణం, ఇండ్ల పంపిణీ, స్ట్రక్చర్ వ్యాల్యూ పంపిణీ, ఓపెన్ ప్లాట్ల పంపిణీపైన కూడా సిబిఐ చేత దర్యాప్తు చేయించి నిజమైన లబ్ధిదారులకు న్యాయంచేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో వివిధరిజర్వాయర్ల నిర్మాణంలో గ్రామాలను, ఆప్రజల అస్తిత్వాన్ని,అడ్రస్సును కోల్పోయిన నిర్వాసితులు చెట్టుకు ఒకరు పుట్టకొకరుగా చెదిరిపోయి ఊరుకాని ఊర్లలో బిక్కుబిక్కుమంటూ కూలీలుగా మారి జీవిస్తు



న్నారు. గత ప్రభుత్వం చాలా సందర్భాల్లో నిర్వాసితులు చేసిన త్యాగం వెలకట్టలేనిది. వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి వరకు అటెండర్ నుండి ఐఎఎస్ ఆఫీసర్ వరకుఅన్నారు. నిర్వాసితులకున్యాయంగా రావాల్సిన పరిహారాలను అడిగితే ప్రభుత్వాధికారులు,రాజకీయ నాయకులు వారిఆస్తి నుండి వాటా అడిగినట్లుగా నిర్వాసితులను ఇప్పటికీ అవమానిస్తున్నారు. ఇప్పటికీ నిర్వాసిత ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. మల్లన్న సాగర్ భూములను 2016లో సేకరించిన ప్రభుత్వం ఇప్పటికి కూడా న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం రాక ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నామని ముంపు గ్రామాల ప్రజలు ఏడుస్తున్నారు. ముఖ్యంగా సిద్ధిపేట జిల్లాలో సుమారు ముప్పైవేల ఎకరాల భూమిని సేకరించి నాలుగురిజర్వాయర్లను కట్టించారు.అందులో మల్లన్న సాగర్ 14 గ్రామాలు, కొండపోచమ్మ నాలుగు గ్రామాలు, గౌరవెల్లి ప్రాజెక్టు నాలుగు గ్రామాలు, రంగనాయక సాగర్ ఒక గ్రామంపూర్తిగా సుమారు 10వేలకుటుంబాలకున్యాయంగా రావలసిన నష్టపరిహారం ఇవ్వకుండా గత ప్రభుత్వం నమ్మించి బలవంతంగా పోలీసులను పెట్టించి వారి ఊర్లను ఖాళీ చేపించినారు.ఇప్పటికి కూడా ఆయా ముంపు గ్రామాల ప్రజలపైన కేసులు కొనసాగుతూనే ఉన్నాయి.మల్లన్న సాగర్ లాంటి రిజర్వాయర్లో బాధితులు వారికి న్యాయంగా రావలసిన నష్టపరిహారం కోసం కోర్టులో కేసులు పెడితే వారిని గత ప్రభుత్వం ద్రోహులుగా పరిగణించారు. అంతేకాకుండా రంగనాయక సాగర్,కొండపోచమ్మ సాగర్‌లో ఎకరాకు 12 లక్షల రూపాయల చొప్పునచెల్లించి,మల్లన్నసాగర్‌లో మాత్రం ఎకరాకు ఆరులక్షల రూపాయలు ప్రభుత్వంఇచ్చింది. భూమి విలువ కూడా సగానికిసగం తక్కువచేసి ఇచ్చిమల్లన్న సాగర్ నిర్వాసితులకు అన్యాయంచేసింది. అన్ని రిజర్వాయర్ల నిర్వాసిత కుటుంబాలకు ఆర్ఆర్ ప్యాకేజీలు, ఇండ్లు,ఇంటివెనకాల ఉన్న భూములకు, ఇంకా పరిహారం రావాల్సి ఉంది. అరవై ఐదు సంవత్సరాల నిండినఒంటరి మహిళలు ఒంటరి పురుషులకు ప్యాకేజీలు, అడుగులున్న ఇప్పటికీ ఇవ్వడం లేదు. నష్టపరిహారం రాక కొంతమంది మతిస్థిమితం కోల్పోయి వివిధ ప్రదేశాల్లో చనిపోయారు. కొంతమంది యువకులు మద్యానికి బానిసఅయ్యారు.గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పరిధిలో ఆర్ఆర్ కాలనీలో నిర్మించిన అందులో గుడి, బడి,స్మశానవాటిక కూడా ఇప్పటికీ నిర్మించలేదంటే అతిశయోక్తికాదు. 2016జులైలో ఇప్పటి ముఖ్యమంత్రి మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన యేటిగడ్డ కిష్టాపూర్‌లో రెండు రోజులు ముంపు గ్రామాలకు సంఘీభావంగా ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రెండుపంటలు పండే భూములను తీసుకోవద్దని,ఒకవేళ ప్రభుత్వం గనుకభూములను తీసుకుంటే బహిరంగ మార్కెట్ ధరలు ప్రతిఎకరానికి ఇవ్వాలని నిరాహారదీక్ష చేశాడు.కాబట్టి అన్నిముంపు గ్రామాల బాధితులు మా బాధలన్నీ ముఖ్యమంత్రిగారికి తెలుసు కాబట్టి ఇప్పటికైనా న్యాయంగా రావలసిన పూర్తినష్టపరిహారం,కొండ పోచమ్మ,రంగనాయకసాగర్‌లో భూములకు 12లక్షలు చెల్లించిన విధంగా మల్లన్న సాగర్ భూములకు కూడా 12లక్షలు పరిహారం ముఖ్యమంత్రి ఇస్తారని,ముంపు గ్రామాల ప్రజలపైన పెట్టిన కేసులు బేషరతుగా ఎత్తివేస్తారని, అన్ని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని ఆశతో ఉన్నారు.

# అవసరమైతే అగ్నిపథ్ పథకాన్ని మార్చేస్తాం

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ, మార్చి 29:** భారత త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితం అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం తీసుకువచ్చిన కొత్తల్లో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. అయినా వెనక్కి తగ్గని కేంద్రం ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఆర్మీ విభాగాల్లో ఈ అగ్నిపథ్ స్కీమ్ కింద అగ్నివీరులను రిక్రూట్ చేసుకుంటోంది. అయితే మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికల జరగనున్న వేళ అగిపథ్‌కు సంబంధించి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటనచేశారు. దేశ రక్షణ దళాల్లో యువతరం రావాల్సిన ప్రాధాన్యాన్ని వెల్లడించిన రాజ్‌నాథ్‌సింగ్ అగ్నివీర్ పథకాన్ని మరోసారి సమర్థిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఈ పథకాన్ని మార్చేందుకు సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ప్రస్తుతం అమలు చేస్తున్న అగ్నిపథ్ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్స్‌లో అవసరమైతే మార్పులు చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అగ్నిపథ్ స్కీం కింద సాయుధ దళాలకు ఎంపికైనా అగ్నివీరుల భవిష్యత్ కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. సైన్యంలో యువత ఉండాలని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఈ అగ్నివీర్ స్కీమ్ పట్ల ప్రస్తుత యువత ఉత్సాహంగా ఉందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. అగ్నివీరులు అంతా అత్యాధునిక టెక్నాలజీ కలిగి ఉన్నారని తాను నమ్ముతున్నట్లు రాజ్‌నాథ్ వివరించారు. ఈ అగ్నివీర్ పథకంలో భాగంగా అగ్నివీరుల భవిష్యత్‌ను సురక్షితంగా ఉంచేందుకు తాము అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైతే మరిన్ని మార్పులు చేసేందుకు కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా అగ్నివీర్ పథకంలో ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్ది మరింత పటిష్టంగా తయారుచేస్తామని పేర్కొన్నారు. అయితే రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. దేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయిన అగ్నిపథ్ పథకానికి సంబంధించి రెండేళ్ల తరువాత ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ కేంద్రం ఈ ప్రకటన చేయడం ఎన్నికల గిమ్మిక్కే అని కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ క్రమంలోనే ఈ ఎన్నికల్లో గెలిచి ఇండియా కూటమి అధికారంలోకి రాగానే తప్పకుండా అగ్నిపథ్ పథకాన్ని సమూలంగా మారుస్తామని తేల్చి చెప్పింది. త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం 2022 జూన్‌లో అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. ఆ అగ్నిపథ్ పథకం కింద ఎంపికైన యువతీయువకులను అగ్నివీరులు అంటారు. వీరు కేవలం 4 సంవత్సరాల పాటు సర్వీసులో ఉంటారు. ఇందులోనే 6 నెలల శిక్షణా కాలంతో పాటు మూడున్నరేళ్లు ఉద్యోగం చేయాల్సి ఉంటుంది. 4 యేళ్ల తర్వాత సర్వీసు నుంచి పదవీ విరమణ పొంది అనంతరం సాయుధ దళాల్లోనే కొనసాగేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం అగ్నివీరులకు కల్పించారు. దీనిపై అప్పట్లో దేశవ్యాపనతంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు వ్యక్తం అయ్యాయి. అగ్నిపథ్ కింద ఎంపిక అయిన వారు కేవలం 4 ఏళ్ల సర్వీసులో ఉండాలంటూ కేంద్రం తీసుకువచ్చిన కొత్త విధానంపై త్రివిధ దళాల్లో చేరాలని సిద్ధం అవుతున్న యువత తీవ్ర ఆందోళనలు చేసింది.

# అనర్హత వేటుతో పతుల స్థానంలో సతుల పోటీ

## బీహార్ నేతల్లో పెరుగుతున్న అధికారదాహం

**పాట్నా, మార్చి 29:** బీహార్‌లో రాజకీయాలు వింత వింతపోకడలను పోలి ఉంటాయి. అధికారం కోల్పోకుండా ఉండేందుకు తమ సమీపబంధువులు, లేదా తమ జీవితభాగస్వాములను రంగంలోకి దించుతున్నారు. 27 ఏళ్లక్రితం బీహార్‌లో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ పశుగ్రాసం కుంభకోణంలో జైలుకువెళ్లాల్సి రావడంతో ఆయన స్థానంలో భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రిగా నియమించుకున్నారు. ఇపుడు బీహార్‌లో బాహుబలులుగా పేర్కొంటున్న ముగ్గురు శక్తివంతమైన నాయకులు తమ భార్యలను లోక్‌సభ బరిలోకి దించుతున్నారు. ఇప్పటికే పలువురు నాయకులు స్థానిక సంస్థల్లో తమ భార్యలను గెలిపించుకుని అధికారాలను వెలగబెడుతున్నారు. గ్రామ అధిపతులను ముఖియాస్‌గా పేర్కొంటుంటారు. వీరి స్థానంలో ముఖియా భర్తలుగా వీరిని పిలుస్తుంటారు. 1997 జులైలో జైలుకు వెళ్లేముందే లాలూ ప్రసాద్ తన భార్య రబ్రీదేవిని సీఎం సీటులో కూర్చోబెట్టారు. ఎనిమిదేళ్లపాటు ఆమె బీహార్‌ను పాలించిన తర్వాత 2005 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు అధినేత నితీష్‌కుమార్ ఎన్డీయే భాగస్వామిగా ఆమె ప్రభుత్వాన్ని గద్దెదించి అధికారం చేపట్టారు. ప్రస్తుత బాహుబలులు అదే దారిలో తమ భార్యలు కూడా శక్తివంతులు కావాలని కోరుకుంటున్నారు.

మాఫియా డాన్‌గా మెలిగిన ఆనంద్‌మోహన్ సతీమణి లవ్లీ ఆనంద్ ఇప్పటికే ఎంపిగానే ఉన్నారు. ఇపుడు షియోహార్ నుంచి జెడియు టికెట్‌పై పోటీ చేస్తున్నారు. ఆనంద్ మోహన్ షియోహార్‌ను 1996, 1998 సంవత్సరాల్లో ప్రాతినిధ్యం వహించారు. అయితే 16 ఏళ్లపాటు జైలులో ఉన్న తర్వాత విడుదలయ్యారు. గోపాల్‌గంజ్ జిల్లామేజిస్ట్రేట్ జి.కృష్ణయ్య హత్య కేసులో ఆయన ప్రధాన నిందితుడగా జైలుకువెళ్లారు. ఆయన విడుదల కోసం నితీష్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం జైలు నియమావళిని సైతం మార్పులు చేసింది. అయినా కూడా మోహన్ ఎన్నికల్లో పోటీచేసేందుకు నిబంధనలు అనుమతించలేదు. రెండేళ్లకు పైబడిన శిక్ష ఉంటే ఆయన పోటీకి అనర్హులవుతారు. అదేనిబంధన వర్తింప చేసారు. మరో వ్యక్తి అవధేష్ మండల్. ఆయన భార్య భీమాభారతినిపూర్ణియాస్థానంనుంచి పోటీకి దించారు. ఆయన భార్య ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఈసారి పూర్ణియా లోక్‌సభ స్థానంలో ఆర్జేడి టికెట్‌పై పోటీచేస్తున్నారు. మండల్‌పై 12కిపైగా క్రిమినల్‌కేసులున్నాయి.

అలాగే మాజీ ఎమ్మెల్యే రమేష్ కుష్వాహా కూడా తన భార్య విజయలక్షినమదేవిని సివాన్ స్థానంనుంచి జెడియు టికెట్‌పై పోటీకి దించారు. సిపిఐఎంఎల్‌లో కొనసాగిన కుష్వాహా సివాన్ మాఫియా డాన్ ఎంపి మహ్మద్ షాబుద్దీన్‌పై కేసు రిజిస్టరుచేయిచడంతో గెలుగులోకి వచ్చారు. 1997లో జెఎన్‌యు విద్యార్థినేత చంద్రశేఖం ప్రసాద్ హత్యకేసులో షాబుద్దీన్ నిందితుడుగా ఉన్నారు. ఆతర్వాత కుష్వాహా ఆర్జేడీలో చేరారు. ఉపేంద్ర కుష్వాహా ఆధ్వర్యంలోని రాష్ట్రీయ లోక్‌మోర్చా, జెడియుల్లో కొనసాగిన తర్వాత కుష్వాహా ఆర్జేడిలో చేరారు. ప్రస్తుతం శివాన్‌కు లోక్‌సభ జెడియు నేత కవితాసింగ్ పోటీలో ఉన్నారు. మాఫియాడాన్‌గా రాజకీయాల్లోకి వచ్చిన అజయ్‌సింగ్ భార్యే కవితాసింగ్. అదేవిధంగా జాముయి స్థానానికిగాను ఆర్జేడీ నేత ముకేష్ యాదవ్ తనభార్య అర్చనారవిదాస్‌కు సీటు సాధించారు. ఎల్జేపి రామ్‌విలాస్ అభ్యర్థి అరుణ్‌భారతిని ఆమె ఎదుర్కొంటారు. పార్టీ అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్‌కు స్వయానా ఆయన బావమరిది. ఇక్కడ అర్చన స్థానిక, స్థానికేతర నినాదాన్ని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారు. అలాగే ఇక నవాడాలో కూడా శక్తిమంతునిగా కొనసాగుతున్న అశోక్ మహతో తన భార్య కుమారి అనితను ముంగేర్‌స్థానంనుంచి ఆర్జేడి టికెట్‌పై పోటీచేయిస్తున్నారు. ఇటీవలే మహతో అనితను వివాహం చేసుకున్నారు. 17 ఏళ్లపాటు జైలులో ఉన్న తర్వాత గత ఏడాదే ఆయన విడుదలయ్యారు. ఆయన పోటీకి అనర్హుడు కావడంతో తన భార్యను రంగంలోకి దించారు. ఇదే విధంగా ఇపుడు పతుల స్థానంలో సతులు బీహార్ రాజకీయ చిత్రంలో ఎక్కువ మంది కనిపిస్తుండటం విశేషం.

# సౌత్ ఆఫ్రికాలో ఘోర బస్సు ప్రమాదం

## 8యేళ్ల చిన్నారి మినహా 45మంది మృతి



**కేప్‌టౌన్, మార్చి 29:** సౌత్ ఆఫ్రికాలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఉత్తర ప్రావిన్స్ లింపోపోలోని మమట్లకల సమీపంలో గురువారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో 45 మంది చనిపోయారని దేశ రవాణాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో ఒక్కరు తప్ప అందరూ మృతి చెందినట్లు ప్రకటించింది. బ్రిడ్జి మీద నుంచి వెళుతుండగా బస్సుపై డ్రైవర్ పట్టు కోల్పోయాడు. దీంతో తొలుత బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొట్టిన బస్సుపై నుంచి కింద పడిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 46మంది ప్రయాణిస్తుండగా, వీరిలో 8యేళ్ల ఒక్క చిన్నారి మాత్రం తీవ్రగాయాలతో బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బ్రిడ్జిపై నుంచి కింద పడి నేలను ఢీకొట్టిన తర్వాత బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. దీంతో ప్రమాదంలో మరణించిన కొందరి మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా మాడిపోయాయి. కొన్ని మృతదేహాలు శిథిలాల కింద చిక్కుకుపోగా మరి కొన్ని చెల్లాచెదురుగా పడిపోయాయి. ఘటనా స్థలంలో రెస్క్యూ చర్యలు కొనసాగుతున్నాయి. బస్సు బోట్సువానా నుంచి మోరియా పట్టణానికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఘటన వివరాలను బోట్స్‌వానా అధ్యక్షుడితో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా పంచుకున్నారు. మృతుల కుటుంబాలకు ఇరుదేశాల అధ్యక్షులు సానుభూతి తెలిపారు. ఈస్టర్ వీకెండ్ నేపథ్యంలో వంతెనపై విపరీతమైన ట్రాఫిక్ ఉంటుందని స్థానిక యాంత్రాంగం తెలిపింది. ప్రయాణికులు వెళ్లాలనుకున్న జియాన్ చర్చ్ ఆ దేశంలో ఉన్న పెద్ద చర్చిల్లో ఒకటి.





# జమ్మూ-శ్రీనగర్ హైవేపై ఘోర ప్రమాదం..

## క్యాబ్ కాలువలో పడి 10 మంది దుర్మరణం

**శ్రీనగర్, మార్చి 29:** జమ్మూకశ్మీర్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాంబన్ సమీపంలో క్యాబ్ కాలువలో పడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న 10 మంది మరణించారు. క్యాబ్ ప్రయాణికులతో జమ్మూ నుంచి శ్రీనగర్ వెళ్తుండగా అదుపుతప్పి ప్రమాదానికి గురై కాలువలో పడిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు పోలీసులు. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాంబన్ ప్రాంతంలోని బ్యాటురీ చష్మా సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న క్యాబ్ లోతైన గుంతలో పడిపోయింది. స్థానిక అధికారులకు ఈ సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, రాంబన్ నుంచి సివిల్ క్విక్ రెస్పాన్స్ టీమ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాలువలోకి దిగిన బృందం సహాయక చర్యలు ప్రారంభించి మృతదేహాలను బయటకు తీశారు. మరోవైపు తెల్లవారుజాము నుంచే రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభమైంది. ఇప్పటి వరకు 10 మంది మృతదేహాలను వెలికి తీశారు.

అయితే ఈ ప్రాంతంలో లోతైన కందకాలు, చీకటి, కుండపోత వర్షం కారణంగా రెస్క్యూ ఆపరేషన్ సవాలుగా మారుతోంది. మధ్యమధ్యలో కొంతసేపు సహాయక చర్యలు ఆగిపోయాయని తెలిసింది. రెస్క్యూ ఆపరేషన్‌లో అతిపెద్ద సమస్య వర్షం. దీని వల్ల రెస్క్యూ సిబ్బంది చాలా ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం తెల్లవారుజామున 1.15 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం అందినట్లు పోలీసులు తెలిపారు.



# కేజ్రీవాల్ కోసం మెసేజ్‌లు పంపండి

## వాట్సాప్ నంబరు షేర్ చేసిన సతీమణి

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశంలో అత్యంత అవినీతి, నియంత శక్తులకు వ్యతిరేకంగా తన భర్త పోరాడుతున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీత అన్నారు. ఆయనకు అండగా ఉండేందుకు ప్రజలందరి ఆశీర్వాదం కావాలని కోరారు. ఈ మేరకు మరో వీడియో సందేశం విడుదల చేసిన ఆమె, వాట్సప్ ప్రచారాన్ని ప్రారంభించారు. 'నా భర్త నిజమైన దేశభక్తుడు. కోర్టులో నిల్చుని నిజానిజాలన్నీ బయటపెట్టాలంటే చాలా ధైర్యం కావాలి. ప్రస్తుతం ఆయన నియంశక్తులను సవాల్ చేస్తున్నారు. ఇప్పుడు మనమంతా ఆయనకు మద్దతుగా ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే శుక్రవారం నుంచి మేం ప్రత్యేక డ్రైవ్ మొదలుపెడుతున్నాం. కేజ్రీవాల్ కోసం 8297324624 వాట్సప్ నంబరుకు మీ సందేశాలు పంపండి. అవన్నీ నేను ఆయనకు చేరవేస్తాను. మీ ప్రేమ, ఆశీర్వాదాలతో ఆయన ధైర్యంగా ఉంటారు' అని సునీత తన సందేశంలో వెల్లడించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయిన కేజ్రీవాల్‌ను గురువారం ఈడీ అధికారులు కోర్టులో హాజరుపర్చిన విషయం విదితమే. ఈ సందర్భంగా జడ్జి అనుమతితో సిఎం స్వయంగా తన వాదనలువినిపించారు. కేవలం నాలుగువాంగ్మూలాలతోనే తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. అటు సునీతకూడా గురువారం కోర్టుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తన భర్త ఆరోగ్యంబాగాలేదని, ఆయనను ఈడీ అధికారులు వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## కేజ్రీవాల్ ఫోన్‌లోని ఎన్నికల వ్యూహాల కోసం.. ఇడి ప్రయత్నాలు: ఆతిశీ



**న్యూఢిల్లీ, మార్చి 29:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై ఢిల్లీ మంత్రి, ఆప్ నాయకురాలు ఆతిశీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ సంస్థ బిజెపి రాజకీయ ఆయుధంగా పనిచేస్తోందని దుయ్యబట్టారు. సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఫోన్ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ లోక్‌సభ ఎన్నికల వ్యూహాలను తెలుసుకోవాలని ఈడీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆతిశీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, కేజ్రీవాల్ కస్టడీ పొడిగించాలని కోరుతూ ఈడీ గురువారం కోర్టులో వినిపించిన వాదనల గుర్తించి ప్రస్తావించారు. 'మనీలాండరింగ్ దర్యాప్తు జరుగుతున్న 'మద్యం విధానం' 2021-22లో కొన్ని రోజులపాటు అమల్లో ఉంది. ఆ సమయంలో సిఎం ఉపయోగించిన ఫోన్ ఇప్పుడు లేదు. ప్రస్తుతం ఆయన వినియోగిస్తున్న మొబైల్‌ను కొన్ని నెలల క్రితమే తీసుకున్నారు. కానీ ఈకొత్త ఫోన్ పాస్‌వర్డ్‌లను ఈడీ అడుగుతోంది. దీన్ని బట్టి బిజెపి రాజకీయ ఆయుధంగా ఈడీ పనిచేస్తోందని రుజువైంది' అని ఆమె దుయ్యబట్టారు.

# బసీర్హాట్ బిజెపి అభ్యర్థి మహిళాకమిషన్‌కు ఫిర్యాదు

## వ్యక్తిగత గోప్యతకు టిఎంసి నేత భంగం కలిగించారని ఆరోపణ



**కోల్‌కత్తా మార్చి 29:** బెంగాల్‌లోని బసీర్హాట్ బిజెపి అభ్యర్థి రేఖాపాత్ర తనపై టిఎంసి నేతలుతన వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ వివరాలు వెల్లడించడంపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. తనపై టిఎంసి అభ్యర్థిగా పోటీచేస్తున్న దేభాంశు భట్టాచార్య తన ప్రైవసీకి భంగం కలిగించారని ఆరోపించారు. అలాగే జాతీయ ఎస్సీ కమిషన్‌కు కూడా ఆమె ఫిర్యాదులు చేసింది. టిఎంసి అభ్యర్థిగా తమ్లుక్ స్థానంనుంచి పోటీచేస్తూ పార్టీ సోషల్‌మీడియా సెల్ చీఫ్‌గా కూడా ఉన్న దేభాంశు తన వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతాలను బహిరంగ పరిచారని ఆరోపించింది. దేభాంశు తన ఫేస్‌బుక్ ఖాతాలో టిఎంసి తన క్లయింటు ప్రైవేటు సమాచారం మొత్తం చెప్పారని, ఫోన్‌నంబరు, బ్యాంకు ఖాతా వివరాలు, స్వస్థ్య సాథిస్కీం వివరాలు వంటి వాటితోపాటు దువారే సర్కార్ స్కీ వివరాలను కూడా ప్రకటించారని, తన క్లయింటు వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించినట్లు ఇవే ఆధారాలని చెపుతూ పాత్రా లాయర్ ఈ లేఖలు రాసారు. పాత్రా రాష్ట్రప్రభుత్వం నుంచి వస్తున్న అన్నీ పథకాలను లబ్ధిపొందారని 2021లో ప్రారంభించిన ఆరోగ్యబీమా కూడా పొందుతున్నారని దేభాంశు ఆరోపించారు. దువారే సర్కార్ పథకం కింద ఆమె వినియోగిస్తున్న కార్డును కూడా ప్రకటించారు. స్వాస్థ్యసాథీకింద, లక్ష్మీర్ భండార్‌కింద పథకాలను ఆమె లబ్ధిపొందారని దేభాంశు ఆరోపించారు. మహిళాకమిషన్, ఎస్సీ కమిషన్లు తక్షణమే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ఫిర్యాదులుచేసారు. బెంగాల్‌లోని సందేశ్‌ఖాళీలో షాజహాన్‌షేక్ అతని అనుచరులు చేస్తున్న ఆగడాలు, లైంగిక దాడులను తీవ్రంగా ప్రతిఘటించి, నిరసనలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రేఖాపాత్రకే బిజెపి బసీర్హాట్ టికెట్ ఇచ్చింది. సందేశ్‌ఖాళీ ప్రాంతం ఈనియోజకవర్గ పరిధిలోనికే వస్తుంది.

# కాంగ్రెస్‌కు రూ.1700 కోట్ల పన్ను నోటీసులు



**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ పార్టీకి ఐటి విభాగం మరోసారి నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత వివేక్ తంఖా శుక్రవారం వెల్లడించారు. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1700 కోట్ల డిమాండ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. తమపై ఐటి విభాగం ప్రక్రియను నిలిపివేయాలంటూ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన వెంటనే ఈ పరిణామలు చోటు చేసుకోవడం విశేషం. ఎలాంటి మదింపు ఉత్తర్వులు, పత్రాలు లేకుండానే గురువారం తాజా నోటీసులిచ్చినట్లు వివేక్ తంఖా ఆరోపించారు. ఇది అహేతుక, అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. దీన్ని తాము చట్టపరంగా సవాల్ చేస్తామని పేర్కొన్నారు. 2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను గురువారం ఢిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం విదితమే. మదింపు ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఆధారాలు ఐటి అధికారుల దగ్గర ఉన్నాయని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్యకాలానికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా ఇదే కారణాలతో ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ పునఃపరిశీలనకు సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటి విభాగం రికవరీ చేసింది.



# అజిత్ పవార్‌కు ఆరు సీట్లు

## కానీ షరతులు వర్తిస్తాయి!

**ముంబయి, మార్చి 29:** మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలకు భారతీయ జనతాపార్టీ తమ సీట్ల షేరింగ్ ఒప్పందంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపికి ఆరు సీట్లను ఆఫర్ చేసినట్లుగా తెలుస్తోంది. అయితే దీనికి కాషాయ పార్టీ ఓ షరతు విధించిందని చెబుతున్నారు. రెండుస్థానాల్లో బిజెపి తమ అభ్యర్థులను ఎన్‌సిపి ఎన్నికల గుర్తు కింద, ఒక ఎన్‌సిపి అభ్యర్థిని బిజెపి గుర్తు కింద పోటీ చేయించాలని ప్రతిపాదించినట్లుగా హిందుస్థాన్ టైమ్స్ నివేదిక పేర్కొంది. ఈ పరిణామం ఎన్సీపిలో అసంతృప్తిని రేకెత్తించింది. దీంతో మహాయుతి కూటమిలో మరోసారి సీట్ల కేటాయింపు చర్చలు అపరిష్కృతంగా మారాయి. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీసి కనీసం తొమ్మిది లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని భావించింది. దీంతో బిజెపి పెట్టిన నిబంధనలను అంగీకరించడానికి ఆ పార్టీ నాయకత్వం వెనుకాడుతోంది. అందుకే అభ్యర్థులను ప్రకటించడంలో జాప్యం జరుగుతోందని ఎన్సీపి నేతలు పేర్కొంటున్నారు. మహారాష్ట్రలో ఈసారి లోక్‌సభ ఎన్నికలు అయిదు దశల్లో ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే 7, మే 20 తేదీల్లో జరగనున్నాయి. జూన్ 1న ఓట్ల లెక్కింపు జరగనుంది. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి.

# కమ్యూనిస్టులకూ తప్పని ఐటి నోటీసులు

## రూ.11కోట్లు చెల్లించాలని సిపిఐకి ఆదేశం

**న్యూఢిల్లీ, మార్చి 29:** కాంగ్రెస్ పార్టీకే కాదు ఇతర రాజకీయ పార్టీలకు కూడా ఆదాయపు పన్నుశాఖ డిమాండ్ నోటీసులు జారీచేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి 1823కోట్ల నోటీసులు జారీచేసిన ఐటి శాఖ తాజాగా భారత కమ్యూనిస్టుపార్టీకి కూడా నోటీసులు జారీచేసింది. మొత్తం 11 కోట్లరూపాయలు చెల్లించాలని ఆదేశించింది. పాత పాన్‌కార్డు ఉపయోగించి కొంతకాలంగా పన్ను రిటర్నులు దాఖలుచేస్తున్నారని ఐటిశాఖ ఆరోపించింది. అయితే ఈ నోటీసులపై వామపక్ష పార్టీ న్యాయనిపుణులను సంప్రదించి పన్ను నోటీసులను సవాల్ చేయాలని నిర్ణయించింది. పార్టీ పాత కార్డు ఉపయోగించి రిటర్నులు దాఖలుచేస్తున్నదని గుర్తించిన ఐటిశాఖ పన్ను రిటర్నులతోపాటు జరిమినా కూడా భారీ మొత్తంలో విధించి మొత్తం 11 కోట్లు చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. అదేవిధంగాకేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్న బెంగాల్ అధికారపార్టీ తృణమూల్‌కాంగ్రెస్ నాయకుడు సాకేత్ గోఖలే మాట్లాడుతూ తనకు గడచిన 72 గంటల్లో 11 ఐటి నోటీసులు జారీచేసారని ఆరోపించారు.

# ప్రధానిగా, మంచి తండ్రిగా వ్యవహరించడం కష్టం:

## బ్రిటన్ పిఎం రిషి సునాక్



**లండన్, మార్చి 29:** ఓ పక్క పలు సమస్యలు ఎదుర్కొంటున్న దేశానికి ప్రధానిగా వ్యవహరించడం.. మరో పక్క ఇద్దరు చిన్నపిల్లలకు మంచి తండ్రిగా ఉంటూ సమన్వయం చేసుకోవడం తనకు కష్టమైనపనిగా ఉందని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ పేర్కొన్నారు. 'ద టైమ్స్' కోసం కన్జర్వేటివ్ పార్టీ మాజీ నేత విలియం హేగ్‌కు సునాక్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తాను ఎదుర్కొంటున్న సవాళ్లపై స్పందించారు. తన కుమార్తెలైన కృష్ణ(12), అనౌష్క (11)లపై దృష్టి సారించడానికి తగినంత సమయం తనకు దొరకడం లేదంటూఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. 'వాళ్లే నా ప్రపంచం అనుకునే ఇద్దరు కుమార్తెలు నాకున్నారు. ఓమంచి తండ్రిగా ఉండటం, సమర్థంగా విధులు నిర్వహించడంలో సమన్వయం సాధించడం చాలా కష్టం' అని సునాక్ వ్యాఖ్యానించారు. 'ప్రధానిగా విధి నిర్వహణకే ప్రాధాన్యమివ్వాలి. ఎందుకంటే అది అత్యంత ముఖ్యమైనది. యావత్తు దేశంతరఫున కర్తవ్య నిర్వహణ. దీంతో నాకుమార్తెలతో ఓ తండ్రిగా గడపాల్సిన సమయాన్ని కేటాయించలేక పోతున్నా. ఇది పెద్ద సవాలే. పనుల సర్దుబాటు కారణంగా కొన్ని బాంధవ్యాలను కోల్పోతున్నాను. ఇది చాలా కష్టమైనదే. విద్యుక్తధర్మ మంటే అలాగే ఉంటుంది' అని సునాక్ వివరించారు.

# ప్రధాని మోడీ, బిల్‌గేట్స్..'చాయ్ పే చర్చ'



**న్యూఢిల్లీ, మార్చి 29:** విద్య, వ్యవసాయం తదితర రంగాల్లో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. అయితే కృత్రిమ మేధతో కొత్త సవాళ్లు ఎదురవుతున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ, టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ శుక్రవారం 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ టెక్నాలజీ సహా పలు రంగాలపై వీరిద్దరూ చర్చించారు. 'సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నేను ఇష్టపడతా. ఇందులో నేను నిపుణుడిని కాదు. కొత్త విషయాలను తెలుసుకోవడానికి చాలా ఉత్సుకతతో ఉంటా. మా అధ్యక్షతన జరిగిన జి20 సదస్సులో ఏఐ టెక్నాలజీని వినియోగించుకున్నాం. కృత్రిమ మేధతో హిందీలో చేసిన నా ప్రసంగాన్ని తమిళంలోకి అనువదించాం. ఏఐ శక్తిమంతమైనదే. కానీ దాన్ని మ్యాజిక్ టూల్‌గా ఉపయోగిస్తే అది తీవ్ర పరిణామలకు దారితీస్తుంది. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు' అని మోడీ తెలిపారు. దీనికి బిల్‌గేట్స్ బదులిస్తూ, 'కృత్రిమ మేధ వినియోగంలో మనం ప్రారంభ దశలో ఉన్నాం. మనం కష్టం అనుకున్నవి సులువుగా చేస్తుంది. తేలికని భావించే వాటిలో విఫలమవుతోంది. ఏఐ అనేది పెద్ద అవకాశం. దాంతో కొన్ని సవాళ్లు ఉన్నాయి' అని అన్నారు. అప్పుడు మోడీ స్పందిస్తూ, 'డీప్‌ఫేక్ కంటెంట్ ఏఐతో సృష్టించారని గుర్తించడం చాలా అవసరం. అందుకోసం కంటెంట్‌కు వాటర్ మార్క్‌లు ఉంటే బాగుంటుంది' అని అభిప్రాయపడ్డారు. అప్పుడు ఎవరూ దీన్ని తప్పుదోవ పట్టించలేరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నమో యాప్‌లో ఏఐ వినియోగంపై గేట్స్‌కు ప్రధాని అవగాహన కల్పించారు. ఈ యాప్‌లో సెల్ఫీ తీసుకుంటే అందులో ఉన్న ముఖాన్ని గుర్తించి ఆ వ్యక్తి పాత ఫొటోలను రిట్రీవ్ చేస్తుందని చెప్పారు. తన ఫోన్‌ను గేట్స్‌కు ఇచ్చి నమో యాప్‌లో సెల్ఫీ దిగమని చెప్పారు. ఆ తర్వాత గతంలో వీరిద్దరూ దిగిన పలు ఫొటోలు రావడాన్ని ప్రధాని చూపించారు. 'డిజిటల్ రంగంలో భారత్ చాలా మార్పులు తీసుకొచ్చింది. నమో డ్రోన్ దీదీ పథకం విజయవంతంగా అమలవుతోంది. ఒకప్పుడు సైకిల్ నడపడం కూడా రాని మహిళలు, ఇప్పుడు పైలటర్లుగా, డ్రోన్లు ఆపరేట్ చేసే స్థాయికి ఎదిగారు. చిరు ధాన్యాల వల్ల అధిక ప్రయోజనం కలుగుతుంది. తక్కువ నీటితో ఎరువులు లేకుండా వీటిని సాగు చేయొచ్చు. దీంతో చిన్న రైతుల జీవితాల్లో మార్పులు వచ్చాయి. డిజిటల్ సాంకేతికతతో సామాన్యులకు కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం లభిస్తుంది. ఒకప్పుడు ప్రభుత్వానికి, పేదలకు మధ్య అంతరం ఉండేది. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీతో నేరుగా ప్రభుత్వం నుంచే పేదవాడికి అన్నీ అందుతున్నాయి' అని బిల్‌గేట్స్‌కు మోడీ వివరించారు.

## రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ప్రభావం..

# పెరుగుతున్న మహిళా ప్రయాణికుల సంఖ్య

### మరిన్ని అద్దెబస్సులు నడపాలని టిఎస్ఆర్టీసీ నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** టీఎస్ఆర్టీసీపై మహిళల ఉచిత ప్రయాణ ప్రభావం పడింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి పథకం ప్రకటించిన విషయం తెలిసిందే. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమైన రోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య భారీగా పెరిగింది. ఈ పథకం ప్రకటించినప్పటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మందికి పైగా మహిళలు ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. దీంతో పాటే మొత్తంగా రోజూ వారి ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలు రూట్లలో చాలినంతగా బస్ సర్వీసులు లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ముఖ్యమైన పట్టణాల నుంచి రాజధాని హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుంచి ఇతర పట్టణాలకు ప్రస్తుతం నడుపుతున్న బస్సుల సంఖ్య సరిపోవడం లేదని ఆర్టీసీ యాజమాన్యానికి ఫిర్యాదులు కూడా అందుతున్నాయి. దీంతో స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం అదనంగా మరిన్ని అద్దె బస్సులను నడపాలని నిర్ణయించింది. ముఖ్యంగా జనాభా భారీగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ సబర్బన్, సిటీ మఫిసిల్, బస్సులు నడపాలని నిర్ణయించింది. ఇదిలా ఉండగా, టీఎస్ఆర్టీసీ రాష్ట్రంలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నప్పటి నుంచి తాము ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని అద్దె బస్సుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉచిత ప్రయాణం కారణంగా మహిళలు కెపాసిటీకి మించి బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఆర్టీసీ కొత్తగా విధించినప్రకారం మహిళలు ఎక్కడ ఆపితే అక్కడ బస్సు ఆపాలన్న నిబంధనతో డీజిల్ అధికంగా వినియోగించాల్సి వస్తున్నదని ఇటీవల ఆందోళన చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మెకు దిగాల్సి వస్తుందని హెచ్చరికలు సైతం జారీ చేశారు. ఈ నేపథ్యంలో టీఎస్ఆర్టీసీ ఎండి సజ్జనార్ ప్రత్యేకంగా అద్దె బస్సుల యజమానులతో సమావేశమయ్యారు. సమస్యల పరిష్కారానికి కమిటీని వేస్తామని, అద్దె బస్సులకు చెల్లించాల్సిన అద్దెను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి ఉన్న బస్సులతో పాటు టీఎస్ఆర్టీసీ మరిన్ని అద్దె బస్సులను సమకూర్చుకోనుండటంతో ప్రయాణికుల బస్సుల కొరత సమస్య పరిష్కారం కానుంది.

## తెలంగాణలో పెరిగిన జీఎస్టీ

### ఫిబ్రవరి ఆఖరు వరకు రూ. 36,949 కోట్ల రాబడి

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వస్తుసేవల పన్ను (జీఎస్టీ) రాబడి పెరిగింది. ఫిబ్రవరి నెలలో రాష్ట్రంలో జీఎస్టీ ద్వారా సమకూరిన ఆదాయంలో 787 కోట్ల రూపాయల మేర అదనంగా వచ్చింది. గత నెలలో జాతీయ సగటు రాబడి 14 శాతం ఉండగా, రాష్ట్ర రాబడి మాత్రం 18 శాతంగా ఉన్నట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. గత నెలలో జీఎస్టీ కింద 5,211 కోట్ల రూపాయలు రాగా, గత ఏడాది ఇదే నెలలో 4,424 కోట్ల రూపాయలతో పోల్చితే 787 కోట్ల రూపాయలు ఎక్కువగా సమకూరింది. ఇక ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో 11 నెలల కాలానికిగాను 7 శాతం వృద్ధి రేటు నమోదైంది. ఈ కాలానికి జీఎస్టీ కింద రాష్ట్రంలో 36,949 కోట్ల రూపాయలు ఖజానాకు రాబడి చేరింది. గత ఏడాది ఇదే కాలానికి అంటే 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి ఫిబ్రవరి వరకు వచ్చిన 34,686 కోట్ల రూపాయల రాబడితో పోలిస్తే ఇది 11.7 శాతం అదనం.

## గ్రేటర్‌లో 79.48 మిలియన్ యూనిట్లతో రికార్డు

### ఎస్పీడీసీఎల్ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్‌లో రికార్డు స్థాయిలో డిమాండ్ పెరిగింది. శుక్రవారం హైదరాబాద్‌లో అత్యధికంగా 79.48 మిలియన్ యూనిట్లు మేర వినియోగం నమోదైంది. ఈ మేరకు దీనికి సంబంధించి సిఎండి ముషారఫ్ ఫరూఖీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది మే 19న 79.33 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగిందన్నారు. ఈ సారి మార్చిలోనే దీన్ని అధిగమించినట్లు చెప్పారు. అలాగే గత ఏడాది మార్చి నెలలో 57.84 మిలియన్ యూనిట్లు కాగా, ఈ సారి అది 70.96 మిలియన్ యూనిట్లుకు దాదాపు 22.7 శాతం పెరుగుదల చోటు చేసుకుందని వివరించారు. ఈ సీజనులో వినియోగం 90 మిలియన్ యనిట్లకు చేరుకునే అవాశం ఉన్నాయన్నారు. కాగా విద్యుత్ సరఫరాపై 24 గంటల పర్యవేక్షణ ఉంటోందని వెల్లడించారు. ప్రతీ రోజూ కరెంటు డిమాండ్, బ్రేక్‌డౌన్స్ తదితర వాటిని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

## తెలంగాణలో పెరిగిన ఆరుతడి సాగు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** వర్షాభావ పరిస్థితులు, సాగు నీటి ప్రాజెక్టుల్లో నిల్వలు లేకపోవడం, మరికొన్ని ప్రాజెక్టులు దెబ్బతినడం వంటి నేపథ్యంలో తెలంగాణలో యాసంగి సీజనులో ఆరుతడి పంటల సాగు పెరింది. అత్యధికంగా సాగు చేసేందుకు మక్కువ చూపే రైతులు సాగు నీటి సమస్యతో తక్కువ వినియోగం అయ్యే పంటలను వేసేందుకు ఆసక్తి చూపారు. దీంతో రాష్ట్రంలో ప్రస్తుత యాసంగి సీజనులో మొక్కజొన్న, జొన్న తదితర ఆరుతడి పంటల సాగు పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా జొన్న సాధారణ విస్తీర్ణం 1.02 లక్షల ఎకరాలు కాగా, ప్రస్తుత యాసంగి సీజనులో 2.30 లక్షల ఎకరాల విస్తీర్ణానికి ఈ పంట సాగు పెరిగింది. రాష్ట్రంలోనే ఆదిలాబాద్, గద్వాల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి తదితర జిల్లాల్లో జొన్న పంట సాగును రైతులు ఎక్కువగా చేపట్టారు. ఇక మొక్కజొన్న పంట విషయానికి వస్తే, గత ఏడాది యాసంగిలో తెలంగాణ వ్యాప్తంగా 5.11 లక్షల ఎకరాల్లో వేయగా, ఈ యాసంగిలో అత్యధికంగా 6.59 లక్షల ఎకరాల్లో సాగైంది. సాధారణ సాగు కంటే ఈ ఏడు దాదాపు లక్షన్నర ఎకరాల మేర సాగు పెరిగింది. అలాగే శెనగ, వేరుశెనగ వంటి పంటలు సైతం సాగు చేయడానికి రైతులు ముందుకు వచ్చారు.

## మే నెలలోనే విసిల నియామకాలు పూర్తి!

### లోక్‌సభ ఎన్నికల పోలింగ్ అనంతరం సెర్చ్ కమిటీల ఏర్పాటు

### యూనివర్సిటీ నామినీలు కూడా విసి పోస్టుకు దరఖాస్తు

### దాంతో సెర్చ్ కమిటీల ఏర్పాటును వాయిదా చేసిన సర్కార్

### 10 విసి పోస్టులకు 1382 దరఖాస్తులు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతుల(వీసీ) నియామకం మే నెలాఖరులోగా పూర్తి చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినప్పటికీ.. ఈ నెలలో వచ్చిన సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌తో ఎన్నికల కోడ్ మూలంగా ప్రక్రియ ఆగిపోయింది. తెలంగాణలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉన్నందున.. పోలింగ్ ముగిసిన తరువాత సెర్చ్ కమిటీలను ప్రభుత్వం ప్రకటించనుంది. అనంతరం సెర్చ్ కమిటీ తమ పనిని ముగించి ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేసిన అనంతరం వాటిని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కి పంపించనుంది. మే 24తో వీసీల కాలపరిమితి ముగియనుంది. ఈ నేథ్యంలో మే 24 లోపుగాని లేదంటే.. మే నెలాఖరు నాటికి వీసీల నియామకాన్ని పూర్తి చేయడానికి రాష్ట్ర సర్కార్ కసరత్తు చేస్తోంది.

**మే 13 తరువాత సెర్చ్ కమిటీల ఏర్పాటు..**

వీసీల నియామకం కోసం ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సెర్చ్ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారు. సెర్చ్ కమిటీలో యూనివర్సిటీకి చెందిన నామినీ ఒకరు, యూజీసీకి చెందిన నామినీ ఒకరు, ప్రభుత్వ నామినీ ఒకరితో.. మొత్తం ముగ్గురు సభ్యులు ఉంటారు. సెర్చ్ కమిటీల్లో ప్రభుత్వ నామినీగా.. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న వారే కొనసాగుతారు. ఇక యూజీసీ నామినీలను ఏర్పాటు చేయాలని కోరుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ)కి రాష్ట్ర ప్రభుత్వం లేఖలు రాయాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం తరపున ఇప్పటికే యూజీసీకి లేఖలు రాయగా.. ఏ యూనివర్సిటీకి .. యూజీసీ నామినీ ఎవరనేది ఇప్పటికే ప్రభుత్వానికి సమాచారం పంపించినట్టు తెలిసింది. ఇక మిగిలింది.. యూనివర్సిటీల నామినీల ఎంపిక. వర్సిటీ నామినీల ఎంపిక కోసం ఇప్పటికే 10 యూనివర్సిటీల ఈసీ మీటింగ్స్‌ని కూడా పూర్తి చేశారు. వాటిలో వర్సిటీ నామినీలను కూడా ప్రభుత్వానికి సమర్పించారు. సమస్య ఇక్కడే వచ్చింది. యూనివర్సిటీ నామినీగా పేర్లను పంపించిన వారు కూడా వీసీ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆయా యూనివర్సిటీల నుంచి వర్సిటీ నామినీలను మార్చి పంపించాలని ప్రభుత్వం యూనివర్సిటీలకు లేఖలు రాసింది. యూనివర్సిటీల నుంచి నామినీల పేర్లు ప్రభుత్వానికి వచ్చాయి. వర్సిటీ నుంచి నామినీలుగా పేర్లు ఉన్న వారు కూడా వీసీ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని ప్రభుత్వానికి చెప్పకపోవడంతో.. వారిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు సీరియస్ అయినట్టు తెలుస్తోంది. వీసీ పోస్టుకు నామినీలు కూడా దరఖాస్తు చేసుకోవడంతో సెర్చ్ కమిటీల ఏర్పాటును వాయిదా వేసింది సర్కార్. ఇప్పుడు ప్రక్రియను కొనసాగించడానికి ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. దీంతో మే 13న తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత సెర్చ్ కమిటీలను ప్రభుత్వం నియమించనుంది. సెర్చ్ కమిటీలు ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సమర్పించనుంది.

**మూడు పేర్లను ప్రతిపాదించనున్న సెర్చ్ కమిటీలు..**

వీసీల నియామకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. 10 యూనివర్సిటీల్లో వీసీల పోస్టులకు 1382 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ పోస్టుకు 208 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా సుమారు 280 మందికిపైగా ప్రొఫెసర్లు వీసీల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఉస్మానియాకి 193, కాకతీయ 149, పాలమూరు 159, మహాత్మాగాంధీ 157, శాతవాహన 158, తెలంగాణ యూనివర్సిటీ 135, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 66, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 208, జేఎన్‌టీయూ హెచ్ 106, జేఎన్ఏఎఫ్ఏకి 51 దరఖాస్తులు కలిపి మొత్తం 1382 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్రూటీని నిర్వహించిన అనంతరం.. వారిలో అర్హత ఉన్న వారి లిస్టును విద్య శాఖ ఉన్నతాధికారులు ఫైనల్ చేస్తారు. అర్హత ఉన్న లిస్టును ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ పరిశీలించి.. వారిలో నుంచి ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. సెర్చ్ కమిటీ సిఫారసు చేసిన పేర్లతో గవర్నర్‌కి ప్రభుత్వం ప్రతిపాదనలను పంపుతుంది. ప్రభుత్వం నుంచి గవర్నర్‌కి పంపిన లిస్టులోని ముగ్గురి పేర్లలో ఒకరిని వీసీగా నియమిస్తూ గవర్నర్ ప్రకటించిన అనంతరం.. ప్రభుత్వం వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయనుంది.

## రాష్ట్రంలో జోరుగా వాహనాల రిజిస్ట్రేషన్లు

### కొత్త కోడ్‌లను కేటాయిస్తున్న రవాణా శాఖ అధికారులు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్లు జోరుగా సాగుతున్నాయి. ఇటీవలి కాలంలో కొత్త వాహనాల కొనుగోలు భారీగా పెరిగింది. తెలంగాణలో ఇప్పటికే బైకులు, కార్లు, లారీలు, ఆటోలు, ట్రాలీలు ఇలా అన్ని రకాలు కలిపి 1.50 కోట్ల వాహనాలు ఉన్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే దాదాపు 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి. తెలంగాణలో ఇవి తిరుగుతున్నప్పటికీ పాత వాహనాల రిజిస్ట్రేషన్లకు కొత్త నిబంధనలు వర్తించకపోవడంతో ఆయా వాహనాల యజమానులు వాటిని ఏపీ పేరుతోనే కొనసాగిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 ఏళ్లపాటు రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్లను అప్పటి ప్రభుత్వ నిర్ణయం మేరకు టీఎస్‌గా చేసింది. అయితే, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో టీఎస్ బదులు టీజీగా మార్చేందుకు క్యాబినెట్ ఆమోదం మేరకు రవాణా శాఖ అధికారులు టీజీగా మార్పులు చేశారు. తాజాగా అమలులోకి వచ్చిన కొత్త కోడ్‌లను వాహనదారులకు కేటాయిస్తున్నారు. రవాణా శాఖ అధికారుల సమాచారం ప్రకారం... రాష్ట్రవ్యాప్తంగా రోజుకు దాదాపు 10 వేల కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. వీటికి తెలంగాణ రవాణా శాఖ అధికారులు జిల్లాల వారీగా కొత్త కోడ్‌లను కేటాయిస్తున్నారు. వీటి ప్రకారం...ఆంగ్ల ఆల్ఫాబెట్ ఆదిలాబాద్ కోడ్ టీజీ 01 గా, కరీంనగర్ టీజీ 02గా, హనుమకొండ టీజీ 03గా, ఖమ్మం కోడ్ టీజీ 04గా ఉంది. అలాగే, నల్గొండ కోడ్ 05గా, మహబూబ్‌నగర్ 06, రంగారెడ్డి టీజీ 07, మేడ్చల్ టీజీ 08గా ఉంది. ఇక రాజధాని హైదరాబాద్‌లో ప్రతీ రోజూ భారీ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని రవాణా శాఖ అధికారులు హైదరాబాద్‌కు టీజీ 09, 10, 11, 12, 13, 14 కోడ్‌లను కేటాయించారు. సంగారెడ్డి కోడ్ జీటీ 15, నిజామాద్ టీజీ 16, కామారెడ్డి కోడ్ టీజీ 17, నిర్మల్ టీజీ 18, మంచిర్యాల టీజీ 19, కుమురం భీం టీజీ 20గా ఉంది. జగిత్యాల టీజీ 21గా కొనసాగుతోంది. వరంగల్ టీజీ 24, జయశంకర్ భూపాలపల్లి టీజీ 25, మహబూబాబాద్ టీజీ 26గా కొనసాగుతుండగా, జనగాం టీజీ 27, భద్రాద్రి కొత్తగూడెం టీజీ 28, సూర్యాపేట టీజీ 29, యాదాద్రి భువనగిరి టీజీ 30గా ఉంది. నాగర్‌కర్నూల్ కోడ్ టీజీ 31, వనవర్తి కోడ్ టీజీ 32, చివరగా గద్వాల్ జిల్లా వాహనాల రిజిస్ట్రేషన్‌కు కొత్త కోడ్‌గా టీజీ 33 పేరుతో రవాణా శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు.

## తుక్కుగూడలో వచ్చే నెల 6న జరిగే కాంగ్రెస్ సభకు విస్తృత ఏర్పాట్లు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావాన్ని తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం తుక్కుగూడ నుండి ప్రచారాన్ని ప్రారంభించడానికి శ్రీకారం చుట్టింది. ఈ ఎన్నికల ప్రచారాన్ని వచ్చేనెల ఏప్రిల్ 6వ తేదిన తుక్కుగూడలో నిర్వహించడానికి ఏఐసీసీ నాయకులు ఎన్నికలు నిర్వహించడానికి సోనియగాంధీ, ఖర్గే, రాహుల్‌గాంధీ అంగీకరించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. ఇది ఇలా ఉండగా బహిరంగ సభ నిర్వహించే స్థలం చేవెళ్ల పార్లమెంట్ మహేశ్వరం నియోజకవర్గంలోకి రావడంతో సభ నిర్వాహణ బాధ్యతలను స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఇతర రాష్ట్రమంత్రులు, టీపీసీసీ ప్రతినిధులు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షితోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా శాసన సభ్యులు,, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సభను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగానే చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నాయకులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు చల్ల నర్సింహారెడ్డి ఆధ్వ ర్యంలో పలువురు సీనియర్ నాయకులు తుక్కుగూడలో టీపీసీసీ నిర్వహించే సభ స్థలిని పరిశీలించారు. తరలి రానున్న



మీడియాతో మాట్లాడుతున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

లక్షలాది మందికోసం తగిన కనీస సదుపాయాలతో పాటు పార్టీ ఇతర మౌలికసదుపాయాలు విద్యుత్, మంచినీరు, పార్కింగ్, కళాకారుల సభావేదిక, వీఐపీ, వీవీఐపీలు, పాత్రికేయ గ్యాలరీల వంటిపై చర్చించారు. కార్యక్రమంలో నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డి, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి గత సెప్టెంబర్‌లో తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభ సక్సెస్ కావడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, వెనువెంటనే బడుగు, బలహీన వర్గాల కోసం, రైతుల కోసం, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగుల కోసం రాయితీలో కూడిన ఆరు సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని తెలిపారు. ఏప్రిల్ 6న జరిగే సభకు ముఖ్యంగా పార్లమెంట్ నియోజకవర్గం నుంచి లక్షలాది మందిని తరలించేందుకు కృషిచేయాలన్నారు.

## రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి

### నేడు 11 వామపక్షాల సదస్సు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని వామపక్ష పార్టీలు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. కేంద్రంలోని బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నేడు(శనివారం) 11 వామపక్ష పార్టీలు రాష్ట్ర సదస్సును నిర్వహించనున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని 11 వామపక్ష పార్టీల నేతలు.. తమ్మినేని వీరభద్రం(సీపీఎం), కూనంనేని సాంబశివరావు(సీపీఐ), పోటు రంగారావు(సీపీఐఎంఎల్‌మాస్‌లైన్), సాదినేని వెంకటేశ్వరరావు (సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), జేవి చలపతిరావు(సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ), గాదగోని రవి(ఎంసీపీఐ(యు)), ప్రసాదన్న (సీపీఐఎంఎల్), రమేష్ రాజా(సీపీఐఎంఎల్ లిబరేషన్), జానకి రాములు(ఆర్ఎస్‌పీ), సీహెచ్ మురహరి(ఎస్‌యూసీ(సీ), బి సరేందర్‌రెడ్డి(ఫార్వర్డ్‌బ్లాక్ )లు విమర్శించారు. బీజేపీ మతోన్మాదంతో ప్రజల దృష్టిని పక్కదోవ పట్టిస్తోందని మండిపడ్డారు.

బీజేపీ మతోన్మాద విధానాలను ముందుకు తెస్తోందని.. నియంతృత్వ విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లోని గవర్నర్ వ్యవస్థను తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ఆయా ప్రభుత్వాలను పడగొడుతోందని వామపక్ష పార్టీల నేతలు మండిపడుతున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈడీ, ఐటీ దాడులతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని, రాజ్యాంగ విరుద్ధంగా పౌరసత్వ సవరణ చట్టం-2019(సీఏఏ)ను తెచ్చిందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ నేడు హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్టు 11 వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలు ప్రకటించాయి.

## టెట్‌కు 13,163 దరఖాస్తులు

### కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ

### ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

### మే 20 నుంచి జూన్ 3 వరకు పరీక్షలు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024కి సంబంధించి ఈ నెల 27 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 13,163 దరఖాస్తులు వచ్చినట్టు టెట్-2024 కన్వీనర్ రాధారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు పేపర్-1కి 5030, పేపర్-2కి 6817 దరఖాస్తులు రాగా.. రెండింటికి 1316 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. మొత్తంగా శుక్రవారం సాయంత్రం వరకు 13,163 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. అయితే ఫీజు చెల్లించిన వారు 13,551 మంది ఉన్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం ఒక్క రోజు పేపర్-1కి 152, పేపర్-2కి 234 దరఖాస్తులు కాగా.. రెండింటికి 44 దరఖాస్తులు రాగా మొత్తం 430 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం 469 మంది ఫీజు చెల్లించారు. దరఖాస్తులను ఈ నెల 27 నుంచి స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 10 వరకు స్వీకరించనున్నారు. ఈ నెల 22న టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. టెట్ పరీక్షను మే 20 నుంచి జూన్ 3 వరకూ కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. టెట్-2024 ఫలితాలను జూన్ 12న విడుదల చేయనున్నట్టు ప్రకటించింది.

### రూ. 270 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించి

## నేత కార్మికులను ఆదుకోవాలి

### వస్త్రపరిశ్రమ పరిపుష్టానికి కొత్తగా ఆర్డర్లు ఇవ్వాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ లేఖ

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త:** సిరిసిల్ల నేత కార్మికులకు ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి వెంటనే ఆదుకోవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ కోరారు. నేత కార్మికులకు పని కల్పించాలని, ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని, విద్యుత్ సబ్సిడీలను కొనసాగించాలని కోరుతూ బండి సంజయ్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. కొన్ని నెలలుగా నేత కార్మికులు, ఆసాములు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు రూ. 270 కోట్లు ఇప్పటి వరకు చెల్లించలేదని, కొత్త ఆర్డర్లు ఇవ్వకపోవడంతో వస్త్ర పరిశ్రమపై ప్రత్య క్షంగా, పరోక్షంగా ఆదారపడి పనిచేస్తున్న 20వేల మంది పవర్ లూం అనుబంధ రంగాల కార్మికులు పనుల్లేక పస్తులుంటున్నారని పేర్కొన్నారు. 27 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే సిఎం స్పందించి సమ్మె విరమింపజేయాలని బకాయిలను విడుదల చేయాలని బండి సంజయ్ కోరారు. కోట్లాది రూపాయల విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని తక్షణమే విద్యుత్ బకాయిలను మాఫీ చేయడంతో పాటు యథావిదిగా సబ్సిడీని కొనసాగించాలని కోరారు.



బండి సంజయ్‌కుమార్

### సీట్ల కేటాయింపులో న్యాయం చేయాలంటూ

## ఢిల్లీలో మాదిగల నిరసన ప్రదర్శన

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల సీట్ల సర్దుబాటు విషయంలో మాదిగలకు అన్యాయం చేస్తున్నదని ఆరోపిస్తూ తెలంగాణ మాదిగ సంఘాల నాయకులు, కార్య కర్తలు శుక్రవారం ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్య కర్తలు ప్లకా ర్డులు ప్రదర్శిస్తూ పెద్దఎత్తున ని నాదాలు చేశారు. ఈ సందర్భంగా మాదిగ సంఘాల నాయకులు వరప్రసాద్, సురేందర్ సన్నీ, చంద్రశేఖర్, ఉపేందర్, గోవిందరావు మాట్లాడుతూ పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ సీటు అధిష్టానం మార్చి గజ్జల కాంతంకు కేటాయించాలని, అలాగే వరంగల్ ఎంపి సీటు, కంటోన్మెంట్ అసెంబ్లీ సీటు మాదిగలకు కేటాయించాలని, కంటోన్మెంట్ సీటు పిడమర్తి రవికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఎఐసిసి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న మాదిగలు

18 లక్షల మంది ఉన్న మాలలకు కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు కేటాయించి, 80 లక్షల మంది ఉన్న మాదిగలకు తక్కువ సీట్లు కేటాయించడం అన్యాయమన్నారు. తక్షణమే ఎఐసిసి అధిష్టాన వర్గం మాదిగలకు న్యాయం చేయాలని వారు కోరారు.

# మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్



జోగిపేటలో నిర్వహించిన బిఆర్ఎస్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

### స్వార్థపరులే పార్టీని వీడుతున్నారు

### వంద రోజుల పాలనతో విసిగిపోయిన ప్రజలు

### పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ మెజార్టీ స్థానాలు

### కైవసం చేసుకుంటాం: మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

**జోగిపేట, మార్చి 29, ప్రభాతవార్త:** మోసపూరితమైన, అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయటం చేతకాక వందరోజుల్లోనే ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని అసెంబ్లీ మాజీ సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవాం జోగిపేటలో నిర్వహించిన అందోలు నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్‌ను ఓడించటం చేతకాక అలవికాని హామీలి చ్చారని, ఆ హామీలను ఎట్లా అమలు చేయాలో వారికి తెలియటంలేదని విమర్శించారు. అధికా రం చేపట్టగానే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికిన రేవంత్‌రెడ్డి, వందరోజులు దాటుతున్నా ఇంకా ఎందుకు రుణమాఫీ చేయటంలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో రైతులకు కష్టాలు మొదలయ్యా యన్నారు. బూటకపు హామీలతో తెలంగాణ ప్రజా నీకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. ఇకపోతే కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాలకోసం పార్టీని వీడుతున్నారని, అలాంటివారితో పార్టీకి జరిగే నష్టమేమీ లేదని స్పష్టం చేశారు. తమది ఉద్యమ పార్టీ అని, తెలంగాణ కోసం ఉద్యమం చేసిన నిజమైన ఉద్యమకారులు ఇంకా తమ పార్టీలోనే ఉన్నారని, వారే తమ పార్టీ బలమని ఆయన పేర్కొన్నారు. ఇకపోతే జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులిద్దరూకూడా ఇప్పటికే పార్లమెంటు సభ్యులుగా గతంలో ఉన్నప్పటికీ ఈప్రాంత అభివృద్ధికి చేసిందేమీలేదన్నారు. తమ పార్టీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపిస్తే బోధన్, బాన్సువాడ, అందోలుల మీదుగా రైల్వేలైను ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు జహీరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీలో కొనసాగుతున్నానని, తాను ఇక్కడి స్థానికుడినని, తనను గెలిపిస్తే ప్రధానంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనపైన దృష్టి పెట్టడంతోపాటు జహీరాబాద్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టి వంద రోజులుకూడా కాకముందే రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్మెన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, మాజీ డిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు పి.జైపాల్‌రెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కాశీనాథ్, లింగాగౌడ్, ఎంపిపి బాలయ్య, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో కుదిరిన సీట్ల ఒప్పందం..

## ఆర్జేడికి 26, కాంగ్రెస్‌కు 9



**పాట్నా, మార్చి 29:** బీహార్‌లో ప్రతిపక్షాల 'ఇండియా' బ్లాక్ మధ్య లోక్‌సభ ఎన్నికల పోటీకి సంబంధించి సీట్ల పంపిణీ ఒప్పందం కుదిరింది. మొత్తం 40 సీట్లకుగాను పూర్నియా, సాహిబ్ సహా 26 స్థానాల్లో పోటీ చేస్తామని ఆర్జేడీ ప్రకటించింది. కిషన్‌గంజ్, పాట్నా సాహిబ్ సహా తొమ్మిది స్థానాలు కాంగ్రెస్‌కు కేటాయించింది. వామపక్షాలు ఐదు స్థానాల్లో పోటీ చేయనున్నారు. అయితే ఆర్జేడీ ఏకపక్షంగా సీట్లు కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ అసంతృప్తి వ్యక్తం చేసింది. కతిహార్, పూర్నియా సీట్లు తమకు కాలని ఆ పార్టీ డిమాండ్ చేస్తున్నది. కాగా, పర్నాలో కాంగ్రెస్‌నాయకుడు ముకుల్ వాస్నిక్ నివాసంలో జరిగిన 'ఇండియా' బ్లాక్ మీటింగ్‌కు ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ హాజరయ్యారు. బీమార్‌లో సీట్ల షేరింగ్ ఫార్ములాపై చర్చించారు. సీట్ల ఖరారుపై భాగస్వామ్య పార్టీల మధ్య మౌఖికంగా ఒప్పందం కుదిరిందని తేజస్వి యాదవ్ తెలిపారు. అన్ని పార్టీలకు గౌరవనరపదేమైన సీట్లు లభిస్తాయని అన్నారు.

# ఆర్సీబిపై కెకెఆర్ ఈజీ విక్టరీ

## ఏడు వికెట్ల తేడాతో ఆర్సీబి ఓటమి



బెంగళూరు, మార్చి 29: ఐపిఎల్ 2024 టోర్నీలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుపై జరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 183 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బ్యాటర్లు చెలరేగి ఆడారు ఫిల్ సాల్ట్‌తోకలిసి బ్యాటింగ్‌కువచ్చిన ఓపెనర్ సునీల్‌ణారాయణ్ కేవలం 22 బంతుల్లో ఐదుసిక్సర్లు, రెండు ఫోర్లతో 47 పరుగులుచేసి డాగర్ బౌలింగ్‌లో బౌల్డ్ అయి పెవియన్‌కు చేరాడు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన వెంకటేశ్ అయ్యర్ నిలకడగా ఆడుతుండగా 30 పరుగులవద్ద ఫిల్‌సాల్ట్ ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన సారధి శ్రేయస్ అయ్యర్ జతకలవడంతో వెంకటేశ్ అయ్యర్ చెలరేగిపోయాడు. కేవలం 30 బంతుల్లో నాలుగు సిక్స్‌లు మూడు ఫోర్లతో అర్ధసెంచరీచేసుకుని యష్ బౌలిగ్‌లో కోహ్లీకి క్యాచ్ ఇచ్చి క్రీజును వీడాడు. తర్వాత వచ్చిన రింకూసింగ్‌తో కలిసి శ్రేయస్ అయ్యర్‌జట్టును విజయానికి చేరువచేసాడు. 19 బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్లు కోల్పోయి 186 పరుగులుచేసిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ విజయం సాధించింది. ఆర్సీబీ బౌలర్లలో యష్‌దయాల్,మయాంక్ డాగర్, విజయకుమార్ శాంక్ ఒక్కో వికెట్‌తీసారు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 182 పరుగులుచేసింది. విరాట్‌కోహ్లీ 59 బంతుల్లో నాలుగు సిక్స్‌లు, నాలుగు ఫోర్లతో 83 పరుగులతో నాటౌట్‌గా నిలిచినాప్రయోజనం లేదు. కామెరూన్‌గ్రీన్ 33, గ్లెన్ మ్యాక్స్‌వెల్ 28 పరుగులు, దినేశ్‌కార్తీక్ 20 పరుగులు మినహా ఇతరులంతా వెంటవెంటనేఔట్ అయ్యారు. కెకెఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా, ఆండ్రే రస్సెల్ చెరో రెండు వికెట్లు, సునీల్‌నారాయణ్ ఒక వికెట్‌తీసారు.

# పిలిచి పదవులు ఇస్తే కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్తున్నారు

**కాళ్లు పట్టుకున్నా రంజిత్, మహేందర్‌లను మళ్లీ చేర్చుకోం**

**కాలమే అన్నింటికి సమాధానం చెబుతుంది: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



తెలంగాణ భవన్‌లో జరిగిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 29:** చేవెళ్లలో పోటీ చేస్తున్నది కాసాని జ్ఞానేశ్వర్ కాదు కెసిఆర్ అన్నట్లుగా పార్టీ శ్రేణులు నిబద్ధతతో పనిచేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు సూచించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేకే, కడియం వంటి నాయకులు పార్టీని కష్టకాలంలో వదిలిపెట్టి వెళ్తున్నారని... కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్లలో చాలా చోట్ల ప్రచారం చేశామని, తాండూరు అసెంబ్లీ సీటు ఏకపక్షంగా గెలుస్తామనుకున్నాం, ఏం జరిగిందో తెలియదు, కొన్ని చోట్ల ఓడిపోయామన్నారు. ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టడలేడని అంటారు. పట్నం మహేందర్‌రెడ్డి వెన్నుపోటు పొడిచారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత మొదట రంజిత్‌రెడ్డి ఫోన్ చేశారు. చేవెళ్ల అభ్యర్థిగా నన్ను ప్రకటించు... తప్పకుండా గెలుద్దామని చెప్పారు. రంజిత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి నాకంటే ఎక్కువగా కాంగ్రెస్‌ను తిట్టారు. ఆస్కార్ నటుల కంటే బాగా నటించారన్నారు. రంజిత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డిలు పార్టీకి ద్రోహం చేశారని, కెసిఆర్ కూతురు కవిత అరెస్ట్ అయిన రోజే రంజిత్‌రెడ్డి నవ్వుకుంటూ కాంగ్రెస్‌లోకి పోయారని మండిపడ్డారు.

వారి విషయంలో పార్టీ కార్యకర్తలు ఓట్ల రూపంలో పగ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వీరిద్దరు మళ్లీ చేరుతామని కెసిఆర్ కాళ్లు పట్టుకున్నా బిఆర్ఎస్‌లో చేర్చుకోబోమన్నారు. పార్టీ మారిన వారికి ప్రజలే గుణపాఠం చెప్పాలన్నారు. సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారి ప్రజలను మోసం చేస్తు న్నారన్నారు. పార్టీని వీడి వెళ్తున్నవారు రాళ్లు వేసి వెళ్లడం కామన్ అని వాళ్లు చేస్తున్న విమర్శలు వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. నాయకులు పార్టీని వదిలేసి వెళ్లినా పార్టీ కార్యకర్తల కోసం తానే స్వయంగా పని చేస్తానని, మీ వద్దకు వస్తానని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకుంటా అని భరో ఇచ్చారు. కాంగ్రెస్‌కు ఓటు వేసిన వాళ్లు బాధ పడే పరిస్థితి వచ్చిందన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ సభకు కర్ణాటక నుంచి కూడా జనాలను తెప్పిస్తున్నార న్నారు. ఏప్రిల్ 13న చేవెళ్లలో జరిగే కెసిఆర్ సభను విజయవంతం చేద్దామన్నారు. రైతుల నుంచే నిప్పు రగిలిద్దామని, ఉద్యమం ఉధృతం చేద్దామన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 29:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పలువురు బిఆర్ఎస్ నేతలు కలిశారు. శుక్రవారం నివాసంలో బిఆర్ఎస్ నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,ఎలక్షన్‌రెడ్డి కలిశారు. వీరు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసినట్లు తెలిపారు. ఇటీవల పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. మదన్‌రెడ్డి, ఎలక్షన్ రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమైనట్లు సమాచారం. సిఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థులు ఆయన నివాసంలో కలిశారు. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి జీవన్‌రెడ్డి... సిఎం రేవంత్‌తోపాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని కలిశారు. ఆదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణ, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మర్యాద పూర్వకంగా కలిశారు.

## నా తండ్రి ఈ వయస్సులో పార్టీ మారడం ఏమిటి?

**రేవంత్‌రెడ్డి మా కుటుంబాన్ని విభజిస్తున్నారు**

**కెకెపై ఆయన కొడుకు విప్లవ్‌కుమార్ వ్యాఖ్యలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 29:** కే. కేశవరావు పార్టీ మారడంపై ఆయన తనయుడు, బిఆర్ఎస్ నేత విప్లవ్ కుమార్ స్పందించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వయస్సులో ఆయన పార్టీ మారడం ఏంటీ? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తన తండ్రి పార్టీని వీడటం బాధగా ఉందన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఒక సీనియర్ నాయకుడిగా తన తండ్రి కెసిఆర్‌కు అండగా ఉండాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీలో చేరడం సరికాదన్నారు. గతంలో పొన్నాల లక్ష్మయ్య పార్టీ మారినప్పుడు ఈ వయస్సులో పార్టీ మారడం ఏంటీ? అని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు తన తండ్రిని ఎలా తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఇన్నాళ్లు తమ కుటుంబం కలిసి ఉందని, కానీ రేవంత్‌రెడ్డి వచ్చి విభజించాలని చూస్తున్నారని ఆరోపించారు,

# జాతీయ నాయకత్వం కితాబు మనకు గర్వకారణం

**పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం**

**రాష్ట్రంలో మెజారిటీ ఎంపి సీట్లు గెలిపించాలి**

**గాంధీభవన్‌లో సిఇసి సమావేశంలో సిఎం రేవంత్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 29:** పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇప్పటికే నామినేటెడ్ పదవులు ఇచ్చామని, అన్ని అనుబంధ సంఘాల చైర్మన్లకు పదవులు ఇచ్చామని తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన సీఈసీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రీధర్‌బాబు నేతృత్వంలోని మేనిఫెస్టో కమిటీకి సలహాలు ఇవ్వాలని నేతలకు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీలను నియమించి ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎఐసిసి మేనిఫెస్టోలోని పాంచ్ న్యాయ్ గ్యారంటీల ప్రచారాన్ని విస్తృతం చేస్తూ... కేంద్రంలో తెలంగాణకు సంబంధించిన పెండింగ్ పనులను మేనిఫెస్టోలో చేర్చాలన్నారు. దేశంలో తెలంగాణ మోడల్ పాలన బాగుందవని జాతీయ నాయకత్వం కితాబు ఇవ్వడం గర్వకరాణమన్నారు. రాష్ట్రంలో మెజారిటీ సీట్లు గెలిపించాలని, ప్రజల్లో మంచి స్పందన ఉందని నేతలకు వివరించారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, సలహాదారులు, నామినేటెడ్ పోస్టుల్లో పదవులు పొందిన వారిని అభినందిస్తూ తీర్మానం చేశారు. ఏప్రిల్ 6న సాయంత్రం తుక్కుగూడలోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో జనజాతర సభ ఉంటుందన్నారు.

**ప్రజల్లో ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఉంది:భట్టి విక్రమార్క**

డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... వంద రోజుల పాలన పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉందన్నారు. 'ప్రజల్లో ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఉంది. మనం దేశంలోనే మంచి ఫలితాలు అందించాలి. వంద రోజుల పాలన పట్ల ప్రజల్లో ఉన్న స్పందనను ప్రచారంలో వాడుకోవాలి' అని పార్టీ శ్రేణులకు సూచించారు. రైతుబంధు ఇవ్వలేదని ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# ఓరుగల్లులో ఖాళీ అవుతున్న 'కారు'

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. కారు పార్టీ నుండి బడా నేతలు ఒక్కొక్కరుగా పార్టీ మారుతుండటం బిఆర్ఎస్ పార్టీకి బీటలు బారుతున్నాయి. తాజాగా కేశవరావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాజీ ఎంపి మాలోతు కవిత, కడియం కావ్యతో పాటు మరికొందరు గులాభి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ అదిష్టానంతో చర్చలు జరిపి హస్తం పార్టీలోకి చేరబోతున్నారు. ఇటీవలనే వరంగల్ ఎంపి బిఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను ప్రకటించిన కొద్ది రోజుల్లోనే తాను ఎంపి భరిలో నుండి తప్పుకుంటున్నానని కడియం కావ్య గురువారం గులాభి నేత కేసీఆర్‌కు లేఖ రావడం వెనువెంటనే హస్తం నేతలతో చర్చలు జరపడం, ఓరుగల్లు కారు పార్టీలో కలకలం రేపుతుంది. కాగా ఇటీవలనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ డిప్యూటి సీఎం స్టేషన్‌ఘన్‌పూర్ మాజి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కడియం శ్రీహరి కడియం కావ్య కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో మళ్లీ సొంత గూటికి గులాభిలో చేరడానికి తాటికొండ రాజయ్య సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. బిఆర్ఎస్ అదిష్టానం బాబుమోహన్ పేరును, మాజీ ఎమ్మెల్యే బల్క

**కారు దిగిన కడియం, కవిత, కావ్య.. మళ్లీ గులాబి గూటికి తాటికొండ?**

**కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిత్వంపై ఎటూతేల్చని అధిష్టానం**

**బిఆర్ఎస్ నుండి బరిలో తాటికొండ, బాబుమోహన్, బాల్క సుమన్?**

సుమన్, తాటికొండ రాజయ్య పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న ఆశావాహులు డజన్ మందికి పైగా ఉండటం ఎవరిని ప్రకటించాలనే ఆలోచనలో కాంగ్రెస్ అదిష్టానం మల్ల గుల్లాలు పడుతుంది. ఈ నెల 27నే మూడో జాబితాలో మొత్తం సీట్లు ప్రకటిస్తామనే చెప్పిన అదిష్టానం హస్తినలో తీవ్ర కసరత్తు చేస్తూ మళ్లీ ఈ నెల 31కి వాయిదా వేయడంతో ఆశావాహుల్లో ఉత్కంఠత నెలకొంది. ఇప్పటికే కమలం పార్టీ నుండి వరంగల్ ఎంపి అభ్యర్థిగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతుండటం అన్ని పార్టీల శ్రేణులలో ఉత్కంఠ రేపుతున్నది.

## సినిమా థియేటర్లపై రైడ్ చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 29:** పెద్ద సినిమాలు... థియేటర్ల దోపిడీపై రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సినిమా టిక్కెట్ల ధర పెంచడం సరి కాదని పేర్కొన్నారు. సినిమా హాల్‌లో స్నాక్స్ రేట్లు పెంచి ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. థియేటర్లపై రైడ్ చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. థియేటర్లకు వెళ్లి టికెట్... స్నాక్స్ కొన్ని బిల్లులు తెమ్మని చెప్పామని అన్నారు. ఆ బిల్లులు రాగానే వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని అన్నారు. బడ్జెట్ పెంచుకుని సినిమాలు తీసి... రేట్లు పెంచండీ అంటే ఎలా? అని ప్రశ్నించారు. చిన్న సినిమాలు తీసిన వారికి కనీసం థియేటర్లు దొరకడం లేదని అన్నారు. పెద్ది సనిమాలు... థియేటర్ల దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.

# అంపైర్ల జాబితాలో నితిన్ స్థానం పదిలం

## ప్యానల్‌ను ప్రకటించిన ఐసిసి



**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** భారత్ అంపైర్ నితిన్ మీనన్ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఎలైట్ అంపైర్ల ప్యానెల్‌లో వరుసగా ఐదో ఏడాది తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఇండోర్‌కు చెందిన నితిన్ తొలిసారి 2020లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఎలైట్ అంపైర్ల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. గత నాలుగేళ్లుగా ఐసీసీ ఆయన సేవలను గుర్తించి ఎలైట్ ప్యానెల్‌లో కొనసాగిస్తూ వచ్చింది. తాజాగా ఈ ఏడాది కూడా మరోసారి పొడిగింపు లభించింది. ఓవరాల్‌గా అత్యున్నత అంపైర్ల ప్యానెల్‌కు ఎంపికైన మూడో భారత అంపైర్ మీనన్ కావడం విశేషం గతంలో ఎస్ రవి, మాజీ స్పిన్నర్ ఎస్ వెంకటరాఘవన్‌లు ఎలైట్ క్లబ్‌లో ఉండేవారు. రవి 33 టెస్టు మ్యాచ్‌లకు ఫీల్డ్ అంపైర్‌గా సేవలందించగా, వెంకటరాఘవన్ ఏకంగా 73 టెస్టులకు అన్ని ఫార్మాట్లలో 125 మ్యాచ్‌అకు అంపైరింగ్ బాధ్యతలు నిర్వర్తించారు.

ప్రస్తుతం 12 మంది సభ్యులు గల ఈ ఎలైట్ క్లబ్‌లో భారత్ నుండి 40 ఏళ్ల నితిన్ మీనన్ ఒక్కడే ఉన్నాడు. కేవలం నాలుగేళ్ల కాలంలోనే ఆయన 122 అంతర్జాతీయ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేశాడు. ఇక ఈ ఏడాది బంగ్లాదేశ్‌కు చెందిన షర్ఫుద్దౌలా షాహిద్‌కు కొత్తగా ఎలైట్ అంపైర్ల జాబితాలో చోటు దక్కింది. బంగ్లా తరపున ఈ అర్హత సాధించిన తొలి అంపైర్‌గా ఆయన గుర్తింపు పొందారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఎలైట్ మ్యాఛ్ రిఫరీల జాబితా నుండి సీనియర్ రిఫరీ క్రిస్ బ్రాడ్‌ను తొలగించారు.

2003 నుండి సుదీర్ఘకాలం కొనసాగిన ఆయన 123 టెస్టులు, 361 వన్డేలు, 135 టీ 20లు, 15 మహిళల టీ 20లకు రిఫరీగా బాధ్యతలు నిర్వర్తించారు. పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా ఆయన్ను తప్పించామని, ఇతరత్రా కారణాల్లేవని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది.

## అమెరికా క్రికెట్ జట్టులో హైదరాబాదీ శాన్వి



**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** అమెరికా మహిళల జాతీయ క్రికెట్ జట్టులో హైదరాబాద్ మూలాలు ఉన్న ఇమ్మడి శాన్వికి చోటు దక్కింది. యూఏఈలో త్వరలో జరుగనున్న వరల్డ్‌కప్ క్వాలిఫయరన్సలో పోటీపడే అమెరికా తరపున శాన్వి ప్రాతినిధ్యం వహిస్తోంది. 15 ఏండ్ల శాన్వి 2020లో శాన్‌రామన్ యూత్ క్రికెట్ అసోసియేషన్ కాలిఫోర్నియా తరపున క్రికెట్‌లో ఆరంగేట్రం చేసింది. అండరన-13 ఆరంగేట్రంలోనే 9 వికెట్లు తీసి తన సత్తా ఏంటో చూపించింది. ఇటీవల జరిగిన శాన్‌డియాగో టీ 20 టోర్నీలో 10 వికెట్లు పడగొట్టి జాతీయ జట్టుకు ఎంపికైంది. హైదరాబాద్‌కు చెందిన కోచ్ జగదీశ్‌రెడ్డి శిక్షణలో శాన్వి మరింత రాటు తేలింది. 1997లో కాలిఫోర్నియాలో స్థిరపడ్డ తండ్రి రమేశ్ ప్రస్తుతం సిస్కో సిస్టమ్స్‌లో ఉద్యోగం చేస్తున్నారు.

# ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్‌కు మరో షాక్!



**దూరం కానున్న స్టార్ బ్యాటర్ సూర్యకుమార్**

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియరల్ లీగ్ (ఐపీఎల్)-2024లో ముంబాయి ఇండియన్స్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ప్రస్తుత ఐపీఎల్‌లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిని చవి చూసిన ముంబాయి ఇండియన్స్ జట్టుకు తాజాగా మరో అనూహ పరిణామం చోటు చేసుకుంది. ఆ జట్టు స్టార్ బ్యాటరన సూర్యకుమార్ యాదవ్ మరికొన్ని మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. గాయం కారణంగా ఆటకు దూరమైన స్కై, గత కొంతకాలంగా బెంగుళూరులోని ఎన్‌సిఏలో ఉంటూ చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటూ క్రమంగా కోలుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో సూర్య ఏప్రిల్ 1న రాజస్థాన్‌తో జరగనున్న మ్యాచ్ లోపు అందుబాటులోకి వస్తాడని తొలుత ముంబాయి ఇండియన్స్ యాజమాన్యం, జట్టు సభ్యులు భావించారు. కానీ సూర్య ఇంకొన్ని మ్యాచ్‌లకు కూడా దూరం కానున్నట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అధికారి తెలపడంతో ఆ జట్టుకు మరో షాక్ తగిలినట్లయింది. సూర్య ట్రీట్మెంట్‌లో ప్రగతి ఉందని, అతడు అనుకున్న దానికంటే వేగంగా కోలుకుంటున్నాడని, కానీ ప్రస్తుతానికి మరికొనిన మ్యాచ్లకు మాత్రం దూరం కాక తప్పని సరి అని ఆయన పేర్కొన్నాడు. కాగా మరోవైపు జూన్‌లో జరగనున్న టీ 20 వరల్డ్ కప్ కోసం స్టారన బ్యాటర్ల ఫిట్‌నెస గురించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటోంది. అందులో భాగంగానే సూర్యను ఇప్పుడు మరికొన్ని రోజులు ఎన్‌సిఏలో చికిత్స, విశ్రాంతి నిమిత్తం ఉంచాలని నిర్ణయించినట్లు తెలియవచ్చింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబాయి ఇండియన్స్ చివరోలన కాస్త తడపడింది. 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 246 పరుగులు చేసింది. హైదరాబాద్ ప్లేయర్ తిలక్‌వర్మ 34 బంతుల్లో రెండు ఫోర్లు, ఆరు సిక్సర్లతో 64 పరుగులు, టీమ్ డేవిడ్ 22 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లుతో 42 పరుగులతో నాటౌట్‌గాను, ఇషాన్ కిషన్ 13 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 34 పరుగులు చేసి పోరాడినప్పటికీ ఫలితం దక్క లేదు. దీనికి తగినట్లుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్‌లో ఉనద్కత్ 2, కమిన్స్ 2, షాబాజ్ అహ్మద్ 1 వికెట్లు తీశారు. కాగా ముంబాయి తుది జట్టులో ఇషాన్ కిషన్, రోహిత్ శర్మ, నమన్ ధీర్, తలిక్ వర్మ, పీయూష్ చావ్లా, హార్ధిక్ పాండ్య (కెప్టెన్), టిమ్ డేవిడ్, కోయెట్టి, షామ్స్ ములానీ, జస్ప్రిత్ బుమ్రా, క్వెనా మఫాకా ఉన్నారు.

# టీమిండియా ప్లేయర్ హనుమకు షోకాజ్ నోటీస్



**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** టీమిండియా టెస్టు క్రికెటర్ హనుమ విహారికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) షోకాజ్ నోటీసు జారీ చేసింది. తనను అనాలోచితంగా కెప్టెన్సీ నుండి తొలగించారని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పాలకమండలిపై ఇటీవల విహారి ఆరోపణలు చేశారు. దీనిపై స్పందించిన ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ షోకాజ్ నోటీసు ఇచ్చింది. అయితే ఈ నోటీసుపై విహారి ఇంకా స్పందించ లేదు. దీనిపై అపెక్స్ కౌన్సిల్ సభ్యులొకరు మాట్లాడుతూ అతని సమాధానం కోసం వేచి చూస్తున్నామన్నారు.

అతను అటువంటి వ్యాఖ్యలు ఎందుకు చేశాడో తెలుసుకోవాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. దానిపై మాతో చర్చిం లేదని, కనీసం ఇప్పుడైనా వివరణ ఇస్తాడేమో చూడాలన్నారు. డొమెస్టిక్ క్రికెట్‌లో ఆంధ్ర టీమ్ ఎదగడానికి విహారి చాలా దోహదపడ్డాడని, అందుకే అతనికి విలువ ఇస్తున్నామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ స్పష్టం చేసింది.

కాగా గత రంజీ సీజన్‌లో ఆంధ్ర తొలి మ్యాచ్ తర్వాత విహారిని కెప్టెన్‌గా తొలగిస్తూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. గత నెల 26వ తేదీన మధ్యప్రదేశ్‌తో క్వార్టర్స్‌లో ఆంధ్ర ఓటమి అనంతరం రాజకీయ నాయకుల జోక్యంతో తనను జట్టు కెప్టెన్‌గా తప్పించారని, మరోసారి ఆంధ్ర తరపున ఆడనని విహారి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశాడు. జట్టులో 17వ ఆటగాడి (నకెఎన్ పృధ్వీరాజ్)పై అరవడంతో, రాజకీయ నాయకుడైన అతని తండ్రి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌పై ఒత్తిడి తెచ్చి తనపై వేటు వేయించాడని విహారి ఆరోపించాడు. తనకు మద్దతుగా జట్టు ఆటగాళ్ల సంతకాలు చేసిన లేఖను పోస్టు చేశాడు. తన పట్ల అన్యాయంగా వ్యవహరించారని, రాబోయే దేశవాళీ సీజన్‌లో ఇతర రాష్ట్ర జట్టుకు ఆడేందుకు నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) అడిగినట్లు విహారి ఈ సందర్భంగా తెలిపారు.

# ఇండస్ట్రీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే 'లెజెండ్'

## బ్లాక్‌బస్టర్ 10 ఇయర్స్ సెలబ్రేషన్స్‌లో బాలకృష్ణ

నటసింహ నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలిసి మూడు బ్లాక్‌బస్టర్స్ అందించారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్, వారాహి చలనచిత్రం బ్యానర్లపై రామ్ ఆచంట, గోపీ చంద్ ఆచంట, అనిల్ సుంకర, సాయి కొర్రపాటి నిర్మించి లెజెండ్ .. వారి సెకండ్ కొలాబరేషన్‌లో 2014 మార్చి 28న విడుదలై ఆల్‌టైం బ్లాక్‌బస్టర్‌గా నిలిచి 10 సంవత్సరాలు పూర్తిచేసుకుంది. లెజెండ్ 10 ఇయర్స్ పురస్కరించుకుని మేకర్స్ మార్చి 30న రీరిలీజ్ చేస్తున్నారు. ఈనేపథ్యంలో యూనిట్ లెజెండ్ బ్లాక్‌బస్టర్ 10 ఇయర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించింది.. బాలకృష్ణ మాట్లాడుతూ, నాకు ధన్యమైన జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెల్లోన్ల ఆయన ప్రతిరూపంగా



నిలిపిన దైవాంశ సంభూతుడు నా గురువు,దైవం నా కన్నతండ్రికి పాదాభివందనం అని అన్నారు. ఈ వేడుక సినిమా విడుదలకు ముందు జరుపుకునేలా పండగలాంటి అనుభూతిఇస్తుందన్నారు. మళ్లీ వందరోజులు జరుపుకుందామని అన్నారు. నిర్మాతలకు శుభాకాంక్షలు అని తెలిపారు. మంచి ఉద్దేశ్యంతో సినిమాలు తీస్తే తెలుగు ప్రేక్షకులు ఎంతో గొప్పగా ఆదరిస్తారని అన్నారు. సినిమా రికార్డులు నాకు కొత్త కాదని, రికార్డులు సృష్టించాలన్నా, నేనే,, వాటిని తిరగరాయాలన్నా నేనే.. నా దర్శకుడు, కథ ఎంపిక, తోటి నటులు, సాంకేతిక నిపుణులు మీద నాకు గట్టినమ్మకం అని అన్నారు. సమరసింహారెడ్డి చిత్రం 30 కేంద్రాల్లో సిల్వర్ జూబ్లీ చేసుకుని దేశంలో కొత్త రికార్డులు సృష్టించిందన్నారు. 105 కేంద్రాల్లో వందరోజులు ఆడిన సినిమా నరసింహనాయుడు అని అన్నారు. 400 రోజులు నాలుగు ఆటలతో రెండుకేంద్రాల్లో ఆడి ఇండస్ట్రీలో ఆల్‌టైం రికార్డుగా నిలిచినచిత్రం లెజెండ్ అని అన్నారు. సినిమా అంటే వినోదమే కాదు.. ఒక బాధ్యత అని, నా ప్రతిసినిమాలో ఆ బాధ్యత తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ, లెజెండ్‌ను ఇంత పెద్ద హిట్ చేసినప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. హీరోయిన్ సోనాల్‌చౌహాన్ మాట్లాడుతూ, ఇది చాలా ప్రత్యేకమైందని అన్నారు.. లెజెండ్ పదేళ్ల వేడుకు జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. నా కెరీర్‌లో ఈమూవీ చాలా ముఖ్యమైందని, బాలయ్యగారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపింది.


## మెగాస్టార్‌చే 'ప్రతినిధి 2' టీజర్ రిలీజ్

హీరో నారా రోహిత్ కమ్ బ్యాక్ చిత్రం ప్రతినిధి 2.. ప్రముఖ జర్నలిస్టు మూరినత దేవగుప్తాపు దర్శకత్వం వహించిన ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. వానరా ఎంటర్‌టైన్‌మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు... ప్రతినిది సిరీస్ నుంచి రెండో ఫ్రాంచైజీ అయిన ప్రతినిధి 2



టీజర్‌నుమెగాస్టార్ చిరంజీవి శుక్రవారం ఆవిష్కరించారు.. టీజర్ చక్కటి సంభాషణలతో ఆకట్టుకుంది.. నారా రోహిత్ న్యూస్ రిపోర్టర్ పాత్రలో ఒదిగిపోయారు. తన ఇంటెన్స్ నటనతో పాత్రకు బలాన్ని తీసుకొచ్చారు. మూర్తి తన రైటింగ్, టేకింగ్‌తో ఆకట్టుకున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది ఏప్రిల్‌లో థియేటర్లలో విడుదల కాబోతోంది.

## విశ్వక్‌సేన్ చిత్రానికి 'మెకానిక్ రాకీ' టైటిల్ ఫిక్స్



గామి సక్సెస్‌తో దూసుకుపోతున్న యంగ్ హీరో విశ్వక్‌సేన్ శుక్రవారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మైల్‌స్టోర్ వివిఎస్ 10 మూవీ మేకర్స్ టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కొత్త దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై భారీఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ సరసన మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటి స్తోంది. ఈచిత్రానికి మెకానిక్ రాకీ.. అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్‌ను క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. పోస్టర్‌లోరాకీగా విశ్వక్ ఇమేజ్‌ను గమనిం చవచ్చు... ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ మాస్‌ను పవర్‌ఫుల్ అవ తార్‌లోప్రజెంట్ చేశారు. కామెడీ, యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందిస్తున్న ఈచిత్రంలో ప్రముఖ సాంకే తిక నిపుణులు పనిచేస్తు న్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.





## అడివి శేష్ మూవీ కోసం షూటింగ్‌లో జాయిన్...

అడివి శేష్ జి2 చిత్రంలో బనితా సందు హీరోయిన్‌గా కన్పించనుంది.. ఈచిత్రం అద్భుతమైన యాక్షన్‌గా ఉంటుంది.. ఇది బితాకు మొదటి పాన్‌ఇండియాచిత్రం.. ఇంతకుముందు అక్టోబర్,సర్దార్ ఉదం, తమిళ చిత్రం ఆదిత్య వర్మ వంటి చిత్రాల్లో నటించింది. గుజరాత్‌లో భుజ్‌లో జరుగుతున్న జి2 షూటింగ్‌లో బనితా సందు శుక్రవారం జాయిన్ అయ్యింది. ఈ



షెడ్యూల్‌లోఅడివి శేష్, బనితపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు.. తెరపై వీరిద్దరి కెమిస్ట్రీని పంచబోతున్నారు. ప్రేక్షకులకు మరపురాని అనుభూతిని అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నారు. బనిత మాట్లాడుతూ, జి2లోభాగం కావటం ఆనందంగా ఉందన్నారు.. తన పాత్ర ఇంతకు ముందు చేయని విధంగా చాలా కొత్తగాఉంటుందన్నారు. కాగా 2018లో వచ్చిన గూఢచారి చిత్రానికి హై ఆక్టేన్‌యాక్షన్ సీక్వెల్‌గా ఆరేళ్ల తర్వాత మళ్లీ సెల్యులాయిడ్‌లోకి వస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్‌ఆర్ట్స్, ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినయ్‌కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్నారు.

## 'డియర్' రిలీజ్ డేట్



జివి ప్రకాష్,ఐశ్వర్యరాజేష్ జంటగానటిస్తున్న చిత్రం డియర్... ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నట్‌మెగ్ ప్రొడక్షన్స్ ప్రై.లికుచెందిన వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి , జి,పృధ్వీరాజ్ నిర్మించారు.. తెలుగు, తమిల భాషల్లో ఈసినిమా విడుదలకు ఒక్కరోజు గ్యాప్ ఉంటుంది.. తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న , తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న విడుదల కానుంది.. ఈసినిమా ఆంధ్రా థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలుచేయగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొం తం చేసుకుంది.. ఈచిత్రం తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తు న్నారు. త్వరలో తెలుగు పాటలను విడుదల చేయనున్నారు. కాళి వెంకటన, ఇళవరసు,రోహిణి నటిస్తున్నారు.

## మేడమ్ టుస్సాడ్స్‌లో అల్లు అర్జున్ వాక్స్ స్టాట్యూ

దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్‌లోని బ్లూ వాటర్స్ దగ్గర ఉన్న మేడమ్ టుస్సాడ్స్.. ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెదిన వారి మైనపు విగ్రహాలను షోకేస్ చేసి మూజియం.. వారు ఇపుడు మన తెలుగు స్టైలిష్‌స్టార్‌గా మొదలై ప్రపంచ వ్యాప్తంగా ఐకాన్‌స్టార్‌గా పేరుతెచ్చుకునన అల్లు అర్జున్ వాక్స్ స్టాట్యూ మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో పెట్టారు. మీడియాతోపాటు చాలా మంది బన్నీ వాక్స్ స్టాట్యూని చూడటానికి వచ్చారు. తన నటనతో, డాన్స్‌తో ఆరుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు గెలుచుకుని, భారతదేశంలోనే ప్రఖ్యాత ఫిలిం అవార్డు అయిన నేషనల్ అవార్డును సాధించి, ఇపుడు ఐకాన్ స్టార్ వాక్స్ స్టాట్యూరూపంలో చిరస్థాయిగా నిలిచిపోయి.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. ఈ వాక్స్ స్టాట్యూ పర్ఫెక్ట్‌గా రావటం కోసం 200 రకాల కొలతలును అల్లు అర్జున్ నుంచి తను చేసే డాన్స్ మూవ్స్ నుంచి సేకరించటం జరిగిందని మేడమ్స్ టుస్సాడ్స్ దుబాయ్ జనరల్ మేనేజర్ సనజ్ కోస్లడ్ తెలిపారు.



ఇప్పటివరకు సౌత్‌ఇండియా నుంచి ఏ ఒక్క యాక్టర్ వాక్స్ స్టాట్యూ కూడ దుబాయ్‌లో పెట్టలేదని అల్లు అర్జున్ ఏ మొట్టమొదటి



సౌత్‌ఇండియన్ యాక్టర్ అని అన్నారు. కాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ, తన వాక్స్ స్టాట్యూని తాను చూసుకుని, నిజంగా తనని తాను అద్దంలో చూసుకుంటున్నట్టు ఉంది అని చాలా రియలిస్టిక్‌గాచేశారు..అంటూ ప్రశంసించారు.

## 'టిల్లు స్క్వేర్'కు ప్రేక్షకులు జేజేలు: యూనిట్

2022లో విడుదలై ఘన విజయం సాధించిన డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన టిల్లు స్క్వేర్ శుక్రవారం విడుదల బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగ్డ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటంచారు.. మలిక్‌రామ్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ,సాయిసౌజన్య నిర్మించారు. తాజాగా ఈచిత్రం యూనిట్ తమ సంతోషాన్ని



వ్యక్తం చేసింది.. సిద్దు జొన్నలగడ్డమాట్లాడుతూ, తనను నమ్మి ఇలాంటి కథను నమ్మి మంచి బడ్జెట్‌తోఈచిత్రాన్ని నిర్మించిన నాగవంశీ, చినబాబు గార్లకు థాంక్స్ అన్నారు. అదేవిధంగా త్రివిక్రమ్‌గారికి కూడా ధన్యవాదాలు అన్నారు.. థియేటర్లలో మంచి స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు కారణమైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు. నాగవంశీమాట్లాడుతూ, ఈసినిమా వంద కోట్ల గ్రాస్ వసూలుచేస్తుందనే నమ్మకం ఉందన్నారు. సినిమాకు మంచి టాక్ వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, దర్శకుడు మల్లిక్‌రామ్, కళ్యాణ్ శంకర్, రవి అందోనీ, ప్రణీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'శ్రీరంగనీతులు' ట్రైలర్ రిలీజ్

సుహాస్, కార్తీక్ రత్నం , రుహాని శర్మ, విరాజ్‌అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం శ్రీరంగనీతులు. ప్రవీణ్‌కుమార్ విఎస్ఎస్ దర్శకుడు.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈచిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 11న ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు, నిర్మాత ధీరజ్ మొగిలినేని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా ఈచిత్రం ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో అజయ్ అరపాడ, శశాంక్, వెంకటేశ్వరరావు బల్మూరి, రుహానీశర్మ, ప్రవీణ్‌కుమార్, విరాజ్‌అశ్విన్, కార్తీక్ రత్నం, సుహాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఏప్రిల్



11న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందని తెలిపారు. దర్శకుడు అన్ని విభాగాలను దగ్గరుంచి చూసుకున్నారని, మంచి అవుట్‌పుట్ వచ్చిందని, అందరికీ నచ్చేలా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకఉడు అజయ్ అరపాడ, దర్శకుడు ప్రవీణ్ కుమార్, కార్తీక్ రత్నం తదితరులు మాట్లాడారు.

# బరువు తగ్గించే నల్లబియ్యం

దక్షిణాది రాష్ట్రాలకే కాదు.. ప్రపంచంలోనే సగం మంది జనాభాకు బియ్యమే ప్రధాన ఆహారం. అయితే, ఇందులో లావు బియ్యం, సన్నబియ్యం, బాస్మతి రైస్, ఇడ్లీ బియ్యం, దంపుడుబియ్యం అంటూ ఎన్నో రకాల మార్కెట్లో ఉన్నాయి. వీటన్నింటినీ పక్కకు నెట్టి ఈ మధ్య ఆరోగ్యానికి మంచివంటూ నల్లబియ్యం వాడకం కూడా పెరిగింది. మరి ఇంతకీ దీని ప్రయోజనాలేంటో తెలుసుకుందాం ..

✦ సాధారణ బియ్యంతో పోల్చితే.. నల్లబియ్యంలో పోషకాలు ఎకువంటున్నాయి అనేక అధ్యయనాలు. పీచు, కీలక విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండటంతో మధుమేహులు, బిపి ఉన్న వారూ వీటిని తినొచ్చు. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని అదుపు చేస్తాయి. అంథోసైనిన్లు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

✦ బ్లాక్ రైస్‌లో శక్తివంతమైన కెరోటినాయిడ్లు ఉంటాయి. ల్యూటిన్, జియాజాంథిన్ వంటివి అతినీలలోహిత కిరణాలు, కృతిమ వెలుగులు కంటికి హాని చేయకుండా కాపాడతాయి.

✦ ఈ బియ్యంలోని ప్రొటీన్లు, పీచూ, వల్ల అతిగా తినే అలవాటు అదుపులో ఉంటుంది. ఫలితంగా బరువూ తగ్గొచ్చట. నల్లబియ్యంలో యాంటీ ఆక్సిడెంట్లూ, పుష్కలంగా ఉండి.. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌నూ,



కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలనూ తగ్గిస్తాయి. తద్వారా గుండె సంబంధిత వ్యాధుల ముప్పునీ సమర్థంగా ఎదుర్కోవచ్చు. □

# స్వయంగా సేంద్రియ వ్యవసాయం చేస్తూ..

వ్యవసాయం బాగుండాలంటే రసాయన ఎరువులు, పురుగుల మందులు ఎక్కువగా వాడాలి' అనే నమ్మకం బలంగా పాతుకుపోయిన గ్రామంలో సేంద్రియ వవ్యసాయం గురించి ప్రచారం చేస్తే ఎలా ఉంటుంది? పెద్దగా స్పందన కనిపించదు. అంగిసింగి అనే ఊళ్లో కూడా అచ్చం అలాగే జరిగింది. అయితే కృషిమిత్ర గీత వల్ల ఆ ఊరు మారింది. పచ్చనాకు పచ్చటి తోవలో నడుస్తోంది.

పెళ్లయిన తరువాత అంగిసింగి (నయాగఢ్ జిల్లా-ఒడిశా) అనే ఊళ్లోని అత్తగారింట్లోకి అడుగు పెట్టింది గీతారాణి సత్పతి. అంగిసింగి అనేది వ్యవసాయ ఆధారిత గ్రామం. అయితే రైతులు మాత్రం ఎన్ని రసాయన ఎరువులు వాడితే వ్యవసాయానికి అంత మంచిది అనే ధోరణిలో ఉండేవారు. రైతులు పోటీపడి రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడడం వల్ల గ్రామంలో ఆస్తమా బాధితుల సంఖ్య ఎక్కువగా ఉండేది. గీత పిల్లలు కూడా ఆస్తమా బారిన పడ్డారు. ఈ నేపథ్యంలోనే గీత కృషిమిత్రల గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది.

గ్రామాలలో పర్యావరణహిత వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కలిగించే స్వయం సహాయక బృందం సభ్యులను 'కృషిమిత్ర'గా మారింది. తక్కువ ఖర్చుతో పర్యావరణ హిత వ్యవసాయం చేయవచ్చు అనే నినాదంతో రైతుల దగ్గరకు వెళ్లింది గీత. రసాయన ఎరువులు అధికంగా వాడడం వల్ల కలుగుతున్న నష్టాల గురించి వారికి వివరించింది. ప్రచారంతోపాటే తాను స్వయంగా సేంద్రియ వ్యవసాయం చేయడం మొదలుపెట్టింది. రైతుల భార్యలను పొలానికి తీసుకువెళ్లి తాను ఆచారిస్తున్న పద్ధతులను పరిచయం చేసేది. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించేది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కాన్సెప్ట్‌తో గీత చేసిన సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకునేవారు. ఒకప్పుడు సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేసే కృషిమిత్ర నేను ఒక్కరినే. నేను చేస్తున్న వ్యవసాయాన్ని గమనించిన తరువాత ఇప్పుడు చాలామంది మహిళలు కృషిమిత్రగా మారారు అంటుంది గీత. ఒకవైపు ఇంటిపనులు, పిల్లల పనులు చేసుకుంటూనే మరోవైపు రైతుల పొలాల





దగ్గరికి వెళ్లి వారికి అవసరమైన సలహాలు ఇస్తుంటుంది గీత. మొబైల్ ఫోన్ ద్వారా విజువల్స్, సమాచారాన్ని చేరవేస్తుంటుంది. గీత దినచర్య వేకువ జామునే మొదలవుతుంది. ఆగిపోయిన చదువును దూరవిద్య ద్వారా తిరిగి కొనసాగించాలని నిర్ణయించుకుంది గీత. ఒకప్పుడు ఆమెను నిరుత్సాహపరిచిన భర్త, గీత మాటల వల్ల గ్రామ వ్యవసాయ పద్ధతుల్లో వస్తున్న మార్పులు, రైతులు చూపిస్తున్న గౌరవం చూశాక భార్యకు వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్నాడు.

**మా ఊరు ....** ఒకప్పుడు ఇంటికి మాత్రమే పరిమితమైన నేను కృషిమిత్ర స్వయం సహాయక బృందంలో చేరడం వల్ల వ్యవసాయం, పర్యావరణానికి సంబంధించిన ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. నాకు తెలిసిన విషయాలను చుట్టుపక్కల వారితో పంచుకుంటున్నాను. ఆమె, ఆశయాలనూ ఎప్పుడూ వదులుకోవద్దు. కాస్త ఆలస్యం అయినా ఫలితం తప్పకుండా వస్తుంది అని చెప్పడానికే మా ఊరే నిదర్శనం. గీతారాణి సత్పత్తి, కృషిమిత్ర. □

# వేసవిలో నీలిపచ్చని అందాలు !





ఎండలేమో మండిపోతున్నాయి. వేడుకలేమో ఆహ్వానిస్తున్నాయి. కాస్త మనల్ని ఇబ్బంది పెట్టే వ్యవహారమే! అలాగని సరదాల్ని పక్కన పెట్టేస్తాం కానీ. అలాంటప్పుడు తేలికగా మేనిని చుట్టేస్తూ.. చూపరులను కట్టేసే వాటికే కదా మన ఓటు! అందుకే నెట్ చీరల సందడి మొదలైంది. జింకల్లా చకచకా పరుగెత్తే అమ్మాయిలకు ఇవి తెగ నచ్చేస్తున్నాయి. వీటిల్లోనూ అన్ని రంగులూ కాదండోయ్.. పచ్చకే ప్రాధాన్యమిస్తున్నారు. వాటిల్లోనూ కలబంద, సీ గ్రీన్, ఆలివ్, లెమన్ గ్రీన్, టర్కోయిజ్.. అంటూ లేత, పేస్టల్ గ్రీన్ రకాలనే ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఎవైతనే తాజా లుక్‌ని ఇస్తాయన్న నమ్మకం మరి. ఇవన్నీ అలాంటి రకాలే! కట్‌దానా, రేషమ్, చికన్‌కారీ, ప్యాచ్ బోర్డర్ వర్క్, మగ్గం, జరీ, కార్డ్ వర్క్, సీక్విన్స్, కట్‌బీడ్స్, స్టోన్ ముత్యాలను జోడించుకొని భలే అందంగా ఉన్నాయి కదా! కాటన్, సింథటిక్ బ్లెండెడ్ నెట్ చీరలను ఎంచుకుంటే సరి. తేలికగా ఉంటాయి. ఊపిరి పీల్చుకోవడానికీ హాయి.. పెద్దగా నగల అవసరమూ ఉండదు. ఇంతకంటే ఈ కాలంలో ఈ తరం అమ్మాయిలు కోరుకునేది ఏముంటుంది చెప్పండి? అందుకే నచ్చిన వర్క్, కాస్త పెద్ద జుంకీలు..అంతే! వేడుకలకు సిద్ధం అనేస్తున్నారు. మీరూ ఇలాంటి వాటి కోసమే చూస్తున్నారా? ఇంకేం వసంతం విరిసినట్లున్న పేస్టల్ గ్రీన్ నెట్ చీరల కోసం వెతికేయండి మరి!









# మేలు చేసే మల్బరీ..

వేసవిలో విరివిగా దొరకే పండ్లలో మల్బరీ ఒకటి. వీటినే బింతపండ్లు అని కూడా పిలుస్తారు. ఈ మధ్య కాలంలో వీటికి గిరాకీ పెరగటం, రైతులకు లాభదాయకంగా ఉండటం వల్ల ఎక్కువ సాగు చేస్తున్నారు. వీటిని డ్రైఫ్రూట్‌లాగా కూడా ఉపయోగిస్తారు. ఎండిన 100 గ్రాముల బెర్రీస్‌లో 362 కెలొరీలు ఉంటాయి. ఇందులో ఉండే ఫైబర్, పెక్టిన్ జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాని వృద్ధి చేస్తుంది. పేగుల్లో ఇమ్యునిటీ తగ్గటానికి కారణం ఫైబర్ తక్కువగా ఉండే ఆహారం తీసుకోవటమేనని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ సి,కె ఉండటం మూలంగా మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో ఉండే బ్యాక్టీరియాని నిర్మూలించడానికి కూడా మల్బరీస్ చక్కగా దోహదపడతాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయులను సమన్వయం చేస్తాయి. కాబట్టి మధుమేహం



ఉన్నవారూ తీసుకోవచ్చు. ఇతర దేశాల్లో మధుమేహానికి తయారు చేసే ఔషదాల్లో కూడా దీన్ని ఉపయోగిస్తారట. చార్మినార్ దగ్గర దొరికే వంటకాల్లో మల్బరీ క్రీం కూడా ఒకటి. దీన్ని మల్బరీలు, పాల మీగడ, పంచదారతో చేస్తారు. చార్మినార్ చూసేందుకు వచ్చిన పర్యటకులు దీని రుచి అమోఘంగా ఉంటుందని చెప్తుంటారు

□

# పిల్లల్లో దురలవాట్లు -5

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**టేబుల్ మ్యానర్స్ సరిగా లేకపోవడం :** సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం : నోట్లో పెట్టుకొని మాట్లాడడం టి.వి. సెల్ చూస్తూ తినడం, అన్నం చిందరవందరగా పడేయడం, ఒక చోట కూర్చొని తినక తిరగాడడం, నోరు పెద్దగా తెరచి ఆహారాన్ని పెట్టుకోవడం వంటి చెడు ఆహారపు అలవాట్లు కుటుంబ పరిస్థితులు, ఒంటరి తనం, నొప్పి, భయం, కోపం, విచారం, బాధ, కేర్ లేకపోవడం వల్ల జరుగుతుంది. ఓపిగ్గా ఆహారన్నిఎలా నమిలి తినాలో తల్లిదండ్రులు నేర్పించాలి.

**సల్ఫర్ :** అన్నం తినకుండా ప్రశ్నలతో వేధిస్తూ ఉంటారు. వీళ్లు తరచూ తాగుతుంటారు. కూర్చీలో జీర్లబడికూర్చుంటారు. అసంతృప్తి, కోపం, చికాకు, మొండితనం ఎక్కువగా ఉన్న వారికిది మంచి మందు.

**సినా :** ఎప్పుడు ఏదో ఒకటి క్రొత్తది కావాలి. ఇచ్చినా కొంత సేపటికి విసిరి కొడతారు. తర్వాత మళ్ళీ ఆహారం కావాలని ఏడ్చే పిల్లలు, దొంగ ఆకలి, తిన్నా జీర్ణం కాదు. తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన వారు అనాథ పిల్లలు ఏవరైనా చిన్న మాటన్నా భరించలేకేడుస్తారు.

**సైలీషియా :..** వయస్సు తగినట్లు ఎంత తిన్నా ఒళ్ళు చేయని మెతక పిల్లలు, తినకపోతే తలనొప్పి, నిద్ర పట్టదు. వేడి పదార్థాలు తిండే విరేచనాలు, తినేటప్పుడు, రాసేటప్పుడు తప్పులు చేస్తుంటారు.

**కేమొమిల్లా :** కోపం, చిరాకు, విసుగుతో తల ఏడోకో, టేబుల్‌కో కొట్టుకొని ఏడుస్తారు. చల్లని పదార్థాలు కావాలంటారు.

**ఎబ్రోటినం :** పొట్టి ఉబ్బి కాళ్లు సన్నగా ఉంటాయి. ఆకలి ఎక్కువ. చిరాకుతో చిందర వందర చేస్తారు. నీరసంగా చర్మం ముడతలు పడి వదులుగా ఉంటుంది.

**పళ్ళు కొరకడం :** దీన్నే బక్సిజం అంటారు. ప్రతి 10 మందిలో ముగ్గురులో ఉంటుంది. ఇది గాఢ నిద్రలో, ఒత్తిడి, ఆందోళన, దంత, దౌడ సమస్యలున్నప్పుడు ఉంటుంది. నిద్రపోయేముందు స్నానం చేయించడం, బుక్స్ చదివించడం, కథలు చెప్పడం వల్ల రిలాక్స్‌గా నిద్రపోతారు.

**ఎ. సాంటోనినమ్ :** కడుపులో పురుగులున్నప్పుడు, కడుపునొప్పి, ముక్కు దురదతో కండరాల అదుర్లు, అస్థిమితంతో పండ్లు మారడం, బిగపెట్టడం చేసే వారికి ముఖ్యమైన మందు.

**బి. కెన్నబిస్ ఇండికా :** నోరు, పెదువులు ఎండుకుపోవడం వల్ల రాత్రిళ్ళు భయంతో, కలలతో పళ్ళు నూరడం, కండరాల అదుర్లుంటాయి.

**సి. ఫైటోలక్కా –** ఎక్కువగా పళ్ళు నూరడం పెద్దన తగ్గకపోతే దీన్ని వాడుకోవచ్చు. ఫెర్రం ఫాస్ 3 ఎక్స్ మరియు కాల్కేరియా ఫాస్ 3 ఎక్స్ మాత్రల్ని ఇవ్వాలి.

**కోపం, అబద్ధాలాడడం, ఉద్రేక స్వభావం :** తప్పు చేసి తప్పించుకోవడానికి, కోరుకున్న దాన్ని పొందటానికి, ఎవ్వరితోనైనా కొట్లాడినప్పుడు, చేతకాని తనం, అసహమతతో ఇలా ప్రవర్తిస్తారు. వారి ప్రవర్తనని సరిదిద్దాల్సిన బాధ్యత తల్లిదంనరడులది, టీచర్లది.

**ఎ. స్టాఫిశాగ్రియా :** పిల్లలు పెద్దవారికి ఎదురుతిరగలేకకోపం, ఉద్రేకం, అవమానం వలన తమలో తామే కృంగిపోవుదురు. స్కల్‌లో టీచర్ శిక్షించనపుడు, ఎవరితోనైనా కొట్లాడినప్పుడు, సహించలేక, విచారం వల్ల ఒంటరిగా ఉండాలనుకోవడం, అబద్దాలు చెపుతారు.



**బి. మెడోరినమ్ :** అనుమానం, అసూయ, పోట్లాడే స్వభావం, కోపం, అల్లరి చేయడం వల్ల ఇతరులకు హాని చేయడం, అపద్దాలు చెప్పడం, భయం, అదుర్దా, కోపంతో మూడ్స్‌లో ఛేంజ్స్ ఉంటాయి.

**సి. నక్‌నసవామికా :** చిన్న చిన్న విషయాలకు కోపం, ఉద్రేకరితో ముండి పడతారు. తగాదాలాడే మనస్తత్వం. ఎదుటివారిని నిందించడం, విమర్శించడం, అబద్దాలు చెపనపడం, అతిశయం ఎక్కువ. చిన్నదానికి ఆందోళన పడే వారికిది మంచిమందు.

**డి. ట్యూబర్‌క్యులినమ్ :** అతి చంచలమైనవారు. స్వార్థపరులు. కోపంతో బండబూతులు తిడతారు. వస్తువుల్ని విసిరికొడతారు. స్వార్థపరులు అబద్దాలు చెపనపతారు. మొండితనం ఎక్కువ అనుకున్నది సాధించేవరకు క్రిందపడి ఏడ్చేవారికిది మంచి మందు.

**ఇ. అనాకిరనడయం :** కోపంతో నోటికి వచ్చినట్లు తిడుతుంటారు. ఏమి చేయాలో తెలియక అబద్దాలాడడం బాధపడుతుంటారు. ఇవేగాక ఇతర మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో వాడుకోవాల్సి ఉంటుంది. □

# భాషా నైపుణ్యాలు కీలకం

పిల్లల ఎదుగుదలలో భాషా నైపుణ్యాలు చాలా కీలకం. అందుకోసం వారికి బొమ్మల పుస్తకాలు చూపిస్తూ ఉంటాం. అయితే వాటినే పదేపదే చూడాలంటే పిల్లలకు బోర్ కొట్టొచ్చు. అందుకు ప్రత్యామ్నాయంగా గతంలో మనకు జరిగిన సంఘటనలను సున్నితంగా వారితో పంచుకోమంటున్నారు పరిశోధకులు. అలా చేస్తే ప్రీస్కూల్ పిల్లల భాషా నైపుణ్యాలు పెరుగుతాయని ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో తేలింది. కొంతమంది తల్లిదండ్రులకూ, 3-5 ఏళ్ల పిల్లలకూ మూడు రకాల యాక్టివిటీలను ఇచ్చారు. బొమ్మల పుస్తకాలు, లెగో బ్రిక్స్, గతంలో జరిగిన విషయాల గురించి మాట్లాడటం.. వంటి యాక్టివిటీలు ఇచ్చారు. బొమ్మల పుసనతకాలు చూపిస్తూ మాట్లాడితే వచ్చేలాంటి ప్రయోజనాలే, గతంలో జరిగిన విషయాలను చర్చించినప్పుడూ వచ్చాయట. అమ్మ, నాన్న ఇద్దరిలో ఎవరు మాట్లాడినా ఫలితాల్లో తేడా లేదట. అందుకే పిల్లలతో కేవలం సమయం గడపడమే కాదు, దాన్ని ఎంత నాణ్యంగా గడుపుతున్నామన్నదీ ముఖ్యమే అంటున్నారు పరిశోధకులు. అందుకే పిల్లలను నిద్రపుచ్చేటప్పుడో లేదా మీకు కుదరిన సమయంలో గతంలో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడుతుంటే వాళ్లలో భాషా నైపుణ్యాలు పెరగటమే కాదు ఊహాశక్తి పెరుగుతుంట. □



# యముడి తీర్మానం

ఒక రాజ్యంలో మహారాజు బీదసాదలకు నిత్యం అన్నదానం చేయించేవాడు. ఓ రోజు భోజన వితరణ చేయిస్తుండగా, ఓ గద్ద పామును నోట కరచుకొని పోతోంది. పాము గద్ద పట్టు నుంచి తప్పించు కోవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది. ఆ ప్రయాసలో దాని కోరల నుంచి జారిన విషం భోజన పదార్థాల్లో పడింది. అదెవరూ గమనించలేదు. కొంతసేపటికి ఆ ఆహారం తిననన పేదలు చనిపోగా రాజు దిగ్ర్భాంతి చెందాడు. ఈ పాపానికి కారణమెవరననదియమలోకంలోచర్చనీయాంశమైంది. గద్ద ఆహార సేకరణలో పామును పట్టుకుంది,. సర్పం ప్రాణభయంతో విషం చిమ్మింది. ఈ పొరపాటు రాజుకు తెలియదు. ఆ పాపం ఎవరి ఖాతాలో వేయాలని చిత్రగుప్తుడు అడిగితే-ముందు భూలోకానికి పదమన్నాడు. దారిలో కొందరిని కదిలించాడు. మహారాజు అన్నదానం పేరుతో విషం పెట్టి చంపుతున్నాడు అని కొందరు, జనాభాను తగ్గించేదుకు విష ప్రయోగం చేయిస్తున్నాడు అని మరికొందరు మాట్లాడుకుంటున్నారు. నిజం తెలుసుకోకుండా తమ కాలాన్ని వృథా చేసుకుంటూ గాలివార్తలు,వదంతులను వ్యాపింప చేస్తున్న వీళ్లందరి ఖాతాలో వేయండి.ఆ పాపమంతా అంటూ చిత్రగుప్తుడికి ఆజ్ఞ జారీచేశాడు యమధర్మరాజు. ప్రచారంలో ఉనకన ఈకథలో వాస్తవం ఎంతో కానీ.. అసత్యాలను ప్రచారం చేయడం మాత్రం మహా పాపమని అర్థం చేసుకోవాలి. □



ఆధ్యాత్మికం


# ఇంట్లోనే సహజ నిగారింపు

ఆన్‌లైన్‌లో ఎక్కువగా వెదికిన వాటిల్లో అందానికి ఇంటి చికిత్సలూ ఒకటి. ఎన్ని రకాల క్రీములున్నా.. సహజమైనవి చేసే మేలే ఎక్కువ మరి. మీరూ ఆ ప్రయోజనం పొందాలి అనుకుంటున్నారా? అయితే వీటిని ప్రయత్నించేయండి.

✦. బేకింగ్ సోడా-యాపిల్ సిడార్ వెనిగర్.. చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడంలో వంట సోడా బాగా పని చేసుత ంది. చెంచా వంటసోడాలో రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగర్ చేర్చి, పేస్టులా చేసుకోవాలి. ముకాన్ని కడిగి, తడి లేకుండా తుడిచాక ఈ మిశ్రమాన్ని పట్టించాలి. పది నిమిషాల తర్వాత గాఢత తక్కువ ఉండే ఫేస్వాష్‌తో కడిగేస్తే సరి. మెరిసే చర్మం మీ సొంతం.

3. నిమ్మ.. చర్మాన్ని మెరిపించడంలో నిమ్మదీ ప్రత్యేక పాత్రే. దీనిలోని విటమిన్ సి సహజ ఎక్స్‌ఫోతొయేగట్లఇ పనొ చేస్తుఒ.. ఒక నిమ్మచెక్కను సన్నటి చక్కెరలో ముంచి ముఖంపై మృదువుగా మర్దనా చేస్తే చాలు. అయిదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి. చర్మరంధ్రాలను లోతుగా శుభ్రం చేసి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అలర్జీలు, యాక్నే రాకుండానూ చూస్తుంది.

✦. అరటి-తేనె.. బాగా పండిన అరటి పండులో చిన్న ముక్క తీసుకొని గుజ్జులా చేయాలి. దానికి చెంచా తేనె, నాలుగైదు చుక్కలు నిమ్మరసం కలిపి, మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి, పావుగంటసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో



కడిగేస్తే సరి. అరటిలో పుష్కలంగా ఉండే ఎ,బి,ఇ విటమిన్లు చర్మాన్ని మృదువుగా మార్చడమే కాఉ.. నల్లమచ్చలనీ తగ్గిస్తాయి. తేనెలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి.

✦ నారింజ తొక్కలతో.. చెంచా నారింజ తొక్కల పొడికి, చెంచా తేనె, చిటికెడు పసుపు కలిపి మెత్తని చూర్ణంలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసి, మాయిశ్చరైజర్‌ను రాస్తే సరి. దీనిలో ఉండే సి విటమిన్ ముఖంపై ముడతలు, గీతలను తగ్గించడంలో సాయపడుతుంది. □




AUTO GEAR SHIFT | UNCOMPROMISED MILEAGE | NO CLUTCH PEDAL | THE REVOLUTIONARY AGS TECHNOLOGY | BIG SAVINGS

CELERIO ₹59 000* S-PRESSO ₹59 000*

CELERIO S-PRESSO

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: TELANGANA STATE: RKS:** (NARSINGI) CALL: 9848898488. **ADARSHA:** (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN:** (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **SRI JAYARAMA:** (MEHABUBNAGAR) CALL: 8096998841. **WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. **E-OUTLETS: ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN:** (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888. **HYDERABAD: ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 040-67263425. (UPPAL) CALL: 9281105815. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (NARSINGI) CALL: 9848898488. (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Celerio Petrol (AGS variant) & S- Presso Petrol (AGS variant). #As per JATO dynamic certificate dated 14th August 2023. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. For more details, please contact your nearest ARENA dealership. *Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Offers valid for limited models and in select states only. Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Creative Visualization. Images used are for illustration purposes only. Car colour shown may vary from actual body colour due to printing on paper. Black Glass shade on the car is due to lighting effect. Above offers are valid till 31st March 2024 or till stocks last, whichever is earlier.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-195/6, Kanteshwar, Nizamabad-503001, RNI No. 64862/96, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.